


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★



'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు 03

రాజ్యాంగ సూత్రాలు ఉద్దేశపూర్వకంగా తారుమారు 05

దొడ్డిదారిన 'ఎన్ఆర్‌సి'ని అమలు చేసేందుకే 'సర్'



సంపుటి 09, సంచిక: 01 | గురువారం | 27-11-2025 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00




# కార్మిక హక్కులు బుల్డోజ్

ఆధునిక బానిసలుగా మార్చేందుకే నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం అమలులోకి తెచ్చిందని కార్మిక, రైతు సంఘాల నేతల విమర్శ




- కార్మికుల అణచివేతే మోదీ సర్కారు లక్ష్యం
- ప్రయోజనాలు అవాస్తవం
- 4 లేబర్ కోడ్‌లు తక్షణమే రద్దు చేయాలి
- ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్‌కౌర్
- ఢిల్లీలో కార్మికరైతు సంఘాల ఆందోళన
- దేశవ్యాప్త నిరసనలు విజయవంతం

**న్యూఢిల్లీ:** కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేలా నాలుగు కోడ్‌లను కేంద్రప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని కార్మికరైతు సంఘాల నాయకులు విమర్శించారు. పోరాడి సాధించుకున్న హక్కులను హరించి, పని భద్రత లేకుండా చేసి, కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడం ద్వారా కార్మిక శక్తిని అణచివేసేందుకే సర్కారు వీటిని రూపొందించిందని దుయ్యబట్టారు. తక్షణమే నాలుగు కోడ్‌లు రద్దు చేయాలని ఐక్యంగా డిమాండ్ చేశారు. కాగా నాలుగు కార్మిక కోడ్ల రద్దు కోసం డిమాండ్‌తో బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసనలు విజయవంతమయ్యాయి. కార్మిక సంఘాల్ని నిర్వీర్యం చేసేందుకే కార్మికులు గళమెత్తకుండా, పోరాటాలు చేయకుండా అణచివేసే ఉద్దేశంతోనే నాలుగు కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ విమర్శించారు. ఇది వలసవాద శకం నాటి పరిస్థితుల్లోకి కార్మికులను నెట్టివేసే ప్రయత్నమేనని దుయ్యబట్టారు. కార్మికుల హక్కులను బుల్డోజ్ చేస్తున్నారని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ వ్యాఖ్యానించారు. కార్మికులకు ప్రయోజనకరం అని అబద్ధాలు చెప్పి కోడ్‌లను అమల్లోకి తెచ్చారన్నారు. వీటి రద్దు వరకు పోరాటం సాగుతుందని తేల్చిచెప్పారు. మూడు నల్ల సాగు చట్టాలకు వ్యతిరేకంగా దేశ రైతాంగం చారిత్రక ఉద్యమాన్ని నిర్వహించి ఐదేళ్లు (2020 నవంబరు 26) అయిన సందర్భంగా కొత్త కార్మిక కోడ్లపై కార్మికులు, కర్షకులు మరో పోరాటానికి దిగారు. కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసత్వంలోకి నెట్టేలా, హక్కులను హరించేలా, ఉద్యోగ భద్రతను తరువాయి 12లో

## కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలు

# ఉపసంహరించకుంటే ఐక్య ఉద్యమాలు

- కార్మిక, రైతు, ప్రజాసంఘాల నాయకుల హెచ్చరిక
- రైతు ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి
- ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కార్మిక, రైతాంగ, ప్రజానిరసన గర్జన సభలో డిమాండ్

03






# ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్

దేశంలోనే ప్రధాన కేంద్రంగా ఎదిగిన హైదరాబాద్

మహానగరాన్ని డిఫెన్స్, ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

జిఎంఆర్ ఏరోపార్క్‌లో సాఫ్రన్ ఏరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు

ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్‌లో సాఫ్రన్ ఏరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఫ్రాన్స్‌కు చెందిన సాఫ్రన్ (ఎస్ఎఎఫ్ఆర్ఎఎన్) సంస్థ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా (ఎస్ఎఈఎస్ఐ) హైదరాబాద్ జిఎంఆర్ ఏరోపార్క్ (ఎస్ఇజెడ్) లో నెలకొల్పిన ఫెసిలిటీ సెంటర్ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఈ సెంటర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తరువాయి 2లో



హైదరాబాద్‌లో శాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఫెసిలిటీని ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. కొన్నేళ్లుగా ఏవియేషన్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇప్పటికే భారత్ 1500 ఎయిర్ క్రాఫ్ట్‌లకు ఆర్డర్ ఇచ్చిందని వివరించారు. ఎయిర్ క్రాఫ్ట్‌ల సర్వీస్ సెంటర్ భారత్‌లో ఏర్పాటు కావడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఇలను ప్రోత్సహించే విధానంలో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కొన్ని రంగాల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించినట్లు చెప్పారు.

# మరో 41 మంది..

ఛత్తీస్‌గఢ్ బిజాపూర్‌లో లొంగిపోయిన మావోయిస్టులు

32 మందిపై సమష్టిగా రూ. 1.19 కోట్ల రివార్డు

**బిజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతున్నాయి. తాజాగా 12 మంది మహిళలు సహా మొత్తం 41 మంది మావోయిస్టులు బిజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 32 మంది నక్సల్స్‌పై కోటి 19 లక్షల రూపాయల రివార్డు ఉంది. వీరిలో కొందరికి ఇటీవల మరణించిన మోస్ట్ వాటెండ్ మావోయిస్టు మాద్వి హిడ్మాతో సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న పునరావాస విధానం నచ్చటం వల్లే లొంగిపోయినట్లు మావోయిస్టులు చెప్పారని బిజాపూర్ జిల్లా ఎస్‌పి జితేంద్ర కుమార్ యాదవ్ వెల్లడించారు. లొంగిపోయిన 41 మంది మావోయిస్టుల్లో 39 మంది దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీ, ధంతారీ–గరియాబంద్–నౌపాడ డివిజన్లకు చెందినవారు అని ఎస్‌పి వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ సాయంగా 50 వేల రూపాయల చొప్పున అందించినట్లు చెప్పారు. మిగతా మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. 'మావోయిస్టులు వారి హింసాత్మక సిద్ధాంతాలను వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పుణ మార్గెమ్ విధానం వల్ల భద్రతో పాటు గౌరవం పెరుగుతుంది. డిఆర్‌జి, నక్సల్ సెల్, ఎస్‌టిఎఫ్ సహా పలు కోబ్రా, సిఆర్‌పిఎఫ్ బెటాలియన్లు మావోయిస్టుల లొంగుబాటులో కీలక పాత్ర పోషించాయి. లొంగిపోయిన 41 మంది మావోయిస్టుల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీ, ధంతారీ–గరియాబంద్–నౌపాడ డివిజన్లకు చెందిన వారు ఉన్నారు. ఐదుగురు పిఎల్‌జిఎ మొదటి బెటాలియన్ కమిటీ సభ్యులు, ముగ్గురు ఏరియా కమిటీ సభ్యులు, నలుగురు మిలిటరీ ప్లాటూన్ కమాండర్లు, ఒకరు డిప్యూటీ కమాండర్, ఆరుగురు మిలిటరీ ప్లాటూన్ సభ్యులు, జనతా సర్కార్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు ఉన్నారు' అని జితేంద్ర కుమార్ యాదవ్ చెప్పారు. కాగా, మావోయిస్టులతో తరువాయి 2లో



## మరో కేసులో
# ఐబొమ్మ రవికి రిమాండ్

మూడు రోజుల పోలీసు కస్టడీ

ప్రజాపక్షం/హైదరాబాద్



ఐబొమ్మ రవిపై నమోదైన మరో సైబర్ క్రైమ్ కేసులో సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల కస్టడీ విధించింది. దీంతో అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇప్పటికే మొదటి కేసులో ఐదు రోజుల పోలీసు కస్టడీ పూర్తి చేసుకున్న పోలీసులు అతన్ని మరింత లోతుగా విచారించాలని భావిస్తున్నారు. ఈ మేరకు రెండో కేసులో పోలీసు కస్టడీ కావాలని సిసిఎస్ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం వాదోపవాదాలు జరిగాయి. వాదనల అనంతరం మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి రవిని అప్పగించాలని కోర్టు తీర్పు చెప్పింది. రవిపై మొత్తం ఐదు కేసులు నమోదవ్వగా.. ఒక కేసులో ఇప్పటికే 5 రోజుల కస్టడీ పూర్తయింది. మరో మూడు కేసుల్లో రవిపై సైబర్ క్రైమ్ పోలీసులు పిటి వారెంట్ వేశారు. కాసేపట్లో రవి కస్టడీ పిటిషన్ పై కోర్టు తీర్పు వెల్లడించనుంది. కాగా.. తరువాయి 2లో



## జాతీయవాద ఆలోచనల స్వీకరణకు
# రాజ్యాంగం మార్గదర్శక పత్రం

- రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఉద్బోధ
- సెంట్రల్ హాల్‌లో జరిగిన 'రాజ్యాంగ దినోత్సవ' కార్యక్రమంలో కీలక ప్రసంగం

**న్యూఢిల్లీ :** రాజ్యాంగం జాతి గుర్తింపునకు మూల స్తంభమని, వలసవాద మనస్తత్వాన్ని విడిచిపెట్టి జాతీయవాద ఆలోచనలను స్వీకరించడానికి ఒక మార్గదర్శక పత్రం కూడా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. బుధవారం ఇక్కడి పాత పార్లమెంట్ భవనంలోని సెంట్రల్ హాల్ (ప్రస్తుత సంవిధాన్ సదన్)లో జరిగిన 'రాజ్యాంగ దినోత్సవ' కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ముర్ము ప్రసంగిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఆకాంక్షలను వ్యక్తపరిచే భారత పార్లమెంట్ ఇప్పుడు ప్రపంచంలోని అనేక ప్రజాస్వామ్య దేశాలకు ఒక ఉదాహరణగా నిలుస్తోందన్నారు. రాజ్యాంగం దేశ జాతీయ గౌరవానికి, జాతీయ గుర్తింపునకు ప్రతీక అని రాష్ట్రపతి అన్నారు. వలసవాద మనస్తత్వాన్ని విడిచిపెట్టి జాతీయవాద తరువాయి 2లో

## భద్రతా ప్రమాణాల్లో
# తెలంగాణ అగ్రగామి

- సురక్షిత నిర్మాణాలకుగాను రోడ్లు, భవనాల శాఖకు జాతీయ అవార్డు
- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి ఎన్ఎస్‌సిఐ ప్రశంసలు
- అధికారులకు మంత్రి కోమటి రెడ్డి అభినందనలు



పజాపక్షం/హైదరాబాద్

నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాల అమలులో విశేష ప్రతిభ కనబరుస్తూ తెలంగాణ రోడ్లు భవనాల శాఖ (ఆర్అండ్‌బి) జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది. నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌సిఐ) ప్రకటించిన జాతీయ భద్రతా అవార్డును రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ ఎంపికైంది. వరంగల్ తరువాయి 2లో

# ఇమ్రాన్‌ఖాన్ జైల్లో మరణించారా?

- సోషల్ మీడియాలో వదంతులు
- కుటుంబ సభ్యులపై జైలు సిబ్బంది దాడి



**రావల్పిండి:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌ను ఆత్మీయ కుటుంబ సభ్యులు కూడా చూడనివ్వకుండా జైలు అధికారులు నెలరోజులుగా నిషేధం అమలు చేస్తున్నారు. జైలులో కలుసుకునేందుకు ఆయన ముగ్గురు సోదరీమణులు ప్రయత్నం చేశారు. అందుకు నిరాకరించడంతో సోదరీమణులు సహా పార్టీ మద్దతుదారులు జైలు వెలుపల శాంతియుతంగా కూర్చుని నినాదాలు చేశారు. జైలు సిబ్బంది వెళ్ళి వారిపై దాడిచేశారు. క్రూరంగా కొట్టి తరిమేశారు. దీంతో ఇమ్రాన్ ఖాన్ అసలు తరువాయి 2లో

# హాంగ్‌కాంగ్ ఆకాశహర్మ్యాలు దగ్ధం

36 మంది మృతి

మంటల్లో చిక్కుకున్న వందలాదిమంది?



**హాంగ్‌కాంగ్:** హాంగ్‌కాంగ్‌లోని ఆకాశహర్మ్యంలో బుధవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఒక అగ్నిమాపకదళ సభ్యుడు సహా 36 మంది మరణించారు. వందలమంది మంటల్లో చిక్కుకున్నారని భయపడుతున్నారు. గాయపడిన మరో ఇద్దరు తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## బోల్సెనారోకు 27 ఏళ్ళ జైలుశిక్ష ప్రారంభం

**బ్రెసిలియా:** బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సెనారో (70)కు 27 ఏళ్ళ జైలుశిక్షను అమలు చేయడం ప్రారంభించాలని ఆ దేశ సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటివరకూ బోల్సెనారో గృహనిర్బంధంలోనూ, భద్రతాసిబ్బంది నిర్బంధంలోనూ కొన్ని సౌకర్యాలతో కాలం గడుపుతున్నారు. ఐతే ఆయన తన కుమారుడి సహాయంతో పారిపోయేందుకు ప్రయత్నాలు చేస్తున్నరాన్న వార్తలు దృష్టికి రావడంతో కోర్టు కొత్త ఉత్తర్వు జారీ చేసింది. ఎన్నికల్లో బోల్సెనారో ఓడిపోవడంతో గెలిచిన అధ్యక్షుడు లులా డసిల్వా పదవీ బాధ్యతలు తీసుకోకుండా అడ్డుకునేందుకు బోల్సెనారో కుట్రపన్నారనీ, ఆ కుట్ర యత్నం విఫలమైందని రుజువు కావడంతో ఆయనకు 27 ఏళ్ళు జైలుశిక్ష పడింది. ఇదిలా ఉండగా దీంతోపాటు ఇతర నేరాలపై కూడా న్యాయస్థానం విచారణ జరిపింది. శిక్ష కూడా విధించింది.



### ప్రపంచవ్యాప్తంగా
# ఇల్లాలికి ఇంటిలోనే ప్రాణహాని

**ప్రతి పది నిమిషాలకో మహిళ–బాలిక హత్య**

**తక్షణ నేర నియంత్రణకు యుఎన్‌ఓడిసి నివేదిక పిలుపు**

**న్యూయార్క్:** ప్రపంచవ్యాప్తంగా ప్రతి పది నిమిషాలకు ఒక బాలిక లేదా ఒక మహిళ హత్యకు గురవుతున్నారు. స్త్రీఇంటిని ఒక పవిత్ర ఆవాసంగా భావిస్తుంది.కానీ చాలా మంది స్త్రీలకు ప్రపంచవ్యాప్తంగా చివరకు ఆ ఇల్లే ప్రాణాంతక కేంద్రంగా మారుతోంది! స్త్రీలపై దాడులు ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయాయి. ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక ఈ విషయం వెల్లడించింది. యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్ అండ్ క్రైమ్ (యుఎన్‌ఓడిసి)–యుఎన్ ఉమెన్ కలిసి ఫెమిసైడ్–2025 నివేదిక విడుదల చేశాయి. ఖండాలవారీగా చూస్తే ఈ నేరాల్లో గత ఏడాదిలో ఆఫ్రికా అగ్రస్థానంలో ఉండగా ఆసియా నాలుగోస్థానంలో ఉంది. మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం (నవంబరు 24) సందర్భంగా ఈ నివేదిక విడుదలైంది. 2024వ సంవత్సరంలో దాదాపు 83,000 మందికంటే ఎక్కువగా స్త్రీ, బాలికలు హతులయ్యారు. వీరిలో ఎక్కువమంది స్త్రీలు, బాలికలు తమ సమీప బంధువులు, కుటుంబ సభ్యుల చేతుల్లోనే హతులయ్యారు. గత ఏడాది మరణించిన మహిళల్లో 60 శాతం మంది లేదా 50,0000 మంది మహిళలు భర్తల చేతుల్లోనే హతులయ్యారు. అదేవిధంగా 11 శాతం మంది పురుషులు కుటుంబ సభ్యులు లేదా భార్యల చేతుల్లో, వారి కారణంగా హతులవుతున్నారు. ఈ విధమైన హింసను అరికట్టి స్త్రీలకు సంపూర్ణ భద్రత ఇచ్చేందుకు తగిన చర్యలు ఉమ్మడిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని యుఎన్‌ఓడిసి కార్యనిర్వాహక అధికారి జాన్ బ్రాండోలినో పిలుపు ఇచ్చారు. ఉత్తమస్థాయి వ్యూహరచన ద్వారా నేర నియంత్రణ వ్యవస్థను ప్రపంచ దేశాలలో పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కొన్ని రకాల సాంకేతికత కూడా వారి మరణాలకు కారణమవుతోందన్నారు. సైబర్ టాకింగ్, ఇమేజ్ ఆధారిత డిజిటల్ సాక్ష్యాలు, చిత్రాలు వంటివి మహిళల ప్రాణాలు తీస్తున్నాయని ఐక్యరాజ్యసమితి మహిళా విధాన విభాగం డైరెక్టర్ సారా హెండ్రిక్స్ అన్నారు. ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలోనూ మహిళలు, బాలికలు హత్యకు గురవుతున్నారని, వారే హింసకు గురవుతున్నారన్నారు. ఈ విధమైన నేరాల్లో 2024లో ఆఫ్రికా అగ్రస్థానంలో ఉందన నివేదిక తెలియజేసింది. ఆఫ్రికాలో ప్రతి లక్షమంది స్త్రీలలో ముగ్గురు ఇలా హత్యలకు గురయ్యారు. 1.5 హత్యలతో అమెరికా గత ఏడాది రెండోస్థానంలో ఉండగా, ఓసియానా (1.4) మూడోస్థానం, ఆసియా (0.7)నాలుగోస్థానం, యూరప్ (0.5) ఐదోస్థానంలో ఉన్నాయి.

**స్త్రీని హత్యచేస్తే జీవితఖైదు**

**ఇటలీ పార్లమెంటు తీర్మానం**

మహిళలను హత్య చేస్తే జీవితఖైదు విధించేలా ఇటలీ పార్లమెంటు ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఇటీవలికాలంలో స్త్రీ హత్య ఘటనలపై ఆ దేశంలో తీవ్ర నిరసన వ్యక్తమైంది. మహిళలను హత్యచేస్తే జీవితఖైదీ చేసేందుకు మంగళవారం ఈ తీర్మానం తీసుకువచ్చారు. ప్రధానమంత్రి జార్జి మెలోనీ ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టగా ప్రతిపక్షాలు కూడా సమర్థించాయి. సోమవారం మహిళలపై నేరాల నిర్మూలకు ఉద్దేశించిన అంతర్జాతీయ దినంగా పాటించడానికి ముందురోజు ఇటలీ పార్లమెంటు డిప్యూటీలు ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి చట్టరూపం ఇచ్చారు. స్త్రీ హత్యకు వ్యతిరేకంగా కఠిన చట్టాలు తీసుకువచ్చేందుకు ఇంతమకుముందుగానే ఇటలీ పార్లమెంటు తీవ్రంగా చర్చించినప్పటికీ ఆ తీర్మానం చట్టరూపం దాల్చలేదు. 20230 నవంబరునెలలో గిలియా సెచెట్టి అనే యువతిని ఆమె మాజీ ప్రియుడు కత్తితో పొడిచి చంపిన ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇక అప్పటి నుండీ ఈ విషయం చర్చల్లో నలుగుతూ ఇప్పటికి చట్టరూపానికి వచ్చింది. ఇటలీలో ఈ హత్యలు గత ఏడాది 116 నుండి 106కు తగ్గాయి.

## 15 మృతదేహాలు అప్పగించిన ఇజ్రాయెల్

**ఖాన్‌యూనిస్:** గాజా శాంతి ఒప్పదంలో భాగంగా మరో 15 మంది పాలస్తీనియన్ల మృతదేహాలను ఇజ్రాయెల్ స్వాధీనం చేసినట్లు గాజాలోని ఆసుపత్రి వర్గాలు బుధవారం ప్రకటించాయి. ఇప్పటివరకూ ఇజ్రాయెల్ 345 మృతదేహాలు స్వాధీనం చేయగా కేవలం 99 మంది మృతదేహాలను మాత్రమే గుర్తించామని, డిఎన్‌ఎ పరీక్షలు చేసే కిట్లు లేకపోవడంవల్ల మృతదేహాలను గుర్తించలేకపోతున్నామని గాజా ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళిక ప్రకారం కాల్పుల విరమణ ఒప్పందంలో మొదటి విడత ప్రక్రియ దాదాపు ముగింపు దశకు వచ్చింది. హమాస్ ఉగ్రవాదులు మంగళవారం ఇజ్రాయెల్ సైనికుడు డ్రోర్ ఓర్ మృతదేహానికి సంబంధించిన అస్తికలను స్వాధీనం చేసిన తర్వాత ఇజ్రాయెల్ కూడా 15 మృతదేహాలను అప్పగించింది. 2023 అక్టోబరు ఏడో తేదీన హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ సైనికుడు డ్రోర్ ఓర్ ను బందీగా తీసుకుపోయారు. అతడిని హతమార్చి ఇప్పుడు అస్తికలు స్వాధీనం చేశారు. కానీ ఇంకా గాజాలో హమాస్ వద్ద ఒక ఇజ్రాయెలీ పౌరుడు, మరో థాయ్‌లాండ్ జాతీయుడు బందీలుగా ఉన్నారు. వారిని కూడా అప్పగిస్తామని, అమెరికా కుదిర్చిన కాల్పుల విరమణ ఒప్పందానికి తాము కట్టుబడి ఉన్నామని హమాస్ ప్రకటించింది. ఇదిలా ఉండగా, కాల్పుల విరమణకు సంబంధించి మొదటి దశ ఒప్పందం దాదాపు చివరి దశకు రావడంతో ఇక రెండో దశ ఒప్పంద ప్రక్రియను ప్రారంభించడానికి మధ్యవర్తి దేశాలైన టర్కీ, ఖతార్, ఈజిప్టు అధికారులు బుధవారం కైరోలో రెండో ఒప్పంద ప్రక్రియ అమలు చర్యలపై చర్చలు ప్రారంభించారు. పౌర సైనిక సమన్వయాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని, కాల్పుల ఉల్లంఘనలు జరగకుండా ఒప్పందాన్ని బలంగా ముందుకు తీసుకువెళ్ళాలని వారు నిర్ణయించారు.

# వచ్చేవారం పుతిన్‌తో ట్రంప్ దూతల చర్చ

**ఉక్రేన్ భూభాగాలు రష్యాకు వదులుకోవాల్సిందే!**

**వాషింగ్టన్:** ఉక్రేన్‌లో శాంతిస్థాపన చేసి తీరాలని కంకణం కట్టుకున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆ కీర్తిని కూడా తన ఖాతాలో వేసుకునేందుకు తీవ్రంగా కష్టపడుతున్నారు. ఇప్పటికే ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీని ఏదోవిధంగా ఒప్పించిన ట్రంప్, తన ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్‌ను వచ్చేవారం మాస్కోకు పంపుతున్నారు. ఆయనతోపాటు ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నెర్ కూడా చర్చల్లో పాల్గొంటారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఆయన సంభాషిస్తారు. స్టీవ్ విట్‌కాఫ్ అంతిమంగా అటు పుతిన్‌తో, ఇటు జెలెన్స్కీతో సమావేశం జరుపుతారని, చిట్ట చివరిగా పుతిన్–జెలెన్స్కీ మధ్య ముఖాముఖీ సమావేశం ద్వారా ఒక ఒప్పందం కుదుతుందని తాను ఎంతో ఎదురుచూస్తున్నానని ట్రంప్ చెప్పారు. ఈ సమావేశాల్లో తన అల్లుడు కూడా పాల్గొని కీలకపాత్ర వహిస్తాడన్నారు. ''ఇది ఒక ప్రణాళిక కాదు, ఇదొక ఆలోచన, ఒక ప్రయత్నం'' అన్నారు.ఈ యుద్ధ సమస్యను పరిష్కరించడం అంత సులభం కాదని ఎయిర్‌ఫోర్స్–1లో ప్రయాణిస్తూ మీడియాతో ట్రంప్ అన్నారు. ఐతే ఉక్రేన్ తన భూభాగాలను రష్యాకు వదులుకోవాల్సిన విషయం గురించి పాత్రికేయులు ప్రశ్నించినప్పటికీ ట్రంప్ దాని గురించి తక్కువగా మాట్లాడే ప్రయత్నం చేశారు. రష్యా ఇప్పటికే ఈ భూభాగాలను తన స్వాధీనంలోకి తెచ్చుకుందని, రాబోయే రెండు నెలల్లో అంతిమంగా ఈ భూమి వారికే వెళుతుందన్నారు. రెండు దేశాల సరిహద్దుల్లో ఎలాంటి తగాదా లేకుండా ఉండాలంటే రెండు దేశాలు సర్దుబాట్లు చేసుకోవాలన్నారు. సోమ,మంగళవారాలలో అబుదాభిలో డ్రిస్కోల్ రష్యా ప్రతినిధులతో చర్చలు బాగా జరిగాయన్నారు. పుతిన్‌తో చర్చల్లో ఉక్రేన్ సమస్య పరిష్కారం అవుతుందని ట్రంప్ ఆశాభావంతో ఉన్నారు. అదే సమయంలో అమెరికా ఆర్మీ సెక్రటరీ డాన్‌డ్రిస్కోల్ కూడా జెలెన్స్కీతో సంభాషణలు జరుపుతారని సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ప్రకటించారు. ఇరువర్గాల నుండి సమకూరిన అదనపు సమాచారం ద్వారా జెనీవా సమావేశంలో ఈ ఒప్పందానికి చిత్రిక పట్టామని, ఇంకా చాలా మెరుగైన రీతిలో ప్రణాళికను తీర్చిదిద్దామని ట్రంప్ పేర్కొన్నారు. తూర్పు డాన్‌బాస్ ప్రాంతాన్ని ఉక్రేన్ వదులుకోవాల్సి ఉంటుందని ట్రంప్ తన ప్రణాళికలో పేర్కొన్నారు. యుద్ధం చేస్తున్న దేశాలు ఇరు వైపులా కొన్ని త్యాగాలు చేస్తేగానీ సమస్య పరిష్కారం కాబోదన్నారు. డాన్‌బాస్ ప్రాంతం వదులుకున్నాగానీ ఇంకా విస్తారమైన ప్రాంతంఉక్రేన్‌చేతుల్లోనే ఉంటుందన్నారు. ఐతే ఒక స్వతంత్ర అధ్యయన సంస్థ నివేదిక ప్రకారం, రష్యా ఈ భూభాగాన్ని పూర్తిగా తన స్వాధీనంలోకి తెచ్చుకోవడానికి అనేక సంవత్సరాలు పడుతుంది. ఈ ఆలోచన రష్యాకే అనుకూలంగా ఉందని ట్రంప్ తొలుత విస్తారంగా ప్రచారం చేయించారు. తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తొలుత జెలెన్స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. రష్యాకు అనుకూలంగా ఉన్న ఈ ప్రణాళికలో మార్పులు చేయాలన యూరోపియన్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. రష్యా సీనియర్ అధికారుల ప్రమేయంతో ట్రంప్ రూపొందించిన 28 అంశాల ప్రణాళిక గడచినవారంలో వెలుగులోకి వచ్చిన తర్వాత జెనీవాలో జరిగిన చర్చల్లో యూరప్, ఉక్రేన్ దేశాల నాయకులు పాల్గొని కీలకమైన విషయాలు చర్చించి ఈ ము సాయిదా ప్రణాళికలో మరిన్నిమార్పులుచేర్పులుచేశారు.19అంశాలకు కుదించారు.

**సున్నితమైన సమస్యలు మిగిలిపోయాయి : జెలెన్స్కీ**


ఇదిలా ఉండగా ఈ ప్రణాళికపై ట్రంప్‌తో తాము ఒక ఉమ్మడి అవగాహనకు వచ్చామని జెలెన్స్కీ చెప్పారు. పుతిన్‌తో కూడా ముఖాముఖికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. దాదాపు అన్నీ సానుకూలంగా ఉన్నప్పటికీ రష్యాతో పరిష్కరించుకోవాల్సిన సున్నితమైన అనేక అంశాలు మిగిలిపోయాయన్నారు. ఉక్రేన్‌కు సెక్యూరిటీ గ్యారంటీలతోపాటు తూర్పు ప్రాంతంలోని అనేక ప్రాంతాలు ఎవరి నియంత్రణలో ఉండాలన్న విషయంలో ఎవరికీ ఎలాంటి అవగాహనా లేదు. వీటిపై ఇంకా బహుశా ముఖాముఖీ పరిష్కారమే జరగాల్సి ఉంటుంది. మరోవైపు యూరప్‌లో ఇష్టపడేవారికి కూటమి దేశాల నాయకులు దృశ్యమాధ్యమ పద్ధతిలో ట్రంప్ ప్రణాళికపై చర్చించారు. కాల్పుల విరమణ విషయంలో ఉక్రేన్‌కు తమ రక్షణ చర్యలు కొనసాగిస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ అన్నారు. ఈ సమస్య అంత తేలిగ్గా పరిష్కారం కాదని, శాంతి సాధనకు చాలాదూరం ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్‌మర్ వ్యాఖ్యానించారు.

## థాయ్‌లాండ్,ఇండోనేసియా వరదల్లో 50 మంది మృతి

**మెడన్:**థాయ్‌లాండ్,ఇండోనేసియాలలోవరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఈ రెండు దేశాల్లో వరదలు, కొండచరియలు కుప్పకూలి పడిన ఘటనల్లో మొత్తం 50 మంది మరణించారు. ఇండోనేసియా సుమత్ర దీవుల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. 17 మంది మరణించారు. మరో ఆరుగురు జాడ తెలియలేదు. వీరంతా బురదమట్టి శిథిలాల్లో కూరుకుపోయిఉంటారనిభావిస్తున్నారు. అదేవిధంగా థాయ్‌లాండ్ వరదలలో మరణించినవారి సంఖ్య 33కు పెరిగింది.ఇండోనేసియాఉత్తరసుమత్రరాష్ట్రంలో రుతుపవన వర్షాలు వారం రోజులుగా తీవ్రస్థాయిలో కురుస్తున్నాయి.కొండ చరియలు నాని విరిగిపడుతున్నాయి. నదుల గట్టు తెగిపోతున్నాయి. కొండచరియలు విరిగిపడటంతో కొండలమధ్య ఉన్న గ్రామస్థులు భయాందోళనతో ఉన్నారు. చెట్లు కూలిపోతున్నాయి, బురద పేరుకుపోతోంది, బండరాళ్ళు కొండలపై నుండి పడుతున్నాయి.సెంట్రల్‌తపనులిజిల్లాలో100ఇళ్ళు ధ్వంసమయ్యాయి. వరదలకారణంగా 2000ఇళ్ళు నీట మునిగిపోయాయి. సహాయ బృందాలు ఈ ప్రాంతంలో గాలించి ఏడు మృతదేహాలను వెలికితీశాయి.

## ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్

(మొదటి పేజీ తరువాయి)



సాఫ్రన్ గ్రూప్ చైర్మన్ రాస్ మెకలెన్స్, సిఈఓ, డైరెక్టర్ ఒలివర్ అండ్రీస్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ సిఈఓ స్టీఫెన్ క్యూయెల్, జిఎంఆర్ గ్రూపు సంస్థల చైర్మన్ జిఎం రావుతో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ దేశంలోనే ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా మారిందని, ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని బెంగుళూరు, హైదరాబాద్‌ను డిఫెన్స్, ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఏరోస్పేస్ రంగంలో ముఖ్యంగా వాటి నిర్వహణ, మరమ్మత్తులు, ఓవర్‌హాల్ వంటి సదుపాయాలతో పాటు పరికరాల తయారీ, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో సాఫ్రన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకోవడం ఎంతో హర్షణీయమన్నారు. ఈ సెంటర్ ఏర్పాటు ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని, ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసులను అందించడంలో దేశంలోనే ఇది మొట్టమొదటి సెంటర్ అన్నారు. ఈ ఫెసిలిటీ సెంటర్‌తో పాటు సాఫ్రన్‌కు చెందిన ఎం88 మిలటరీ ఇంజిన్ల నిర్వహణ, మరమ్మతులు, ఓవర్ హాల్ (ఎంఆర్‌ఓ) కు శంకుస్థాపన చేసుకోవడం మంచి పరిణామమన్నారు. ఈ ఎంఆర్‌ఓ భారత వైమానిక దళం, నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సాఫ్రన్ దాదాపు రూ.1300 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ద్వారా వెయ్యి మందికిపైగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లకు ఉపాధి లభిస్తుందన్నారు. పెట్టుబడులను ఆహ్వానించడం, పారిశ్రామికాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రగతిశీల విధానాలను అవలంభిస్తోందన్నారు. తెలంగాణ అమలు చేస్తోన్న ఎస్‌ఎంఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిల్లో ఒకటిగా నిలిచిందని, ఇక్కడి ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్క్‌లు, ఎస్‌ఈజెడ్‌లు ప్రపంచస్థాయి ప్రముఖ కంపెనీల నుంచి భారీ పెట్టుబడులను ఆకర్షించాయని సిఎం తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో గతేడాది ఎగుమతులు రెట్టింపయ్యాయని, గడిచిన 9 నెలల కాలంలో ఎగుమతులు రూ.30 వేల కోట్లకు పైగా చేరుకుని, మొదటిసారి ఫార్మా ఎగుమతులను అధిగమించడం గమనార్హమన్నారు. ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి అవార్డును పొందిందన్నారు. రాష్ట్రంలో నెలకొల్పిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా విమానాల నిర్వహణకు సంబంధించిన ప్రత్యేక శిక్షణ ఇచ్చే అంశంపై ప్రభుత్వం దృష్టి పెడుతోందని, నైపుణ్యతను మెరుగుపరచడానికి టాటా టెక్నాలజీస్ సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 100 ఐటిఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దామని వివరించారు. ప్రపంచ దేశాల్లోనే అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలన్న సంకల్పంతో హైదరాబాద్ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నామన్నారు. భారత లక్ష్యాలను చేరుకోవడంలో భాగస్వామిగా ఉండాలని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని అని ముఖ్యమంత్రి వివరించారు.

## ఐబొమ్మ రవికి రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

ఐదురోజుల విచారణలో సిసిఎస్ పోలీసులు రవి నుంచి కీలక సమాచారం రాబట్టినట్లు తెలిపారు. రవి వద్ద ఉన్న హార్డ్ డిస్కుల్లో వేల కొద్దీ సినిమాలు ఉన్నట్లు గుర్తించారు. టెలీగ్రామ్ ద్వారా పైరసీ సినిమాలను కొని, వాటిని ఐబొమ్మ, బొప్పం టివి వెబ్ సైట్లలో అప్ లోడ్ చేశాడన్నారు. సైట్ సినిమాలు చూసేందుకు వెబ్ సైట్లను ఓపెన్ చేసిన వారికి ఎపికె లింక్స్ పంపి బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లు చేసి కోట్ల రూపాయలు ఆర్జించినట్లు పోలీసులు తెలిపారు. అతని బ్యాంక్ ఖాతాలో రూ.20 కోట్ల లావాదేవీలను గుర్తించారు.

# భట్రాజు కులస్తులకు సరైన ప్రాధాన్యత నివ్వాలి..

**బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు వినతి**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** చట్టసభలతో పాటు బిసి కార్పొరేషన్‌లో భట్రాజు కులస్తులకు సరైన ప్రాధాన్యతను ఇవ్వాలని బుధవారం బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు రాష్ట్ర బట్రాజుల సంఘం ప్రతినిధిలు వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంక్షేమ సంఘం తరఫున ఫెడరేషన్‌కు 100 కోట్లు కేటాయించి వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని భట్రాజు సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు, అధ్యక్షులు చక్రాల రేవతి నంద్ భట్‌లు ఈ సందర్భంగా వివరించారు. ఈ మేరకు నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌కు సంఘం ప్రతినిధులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఫెడరేషన్ కులాలకు పాలక మండలి ఏర్పాటు చేయాలని వారు ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. ఛైర్మన్‌కు వినతిపత్రం ఇచ్చి సమస్యలను వివరించిన సంఘం బృదంలో ఫెడరేషన్ కమిటీ సలహాదారులు అంబటి రవీందర్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వ్యాసభట్టు నరేందర్ రాజు, అడ్వకేట్ సరికొండ శ్రీనాథ్ రాజులు ఉన్నారు. ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మురళీధర్,బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్,సభ్యులు తిరుమలగిరి సురేందర్,రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్,తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బెల్లాపు దుర్గారావు,కీర్తి యుగంధర్ తదితరులున్నారు.

## తెలంగాణ అగ్రగామి

(మొదటి పేజీ తరువాయి)

రంగంపేటలో నిర్మాణం జరుగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల్లో భద్రతా ప్రమాణాలు, పర్యవేక్షణ, కార్మిక భద్రత చర్యలు సమర్థంగా అమలైనందుకు ఈ అవార్డు లభించింది. ఢిల్లీలో గురువారం రోడ్లు, భవనాల శాఖ తరుపున సిఈ రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలోని బృందం అవార్డు అందుకోనుంది. ఎన్ఎస్‌సిఐ పరిశీలనలో భాగంగా ప్రాజెక్టు అమలు విధానం, భద్రతా ప్రోటోకాల్స్, మానిటరింగ్ సిస్టమ్, ప్రమాద నివారణ చర్యలు వంటి అంశాలను విశ్లేషించగా, రాష్ట్రం పాటించిన విధానం ఆదర్శంగా నిలిచిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న నిర్మాణాల్లో భద్రత అత్యంత ప్రాధాన్యం పొందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ప్రాజెక్టులు వేగంగా పూర్తవడంతో పాటు నాణ్యత, భద్రత, స్థిరత్వం కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్అండ్‌బి పరిధిలో సుమారు ఒక కోటి చదరపు అడుగుల ప్రభుత్వ నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. అధునాతన ఇంజినీరింగ్ పద్ధతులు, మానిటరింగ్, డిజిటల్ టెక్నాలజీల వినియోగం నిర్మాణాల్లో సమర్థత పెంచుతుందని, వేగం మాత్రమే కాకుండా భద్రత, నాణ్యత కూడా సమానంగా ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. ఈ అవార్డుతో తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ ప్రజా నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు అమలు చేసే ఉత్తమ ప్రభుత్వ శాఖల జాబితాలో నిలిచేలా కృషి చేసిన అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

## రాజ్యాంగం మార్గదర్శక పత్రం

(మొదటి పేజీ తరువాయి)

మనస్తత్వాన్ని దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఇది ఒక మార్గదర్శక వచనం అని ముర్ము తెలిపారు. ఈ స్ఫూర్తితో సామాజిక, సాంకేతిక పరిణామాలను దృష్టిలో ఉంచుకుని నేర న్యాయవ్యవస్థకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలను అమలు చేయడం జరిగిందన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం శిక్ష కంటే న్యాయమైన స్ఫూర్తితో అమలు చేయబడిందని రాష్ట్రపతి ముర్ము చెప్పారు. వలసకాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 స్థానంలో ఈ మూడు కొత్త చట్టాలు 2024 జులై 1నుండి అమలులోకి వచ్చాయని వివరించారు. ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే భారత పార్లమెంటరీ వ్యవస్థ వివిధ కోణాలలో బలంగా మారిందన్నారు. వయోజన ఓటు హక్కు నిబంధన ద్వారా ప్రజా జ్ఞానంపై రాజ్యాంగం విశ్వాసం సాధించిన విజయాన్ని అనేకఇతర దేశాలు ప్రశంసిస్తున్నాయని ముర్ము తెలియజేశారు. రాజ్యాంగ వ్యవస్థకు అనుగుణంగా ముందుకు సాగడం ద్వారా భారతదేశ ఎగ్జిక్యూటివ్, శాసనసభ, న్యాయవ్యవస్థ దేశ అభివృద్ధిని బలోపేతం చేశాయని, దాని పౌరులకు స్థిరత్వం, మద్దతును అందించాయన్నారు. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు మన దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా లోతైన రాజకీయ దృక్పథంతో కూడిన ఆలోచనా విధానం,ఆరోగ్యకరమైన సంప్రదాయాన్ని కూడా అభివృద్ధి చేసుకున్నారు.రాబోయేయుగాలలో వివిధ ప్రజాస్వామ్యాలు, రాజ్యాంగ తులనాత్మక అధ్యయనాలు నిర్వహించబడినప్పుడు, భారత ప్రజాస్వామ్యం, రాజ్యంగం సువర్ణాక్షరాలతో వర్ణించబడతాయని రాష్ట్రపతి చెప్పారు. రాజ్యాంగం, ప్ర జాస్వామ్యం సంబంధిత అద్భుతమైన సంప్రదాయానికి పార్లమెంట్ సభ్యులు వాహకులు, సృష్టికర్తలు, సాక్షులుగా ముర్ము అభివర్ణించారు. భారతదేశాన్నిఅభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే సంకల్పం, మార్గదర్శకత్వంలో కచ్చితంగా నెరవేరుతుందని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు. పార్లమెంటరీ వ్యవస్థను స్వీకరించడానికి అనుకూలంగా రాజ్యాంగ సభలో ఇచ్చిన బలమైన వాదనలు నేటికీ సంబంధితంగా ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఆకాంక్షలను వ్యక్తపరిచే భారత పార్లమెంట్ నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రజాస్వామ్య దేశాలకు ఒక ఉదాహరణగా నిలుస్తోందని ఆమె అన్నారు. గత కొన్ని ఏళ్లుగా మహిళా ఓటర్ల సంఖ్య పెరగడం దేశ ప్రజాస్వామ్య చైతన్యానికి, ప్రత్యేక సామాజిక వ్యక్తీకరణను ఇచ్చిందని ముర్ము తెలిపారు. మహిళలు, యువత, పేదలు, రైతులు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సభ్యులు, వెనకబడిన వర్గాల ప్రజలు, మధ్య తరగతి, నవమధ్యతరగతి వారు పంచాయతీ మొదలు పార్లమెంట్ వరకు మన ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని చెప్పారు.

**భారత్ ఒకటేనని నిరూపించిన రాజ్యాంగం ఆత్మ : ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్**

'వీక్షిత్‌భారత్' లక్ష్యసాధనకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని, రాజ్యాంగం ఆత్మ భారత్ ఒకటేనని, ఎప్పటికీ అలాగే ఉంటుందని నిరూపించిందని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ నొక్కి చెప్పారు. రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆయనప్రసంగిస్తూ ప్రజల న్యాయమైన ఆకాంక్షలకు అనుగుణంగా సంభాషణలు, డిబేట్స్, చర్చలను స్వీకరించడం మన ప్రధాన విధి అని ఆయన ప్రజాప్రతినిధులకు సూచించారు. ప్రజల సహకారం లేకుండా ఏదేశాన్ని కూడా అలా గొప్పగా తీర్చిదిద్దలేమని, మనం విధి నిర్వహణలో స్ఫృహతో మన పాత్రలను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.మన అద్భుతమైన రాజ్యాంగానికి మనం ఇచ్చే గొప్పనివాళి ఏమిటంటే, దాని విలువలకు అనుగుణంగా జీవించడానికి ప్రతిజ్ఞ చేయడమేనని ఆయన అన్నారు.

అనంతరం రాష్ట్రపతి ముర్ము మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కాశ్మీరీ, తెలుగు, ఒడియా, అస్సామీ భాషలలో రాజ్యాంగం డిజిటల్ వెర్షన్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్రపతి నేతృత్వంలో ప్రియాంబుల్ (ప్రవేశిక) పఠనం జరిగింది. ద్రౌపది ముర్ముతో పాటు వేదికపై ఆశీనులైన వారిలో ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ, కేంద్ర మంత్రులు జె.పి.నడ్డా, కిరెణ్ రెజిజు, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు,పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒరిజినల్ రాజ్యాంగంలోని కాలిగ్రఫీపై ఒక స్మారక బుక్‌లెట్ కూడా విడుదల చేయబడింది.

## మరో 41 మంది..

(మొదటి పేజీ తరువాయి)

చర్చలు ఉండవని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇప్పటికే స్పష్టం చేశారు. మావోయిస్టులు లొంగిపోవాలని, లేకుంటే 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఘాటుగా హెచ్చరించారు. దీనితో పోలీసులు మావోయిస్టుల ఏరివేత కొనసాగించారు. ఈ క్రమంలోనే వివిధ ప్రాంతాల్లోని మావోయిస్టులు పెద్ద సంఖ్యలో లొంగిపోతున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని వివరించారు. 2025లో ఇప్పటివరకు 233 మంది మావోయిస్టులు హతమైనట్లు చెప్పారు. వీరిలో ఉన్నత స్థాయి కేంద్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ లీడర్లు ఉన్నారని సుందర్ రాజ్ పేర్కొన్నారు. కాగా 2013 నాటికి మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టు ప్రభావిత జిల్లాలు 126 ఉండేవి. కానీ 2025 మార్చి నాటికి ఈ సంఖ్య 18 జిల్లాలకు తగ్గిపోయింది. తాజాగా ఈ మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 3కి పడిపోయిందని కేంద్ర హోంమంత్రిత్వశాఖ తెలిపింది.

## హాంగ్‌కాంగ్ ఆకాశహర్మ్యాలు దగ్ధం

(మొదటి పేజీ తరువాయి)

చావుబ్రతుకులమధ్య కొట్టుమిట్టాడుతున్నారు. తాయ్ పో ఏరియాలోని న్యూ టెరిటోరియల్‌లో ఉన్న నివాసిత ప్రాంతాల ఎస్టేట్‌లో మంటలు ప్రారంభమయ్యాయి. ఈ ఆకాశహర్మ్యలలో 1984 ఫ్లాట్స్, 4000 పైగా నివాసితులు ఉన్నారు. మంటలు కింది నుండి మెల్లగా వాపించి మూడు టవర్లకు విస్తరించడంతో ఆ ప్రాంతం అంతటా నల్లని పొగలు ఆకాశంమీదకు లేచాయి. ఆ తర్వాత ఎర్రటి మంటల్లో ఈ నివాసిత హర్మ్యలలో ఉన్న అపార్ట్‌మెంట్ బ్లాక్స్ బూడిదయ్యాయి. ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో సమీపంలో ఉన్న నివాసిత ప్రాంతాలను ఖాళీ చేయించారు. అత్యంత ఖరీదైన నివాసిత భవనాలకు, లోతైన ఓడరేవులకు ప్రసిద్ధి చెందిన హాంగ్‌కాంగ్‌లో అరుదైన ఘటన జరిగింది. తొలుత చాలామంది ఈ ఆకాశహర్మ్యల్లో చిక్కుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ ఎవరూ మరణించినట్లు మలి విడత సమాచారం అందలేదు. మొదట మధ్యాహ్నం రెండు గంటలకు మంటలు మొదలయ్యాయి. ఆ తర్వాత క్రమంగా ఈ తీవ్రత సాయంత్రం నాలుగు గంటల నాటికి విపరీతంగా పెరిగిపోయింది. ఆకాశహర్మ్యల నవీనీకరణ కార్యక్రమాన్ని వేగంగా పూర్తిచేసేందుకు నిలువెత్తునా వెదురు కర్రలతో నిచ్చెన తరహాలో నిర్మాణం చేశారు. మొదట ఈ నిర్మాణం దగ్ధమై అంతటా వ్యాపించింది. నివాసితులను ఖాళీ చేయించి వారికి తాత్కాలిక ఆవాసాలు ఏర్పాటు చేశారు.

## జైల్లో మరణించారా?

(మొదటి పేజీ తరువాయి)

జైలులో లేరు? ఆయన జైలులో మరణించారు? అనే వందతులు సోషల్ మీడియాలో ప్రారంభమయ్యాయి. ప్రతిపక్ష పిటిఐ పార్టీ కార్యకర్తల్లో, కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులలో తీవ్ర ఆందోళన చెలరేగుతోంది. ఇమ్రాన్ ఖాన్ ఎక్కడ ఉన్నారో భౌతికంగా ఆయనను తమకు చూపించాలని ఆయన ముగ్గురు సోదరీమణులు నూరుల్ ఖాన్, అలీమాఖాన్, ఉజ్మాఖాన్‌లు జైలు అధికారులను డిమాండ్ చేస్తున్నారనీ, కానీ అధికారులు ఆయనను చూపించేందుకు నిరాకరిస్తున్నారనీ 'ఎన్‌డిటివి వరల్డ్' వార్త ప్రచురించింది. ఇమ్రాన్ ఖాన్ 2023 నుండీ రావల్పిండి అడియాలా జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. ఆయనతో వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని, ఆయనను బాహ్య ప్రపంచానికి చూపించి సందేహాలు నివృత్తి చేయాలని ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు. జైలు బయట శాంతి యుతంగా కూర్చుని ఉన్నాం, మాపై ఎందుకు దాడి చేశారు? ఈ దాడి ఘటనపై కూడా వెంటనే దర్యాప్తు చేయాలి'' అని ఇమ్రాన్‌ఖాన్ కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## చిత్రపురి ఎన్నికలపై హైకోర్ట్ స్టే

### డిసెంబర్ 10తో ముగుస్తున్న చిత్రపురి కమిటీ పదవీకాలం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** చిత్రపురి హౌజింగ్ సొసైటీ ఎన్నికలపై హైకోర్టు స్టే విధించింది. అయితే డిసెంబర్ 10వ తేదీతో చిత్రపురి కమిటి పదవీ కాలం ముగుస్తుంది. హైకోర్టు స్టే విధించడంతో డిసెంబర్‌లో జరిగే ఎన్నికలపై సందిగ్ధం నెలకొంది. చిత్రపురిలో జరిగిన అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసేవారి సభ్యత్వాలు తీసేశారు. చిత్రపురిలో ఓటర్స్ లిస్ట్ అవకతవకలు, పాతవారిని తీసేయటం, కేవలం ఆరు నెలలలోనే 250 మంది కొత్తవారిని అక్రమ పద్ధతులో చేర్చడం వంటి అనేక తప్పుడు విధానాలపై చిత్రపురి సభ్యులు కస్తూరి శ్రీనివాస్, జాస్తి రవీంద్రనాథ్ ఠాగూర్, మద్దినేని రమేష్ తదితరులు తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం సుదీర్ఘ వాదనలు విన్న తర్వాత ఆర్డర్స్‌ని డిసెంబర్ 8వ తేదీ వరకూ రిజర్వు చేసింది. అప్పటివరకూ చిత్రపురి ఎన్నికల నిర్వహణ అంశాన్ని స్టేలో ఉంచింది. అక్రమంగా ఓట్లు చేర్పించి, ప్రతీ 5 సంవత్సరాలకు వచ్చే ఎన్నికలలో చేసే విధంగా ఈసారి కూడా చేద్దామని ప్రయత్నం చేసిన చిత్రపురి కమిటీకి రెండు వారాల పాటు అడ్డుకట్ట వేసినట్టేనన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణస్వీకారం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ఎంఎల్‌ఎగా ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో బుధవారం నవీన్ యాదవ్‌తో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నవీన్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తనకు అండగా నిలిచిన కాంగ్రెస్ అధిష్టానం, సిఎం రేవంత్‌రెడ్డితో పాటు జూబ్లీహిల్స్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. 76వ రాజ్యాం గ దినోత్సవం నాడు ప్రమాణస్వీకారం చేయడం సంతోషంగా ఉందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ, ఓటర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మహ్మద్ అజారుద్దీన్, కంటోన్మెంట్ ఎంఎల్‌ఎ శ్రీగణేష్, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత పాల్గొన్నారు. ప్రమాణ స్వీకరణ కార్యక్రమం తర్వాత అసెంబ్లీ ఎదుట ఉన్న గన్ పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలు
# ఉపసంహరించకుంటే ఐక్య ఉద్యమాలు

### కార్మిక, రైతు, ప్రజాసంఘాల నాయకుల హెచ్చరిక

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేదంటే ఐక్య ఉద్యమాలకు సిద్ధమవుతామని కార్మిక, రైతు, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. రైతు ఉద్యమ సమయంలో కేంద్రం ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసి, కేంద్రానికి పంపించాలని వారు సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. నూతన లేబర్ కోడ్‌లో సమ్మె చేసే హక్కు లేదని, సమ్మె నోటీసు ఇచ్చిన వారిని, సమ్మెకు మద్దతు ఇచ్చిన వారిని కూడా జైలుకు పంపించాలనే నిబంధనలు ఉన్నాయని వారు తెలిపారు. జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా పార్క్, ధర్నాచౌక్ వద్ద బుధవారం ''కార్మిక, రైతాంగ, ప్రజా నిరసన గర్జన' సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు కోడ్‌లను ప్రవేశపెట్టి కార్మికుల పైన మోదీ ప్రభుత్వం కత్తి దూస్తుందని దుయ్యబట్టారు. కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు కోడ్‌లను అమలు చేస్తే సమ్మె హక్కు ఉండబోదని, సమ్మె నోటీసులు జారీ చేసిన వారిని, సమ్మెకు మద్దతు పలికిన వారిని కూడా జైలుకు పంపించే అంశం కోడ్‌లో పొందుపర్చినట్టు ఆయన వివరించారు. పార్లమెంట్ ఆమోదించిన కార్మిక చట్టాలకు ప్రధాన్యత ఉంటుందా? లేదా మంత్రివర్గం ఆమోదించిన కార్మికకోడ్‌కుప్రాధాన్యత ఉంటుందా అని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ పరిస్థితులను తీసుకొస్తుందన్నారు. కనీస వేతనాల బోర్డ్ ఛైర్మన్, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశాన్ని విదేశీ శక్తులకు విక్రయించడమే మోదీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యవసాయ వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఆందోళనకు దిగిన రైతులపైన కేంద్ర మంత్రి కుమారుడు కారును ఎక్కించారని గుర్తుచేశారు. సిఐటియు జాతీయ కోశాధికారి సాయిబాబా మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను, రైతు వ్యతిరేక చట్టాలను, బోర్‌బావులకు మీటర్లను అమలు చేస్తేనే రాష్ట్రాలకు సబ్సిడీలు, నిధులను విడుదల చేస్తామని బిజేపేతర రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతోందని ఆరోపించారు. రానున్న కాలంలో ప్రస్తుత కాంట్రాక్ట్ విధానం రద్దయి, 'ఫిక్స్‌టర్మ్' లాంటి బానిస విధానాన్ని కేంద్రం అమలు చేయబోతుందన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన లేబర్‌కోడ్‌లతో కార్మికులకు ఉపయోగం లేదన్నారు. టియుసిఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.సూర్యం మాట్లాడుతూ కార్మిక, పేద వర్గాలను చంపేందుకే మోదీ ప్రభుత్వం సన్నద్ధమవుతోందన్నారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలును అమలు చేయాలని సుప్రీంకోర్ట్, హైకోర్ట్ అనేక తీర్పులు ఇచ్చినప్పటికీ వాటిని అమలు చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణ రైతు సంఘం నాయకులు టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.వెంకట్ మాట్లాడుతూ రైతుల ఉద్యమ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి డి.జి.నరేంద్ర కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. టియుసిఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.సూర్యం, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుబు రాంబాబు, ఎస్‌కెయం రాష్ట్ర కన్వీనర్లు బి.రాము, మామిడాల బిక్షపతి, జక్కుల వెంకటయ్య, కొండల్, ఉపేందర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, ఎఐటియుసి డిప్యూటీ కార్యదర్శి ఎం.నర్సిం హ, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు కృష్ణ, విజయ్, హెచ్‌ఎంఎస్ నాయకుడు అమ్జద్, ఎఐయుటియుసి రాష్ట్ర నాయకులు భరత్ మాట్లాడుతూ.. రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణ మాఫీ పథకాన్ని ప్రకటించాలని, విద్యుత్, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించొద్దని, స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని, విద్యుత్ సవరణ బిల్లు 2025ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన గర్జనలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకటేశం, ఎఐటియుసి నాయకులు ఎం.ప్రవీణ్‌కుమార్, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కర్ణకుమారి, ఉపాధ్యక్షులు ఏసురత్నం, ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, రాష్ట్ర నాయకులు వెంకటరాజ్యం, ఎం.లక్ష్మి బాయి, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు అదిల్ షరీఫ్, పబ్లిక్ సెక్టార్ రంగం నుంచి రెహమాన్, మరళి పాల్గొన్నారు.

## 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు



### ఆహ్వానించాలని అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025' ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు వివిధ శాఖలకు చెందిన కేంద్రమంత్రులను ఆహ్వానించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖులను సమ్మిట్ కు ఆహ్వానించేందుకు ముందుగానే జాబితాను సిద్ధం చేయాలని, సమ్మిట్‌లో పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకునే విషయంలో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పటికే 2600 మందికి గ్లోబల్ సమ్మిట్ ఆహ్వానాన్ని అందించామని సిఎంకు అధికారులు తెలుపగా ఆహ్వానితులకు అనుగుణంగా ఎక్కడా లోటు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ఏర్పాట్లు, ఇతర అంశాలపై సిఎం చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పటిష్టమైన ప్రణాళికను సిద్ధం చేయాలని, సమయం నిడివిని ముందుగానే నిర్ణయించాలని, ఈవెంట్స్ వారీగా ఒక్కో ఈవెంట్‌కు ఒక్కో సీనియర్ ఐఎఎస్ అధికారిని బాధ్యుడిగా నియమించాలని, ఈ నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అన్ని డిజైన్లను పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించిచారు. సమ్మిట్ లో స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సంక్షేమం, ఇండస్ట్రీ, వైద్యంతో పాటు వివిధ విభాగాలకు చెందిన స్టాల్స్ ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిఎం అన్నారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచే విధంగా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు.

## దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ఆశిష్ మెహ్రోత్రా బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐఆర్‌ఎస్‌ఇఇ) 1992 బ్యాచ్ అధికారి ఆశిష్ మెహ్రోత్రా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. దక్షిణ మధ్య రైల్వేలో సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించడానికి ముందు మెహ్రోత్రా న్యూఢిల్లీలోని ఉత్తర రైల్వేలో చీఫ్ ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ ఇంజనీర్ (సిఇడిఇ)గా బాధ్యతలను నిర్వర్తించారు. న్యూఢిల్లీలోని నార్తర్న్ రైల్వేలో చీఫ్ ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ ఇంజనీర్‌గా చేరడానికి ముందు, ఆయన పటియాలాలోని లోకోమోటివ్స్ వర్క్‌లో ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా సేవలను అందించారు. మెహ్రోత్రా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. భారతీయ రైల్వేలలో బలమైన విద్యా నేపథ్యంతో పాటు విస్తృతమైన వృత్తిపరమైన అనుభవాన్ని ప్రతిబింబిస్తూ వారు మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబిఎ)ను కూడా పూర్తి చేశారు. ఆయన భారతీయ రైల్వేలలో న్యూఢిల్లీలోని ఐఆర్‌సిఒఎన్‌కు చీఫ్ జనరల్ మేనేజర్ రైల్వే బోర్డులో డైరెక్టర్ (సేఫ్టీ) న్యూఢిల్లీ డి.ఎం.ఆర్.సి జాయింట్ జనరల్ మేనేజర్ జనరల్ మేనేజర్, వంటి వివిధ ముఖ్యమైన పదవులలో సేవలను అందించారు. ఆయనకు 1995లో ప్రతిష్టాత్మకమైన ప్రెసిడెంట్ మెడల్ (ఆర్‌ఎస్‌సి), 2000లో ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్స్ అవార్డు, 2006లో రైల్వే మంత్రి అవార్డుతో పాటు 2023లో అతి విశిష్ట్ రైల్ సేవా పురస్కార్ ప్రధానం అందుకున్నారు.

## లేబర్ వ్యతిరేక కోడ్‌లు ఉపసంహరించుకోవాలి




**ప్రజాపక్షం/హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ వ్యతిరేక కోడ్లను ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.రవి చంద్రన్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం (ఎఐటియుసి) ఆధ్వర్యంలో కార్మికులు హైదరాబాద్‌లోని సిడిఎంఎ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి రవిచంద్రన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాన్ని విడనాడాలని, మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాన్ని రూ.26 వేలు ఇవ్వాలని, గత దశాబ్దాలుగా మున్సిపల్‌లో పని చేస్తున్న కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని, కార్మిక కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.30 వేలు ఇవ్వాలని అన్నారు. కార్మికులకు క్యాజువల్స్ లీవులను సంవత్సరానికి 15 ఇవ్వాలని, 60 సంవత్సరాలు పైబడిన కార్మికులు రిటైర్ అయితే ఆ కార్మిక కుటుంబానికి రూ.10 లక్షల రిటర్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, వయసు పైబడిన మరణించిన కార్మిక కుటుంబానికి ఒకరికి ఉద్యోగ అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే కొన్ని మున్సిపాలిటీలు ఆరు నెలల నుండి వేతనాలు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు తక్షణమే బకాయి వేతనాలను ఇవ్వాలన్నారు. ఇఎస్‌ఐ, పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని, కార్మికులకు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ధర్నా అనంతరం డిఎంఎను కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం, మెట్‌పల్లి మున్సిపల్ కార్మికులు ఉస్మాన్, మధురమ, జగిత్యాల మున్సిపల్ కార్మిక నాయకులు వి.మహేష్, వై.సతీష్, అదిలాబాద్ నుంచి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వి.ఎల్.నరసింహారెడ్డి చిరస్మరణీయుడు




### సిపిఐ సీనియర్ నేతకు నివాళులర్పించిన సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యురాలు పశ్య పద్మ

**ప్రజాపక్షం/కామారెడ్డి :** మడమతిప్పని సమరశీల పోరాటాలు నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది కామ్రేడ్ వి.ఎల్.నరసింహారెడ్డి జన హృదయనేతగా చిరస్మరణీయుడని, పీడిత, తాడిత, అట్టడుగువర్గాలకు ఆయన లేని లోటు పూడ్చలేనిదని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యురాలు పశ్య పద్మ శ్లాఘించారు. ఆమె బుధవారం ఇక్కడ వి.ఎల్.నర్సింహారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి ఆయన మృతి సంతాపం తెలియజేస్తూ నివాళులు అర్పించారు. విజయరామరాజు అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో పశ్య పద్మ మాట్లాడుతూ కామ్రేడ్ వి.ఎల్.నర్సింహారెడ్డి విద్యార్థి దశ నుండే కమ్యూనిజం భావాలు కలిగిన వాడని, ఢిల్లీ యూనివర్సిటీలో ఎఐఎస్‌ఎఫ్ తరపున ఎన్నికల్లో గెలిచి విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశారని చెప్పారు. స్వస్థలం నిజామాబాద్ జిల్లా సిరికొండకు చెందిన ఆయన కామారెడ్డికి వచ్చి సిపిఐ నిర్మాణ కోసం అహర్నిశలు శ్రమించిన యోధుడన్నారు. కామారెడ్డిలో సారా వ్యతిరేక ఉద్యమం. గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ, కాలేజీల సమస్యలు, డిగ్రీకళాశాల ఆస్తుల సమస్య, గోదావరి జలాల కోసం పాదయాత్రలు, నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం, రంగాచారి నగర్, బతుకమ్మ కుంట వాంబే కాలనీ సమస్యలు, స్థానిక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్మించిన వ్యక్తి అని, ఆయన భౌతికంగా దూరమైనా ఆయన ఉద్యమాలు సజీవంగా ఉన్నాయని పశ్య పద్మ కొనియాడారు. ఆయనను నిరుపేదల వకీల్‌సాబ్‌గా పేరొందారని వివరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ తీర్మానం చేయాలని తీవ్రంగా ఒత్తిడి చేసి పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకత్వం దృష్టిలో కరుడుగట్టిన తెలంగాణ వాదిగా ముద్ర వేసుకున్న చరిత్ర నరసింహారెడ్డిది అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన ఆయన మరణం తీరనిలోటని పశ్య పద్మ అన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ నందర రమేష్, బహుజన ఐక్యవేదిక కన్వీనర్ సిద్ధి రాములు, తెలంగాణ టిటిఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు తోట హనుమాన్లు, ఆర్‌టిసి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకుడు దాసు మాట్లాడుతూ నర్సింహారెడ్డి మృతి తీరని లోటన్నారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య, సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్.దశరథ్, సిపిఐ జిల్లా సాయి కార్యదర్శి బాలరాజ్, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్, తెలంగాణ రైతు సంఘం నాయకులు రాజిరెడ్డి, ఈశ్వర్, దేవయ్య, నాయకులు మల్లేశ్, దేవయ్య, రాజమణి, స్వప్న సుధ, మానస, అనసూయ, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఎస్ అనసూయ వెంకటలక్ష్మి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి కె.చంద్రశేఖర్, కార్మిక సంఘ నాయకులు లక్ష్మ ణ్, రాజి లక్ష్మ ణ్ గారు రెడ్డి, ప్రభాకర్, వై.రాజు, ఏ.రాజు, దీవెన, కృష్ణ సాయి తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



కమ్యూనిస్టు నాయకుడు రియల్ నరసింహారెడ్డి మరణం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి తన ప్రగాడ సంతాపం తెలిపారు. కామారెడ్డిలో మంచి కమ్యూనిస్టు నాయకునిగా ప్రజల మధ్యన పట్టు ఉన్న నాయకుడిగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. న్యాయవాదిగా పని చేస్తూ అనేక ప్రజా సమస్యలను పరిష్కరించారని తెలిపారు.

## శాటిలైట్ చిత్రాలతో సాగు విస్తీర్ణం అంచనా

### అధికారులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** శాటిలైట్ చిత్రాల ద్వారా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేసే సాంకేతికతను త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులను ఆదేశించారు. రబీ సీజన్‌లో రైతు భరోసా అందించే సమయానికి శాటిలైట్ సాంకేతికతను పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని, తద్వారా సాగు విస్తీర్ణం ప్రకారం రైతు భరోసా నిధులు జమ చేయడం సులభమవుతుందన్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, డైరెక్టర్ డాక్టర్ గోపి, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మి బాయి తదితర ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పత్తి కొనగోళ్లపై, యూరి యా సరఫరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ గత రబీ సీజన్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన జొన్నలను ఎక్కువ కాలం నిల్వ చేయకుండా, మంచి ధర వచ్చిన వెంటనే వాటిని తరలించాలని అధికారులను ఆదేశించారు. తద్వారా ఖాళీ అయిన గోదాములను రైతులకు ఇతర ఉత్పత్తుల నిల్వల కోసం ఉపయోగించాలన్నారు. రాను న్న రబీ సీజన్ కోసం అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలలో ప్రతి నెల 2 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గకుండా సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అందుకనుగుణంగా ఇప్పటి వరకు 4 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 3.05 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందని, మిగిలిన యూరియా కూడా రాష్ట్రానికి సరఫరా అయ్యే విధంగా కేంద్ర రసాయనాల శాఖ అధికారులతో మాట్లాడాలని వ్యవసాయ శాఖ కార్యదర్శిని మంత్రి ఆదేశించారు. రైల్వేశాఖ వరంగల్ రేక్ పాయింట్‌ను మూసివేసి ఆ గూడ్స్ హ్యాండ్‌లింగ్స్‌ను చింతలపల్లి రేక్ పాయింట్‌కు మార్చాలని నిర్ణయించిన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎరువుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, రబీ సీజన్ ముగిసే సమయం వరకు వరంగల్ రేక్ పాయింట్‌ను కొనసాగించాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రికి లేఖ రాసినట్టు వివరించారు. రామగుండం ఎరువుల కర్మాగారం నుండి 100 శాతం కేటాయింపులు రాష్ట్రానికి జరిగేలా చూడాలని కేంద్ర రసాయనాల శాఖ మంత్రి ని లేఖ ద్వారా కోరామన్నారు. జనవరి వరకు కనీసం 3.50లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్‌తో రబీ సీజన్ కోసం రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

**పత్తి కొనుగోళ్ల వేగం పెంచండి**

అన్ని జిన్నింగ్ మిల్లులను ప్రారంభించిన నేపథ్యంలో పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశించారు. స్లాట్ బుకింగ్‌లో అక్కడక్కడ రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## డిజిపి కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర డిజిపి కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది భారత రాజ్యాంగం పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, మల్టీ జోన్2 అడిషనల్ డిజిపి డి.ఎస్. చౌహన్ తదితరులు పాల్గొన్నారు. కార్యాలయ సిబ్బంది అందరిచేత అడిషనల్ డిజిపి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రవేశికను గౌరవంగా పఠింపజేశారు, అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. 'భారత ప్రజలు భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రంగా నిర్మించుటకు... ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం, భావ వ్యక్తీకరణ, విశ్వాసం, ఆరాధనలో స్వేచ్ఛ, సమాజంలోని వారందరికీ సమానత్వం, సౌభ్రాతృత్వం, దేశ సమైక్యతను మరియు సమగ్రతను కాపాడడం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని..' అని ప్రతిజ్ఞ చేశారు.





భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 'భారత రాజ్యాంగం తెలుగు వెర్షన్'ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం విడుదల చేశారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి బి.పాపి రెడ్డి, అడిషనల్ సెక్రటరీ కె.సునీత, జాయింట్ సెక్రటరీ (అనువాదం) కె.గీత తదితరులు పాల్గొన్నారు. అతి సామాన్యులు కూడా భారత రాజ్యాంగాన్ని సులువుగా అర్థం చేసుకుని, అవగాహన పొందే విధంగా భారత రాజ్యాంగం తెలుగు వెర్షన్‌ను రూపొందించినట్లు న్యాయశాఖ అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
కుత్బుల్లాపూర్ సర్కిల్-25
NIT No. 25/DB/EE/Quthbullapur Circle/GHMC/2025-26 తేది: 26.11.2025
పని పేరు: సిసి రోడ్లు వేయడం & కాంపౌండ్ వాల్‌కు మరమ్మతులు చేయడం. అంచనా విలువ: రూ.24.00 లక్షలు. ప్రారంభ తేది & సమయం: 28.11.2025న మ.1.00గం. నుండి. బిడ్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం: 05.12.2025న మ.1.00గం. వరకు. టెండర్ ఆహ్వానించు అథారిటీ వివరాలు : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్ నెం. 9701365503, హెడ్ డ్రాఫ్ట్‌మెన్, సెల్ నెం. 7337557259. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కుత్బుల్లాపూర్ సర్కిల్-25, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 11434-PP/CL/ADVT/1/2025-26, Date: 26-11-2025



# జనరల్
STATE & REGIONAL NEWS

## పోలీసు అకాడమిలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/హైదరాబాద్:**రాజ్యాంగ దినోత్సవ వేడుకలను తెలంగాణ పోలీసు అకాడమీలో నిర్వహించారు. సభలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మాట్లాడుతూ..రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం అనాటి మన నాయకుల త్యాగాలే నని కొనియాడారు. రాజ్యాంగ కమిషన్ ఏర్పాటు చేసి ఇతర దేశాల రాజ్యాంగాల్లోని ముఖ్యమైన అంశాలు మన రాజ్యంగం లో పొందు పరచడం వల్లనే ఈ రోజు మనం ఈ స్థితిలో ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీ లు రాజ్యాంగాన్ని ఎల్లవేళల పాటిస్తూ ,పీఠికలోని ప్రతి అంశాన్ని పరిరక్షిస్తూ ప్రజలకు అండగా నిలవాలని కోరారు.



ట్రైనీ ఐపిఎస్‌లకు సిఎం రేవంత్‌రెడ్డి సందేశం

### ప్రతి జిల్లాలో సైబర్‌క్రైమ్
## యూనిట్లు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో సైబర్ క్రైం యూనిట్లు ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. మోడ్రన్ పోలీసింగ్‌కు మీరే దిశానిర్దేశికులు అని సిఎం రేవంత్‌రెడ్డి శిక్షణ పొందుతున్న ఐపిఎస్‌లకు సూచించారు. హైదరాబాద్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన 77వ ఆర్‌ఆర్ బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐపిఎస్‌లతో బుధవారం సిఎం రేవంత్‌రెడ్డి సమావేశమై వారికి కీలక సూచనలు చేశారు. ఆయాషా ఫాతిమా, మంధారే సోహమ్ సునిల్, మనీషా నెహ్రా, రాహుల్ కాంత్‌లతో పాటు తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిస్త్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. తెలంగాణలో నేరాల ధోరణి వేగంగా మారుతోందని, సంప్రదాయ నేరాలు సైబర్ ప్రపంచంలోకి మారిపోతున్నాయని పేర్కొన్నారు. సైబర్ క్రైం, మాదకద్రవ్య నేరా లు, ఆర్థిక నేరాలు, ఉగ్రవాద దర్యాప్తుల వంటి రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం పెంపొందించుకోవాలని కొత్త అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ఈ రంగాల్లో దేశవ్యాప్తంగా కీలక కేం ద్రంగా మారుతున్నందు న సిద్ధం కావాలని సూచి ం చారు. డిజిటల్ ఫోరెన్సిక్స్, మాల్వే ర్ అనాలిసిస్, సైబర్ ఇన్వెస్టిగేషన్‌లపై ఆధునిక శిక్షణలు తప్పనిసరి అని తెలిపారు. అదేవిధంగా ఎఐ, డ్రోన్లతో సహా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులు అనుసరించాల్సిన సమయం వచ్చిందని స్పష్టం చేశారు. అలాగే వాతావరణ మార్పుల ప్రభావంతో విపత్తు పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శిక్షణను పోలీసు వ్యవస్థలో భాగం చేయాలని సిఎం సూచించారు. మెదారం జాతర, గోదావరి పు ష్కరాలు వంటి భారీ ఈవెంట్ల క్రౌడ్‌లో నైపుణ్యం పెంపొందించుకోవాలని, అవసరమైతే మహా కుంభమేళా వంటి దేశవ్యాప్త ఈవెంట్లలో పనిచేసిన బృందాలతో కలిసి పనిచేయాలని సూచించారు. తెలుగు భాషలోపై పట్టుసాధించి ప్రజలతో ప్రత్యక్ష అనుసంధానానికి ఎంతో కీలకం అని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజల మనస్తత్వం, సంస్కృతి, స్థానిక సమస్యలపై అవగాహనతో పనిచేయాలని కొత్త ఐపిఎస్ అధికారులకు సూచించారు. అధికారులు ఎప్పుడూ పారదర్శకత, నిజాయితీ, శీఘ్ర స్పందనను ప్రాధాన్యంగా పెట్టాలని సిఎం గుర్తు చేశారు. ప్రపంచ స్థాయి బెస్ట్ ప్రాక్టీసులను అనుసరిస్తూ తెలంగాణ పోలీస్ వ్యవస్థను మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతామని ఆయన మరొకసారి భరోసా ఇచ్చారు.

## ఇక నుంచి ఇంటి వద్దకే రైల్వే పార్శిల్స్



**ప్రజాపక్షం/హైదరాబాద్:**వినియోగదారులకు ఇంటి వద్దకే పార్శిల్ సేవను అందించడం ద్వారా పార్శిల్ రవాణాలో కీలకమైన మార్పు తీసుకువచ్చామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. పార్శిల్ బుక్ చేసిన మొదటి మైలు నుండి పార్శిల్ చేరే చివరి మైలు వరకు చేరేందుకు రైల్వేలతో కలసి ముందుకు వెళ్ళడానికి సహకరించాలని ఆయన లాజిస్టిక్స్ సర్వీస్ ప్రొవైడర్లకు సూచించారు. పార్శిల్ బుకింగ్ నుంచి పార్శిల్ అందుకునే వరకు అప్లికేషన్ ఆధారిత పార్శిల్ లాజిస్టిక్స్ సేవలను దక్షిణ మధ్య రైల్వే నూతనంగా ప్రవేశపెట్టింది. రైలు ద్వారా పార్శిల్‌లను బుక్ చేసుకోవాలనుకునే రైలు వినియోగదారులకు ఇంటివద్దకే పార్శిల్ బుకింగ్‌తో పాటు డెలివరీ సేవలను అందించడం ఈ నూతన విధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే లోని హైదరాబాద్ డివిజన్ ప్యాసింజర్ లేదా పార్శిల్ రైళ్ల ద్వారా పార్శిల్ బుక్ చేసుకోవాలనుకునే వినియోగదారులకు ఇంటివద్దకే సజావుగా పార్శిల్ బుకింగ్‌తో పాటు డెలివరీ సేవలను అందించే లక్ష్యంతో, మొదటి మైలు నుండి ప్రారంభమై చివరి మైలు కనెక్టివిటీని అనుసంధానించే అప్లికేషన్‌ను రూపొందిస్తోందని ఆయన తెలిపారు. ఈ అప్లికేషన్ మొదట పైలట్ ప్రాతిపదికన హైదరాబాద్ డివిజన్ వ్యాప్తంగా అందుబాటులో ఉందన్నారు.. విషయంలో, జోన్ ఆసక్తిగల పార్టీలు లేదా ఏజెన్సీలను ఫస్ట్ మైల్ (పికప్) , లాస్ట్ మైల్ (డెలివరీ) సేవలను మిడ్ మైల్ (రైల్వే ద్వారా రవాణా) తో సమన్వయ పరిచే విధంగా లాజిస్టిక్స్/ఫ్లీట్ సేవలను అందించడానికి అభ్యర్థులను ఆహ్వానిస్తుందన్నారు.

## సమాజంలో మార్పు వచ్చేలారచనలు

'జన చంద్రోదయం' పుస్తకావిష్కరణలో వక్తలు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సమాజంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, రాజకీయాలు, పరిపాలన, ప్రభుత్వ తప్పిదాలను కాగితంపై కలం పెట్టి పదునైనా మాటల తూటాలతో సమాజంలో మార్పు వచ్చే దిశగా కవులు, రచయితల రచనలు ఉండాలని పలువురు వక్తలు అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి, పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో 'అరసం' కార్యనిర్వాహక కార్యదర్శి కె.వి.ఎల్ సభాధ్యక్షతన గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ రచించిన 'జన చంద్రోదయం' అనే పుస్తకాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వలాభం కోసం ఆలోచించకుండా తమ రచనలతో సమాజాన్ని మేలుకొలపడం కేవలం రచయితలకే సాధ్యమన్నారు. కవులు, రచయితలు రాసిన ప్రతి అక్షరం కూడా ఒక తూటా లాగా పేలి ప్రజలను చైతన్య పరుస్తుందని, ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసిందని గుర్తు చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎంఎల్‌ఎ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుత పరిస్థితులపై తమదైన శైలిలో పద్యాలు, రచనల రూపంలో ప్రశ్నలను సందిస్తూ, ప్రజలను మేలుకొలపడంలో కవులు, రచయితలు ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ రచయితల కలం ఒక ఖడ్గం లాంటిదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలపై కవితలు, గేయాలను రచించి కొంతమందిలోనైనా చైతన్యం తీసుకురావాలని సూచించారు.ఐజెయుజాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఎఎల్ జాతీ య ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, ప్రముఖ కవి, రచయిత కందిమళ్ల ప్రతాపరెడ్డి, నవచేతన ప్రచురణాలయం సంపాదకులు ఎటుకూరి ప్రసాద్, కవి,రచయిత, సినీ దర్శకులు బాబ్జి, అరసం అధ్యక్షులు పల్లేరు వీరాస్వామి, కార్యదర్శి రాపోలు సుదర్శన్, కవయిత్రి దూళిపాల కమలారెడ్డి, రచయిత ఎస్.సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. కాగా పుస్తకావిష్కరణ సందర్భంగా క్రాంతి కళా బృందం, వెంకటాచారి బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## తెలంగాణ విద్యుత్ రంగాన్ని నట్టేట ముంచారు

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ విద్యుత్ రంగాన్ని నట్టేట ముంచిన బిఆర్‌ఎస్ దొంగలకు ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పడంతో వారికి మైండ్ దెబ్బతిన్నట్టుగా ఉన్నదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఎద్దేవా చేశారు. ఇష్టమొచ్చిన ధరలకు విద్యుత్ కొనుగోళ్లు చేసి, విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి, తెలంగాణ డిస్కంలను రూ. 90 వేల కోట్ల అప్పుల్లో ముంచిందే బిఆర్‌ఎస్ ప్రభుత్వమని, ఛత్తీస్‌ఘఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోపిడీ చేశారని ఆరోపించారు. ఎంపి ఎన్నికల్లో ఒక్క సీటు రాకపోవడం,ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బావబామ్మర్ది కుట్రలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, దీంతో ఏం మాట్లాడాలో చేతకాక విద్యుత్ ప్లాంట్లలో అవినీతి అంటూ దారిమళ్లించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూసీలో కంపును పారదోలి గోదావరి నీళ్లు తీసుకొస్తామంటే, అందులో లక్ష కోట్ల అవినీతి బిఆర్‌ఎస్ నాయకులు అంటారని అన్నారు. నగరానికి మధ్యలో ఉన్న ఇండస్ట్రియల్ జోన్‌లో పరిశ్రమల భూములను కన్వర్షన్ చేసుకునేందుకు ప్రభుత్వం జిఒ ఇవ్వకముందే రూ. 5 లక్షల కుంభకోణం అంటున్నారని మండిపడ్డారు. బొగ్గు లేని దామరచర్లలో థర్మల్ పవర్ ప్లాంట్‌ను నిర్మించి ప్రజలకు భారం, నాయకులకు లాభం అనే కుట్రను అమలు చేశారన్నారు. భద్రాద్రిలో కాలం చెల్లిన టెక్నాలజీతో ప్లాంట్ నిర్మించి జెన్‌కోను దెబ్బతీశారని తుమ్మల నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. దామరచర్లలో తమ సొంత ప్లాంట్లకు లాభం చేకూర్చేందుకు గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్‌టిపిసి ప్లాంట్ ఆలస్యానికి కారణమైందని అన్నారు.యాదాద్రి భద్రాద్రి విద్యుత్ నిర్మాణాల్లో జరిగిన అవినీతిపైన ప్రభుత్వం ఇప్పటికే జ్యుడిషియల్ కమిషన్‌తో న్యాయ విచారణ చేపట్టిందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గుర్తు చేశారు. అవినీతి బయటపడుతుందనే భయం బిఆర్‌ఎస్ నేతల్లో కనిపిస్తోందని, అందుకే హరీశ్ రావు ఏదో చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని తుమ్మల అన్నారు.

## బిసి రిజర్వేషన్ల అంశంలో ప్రధాన దోషి బిజెపినే

కల్వకుంట్ల కవిత



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిసి రిజర్వేషన్ల అంశంలో ఏమాత్రం స్పందించని బిజెపి ప్రధాన దోషి అని, ఇక రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం(బిఆర్‌ఎస్) నిద్రపోతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దుయ్యబట్టారు. రిజర్వేషన్లు లేని చోట బిసిలునామినేషన్లు వేసి గెలవాలన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ బిసిలతో ఆడుకుంటే ఏం కాదనుకునే కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు తమ పోరాటంకొనసాగుతుందన్నారు.ఇప్పటికీ బిసిలు, మహిళలు, ఆదివాసీలకు అవకాశాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి రిజర్వేషన్ల 42 బిల్లులపైన బిజెపి మాట్లాడటం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పేరుతో బిసిల సంఖ్యను చాలా తక్కువ చేసి చూపారని, ఇదే విషయాన్ని తాము గతంలోనే ప్రస్తావించామన్నారు. కొత్తగూడెం జిల్లాలో 25 పంచాయితీలలో బిసి రిజర్వేషన్ దక్కలేదని అన్నారు. గ్రామ పంచాయితీల వారీగా అన్ని కులాల జనాభా లెక్కలను వెల్లడించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్ బాద్ జిల్లాలో గతంలో బిసిలకు 9శాతం రిజర్వేషన్లు ఉంటే ప్రస్తుతం 4 శాతం చేశారన్నారు. మొత్తం 12,735 గ్రామ పంచాయితీల్లో ఏజెన్సీ ప్రాంతాలను తీసేస్తే 10, 223 గ్రామ పంచాయితీలు ఉంటాయని, వీటిలో 2,126 రిజర్వేషన్లు ఇస్తున్నారని, ఈ లెక్కన బిసిలకు 21.29 శాతం మాత్రమే రిజర్వేషన్లు లభిస్తున్నాయని దుయ్యబట్టారు. కామారెడ్డి కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని,ఆ తర్వాత జిహెచ్‌ఎంసి పరిధిలో కొన్ని రోజులు తమ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఆ తర్వాత మళ్లీ యధావిధిగానే జిల్లాల్లో జనం బాట కొనసాగుతుందని కవిత వివరించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపైన తాను చేసిన ఆరోపణలు తప్పు అని ఆయన చెప్పలేదని, తన ఆరోపణలకు సమాధానం చెప్పారని కవిత అన్నారు.

## రూ. 50వేల కోట్లతో పవర్‌స్కామ్‌కు తెరలేపింది

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 50వేల కోట్లతో పవర్‌స్కామ్‌కు తెరలేపిందని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. ఇందులో 30 నుంచి 40 శాతం కమీషన్లు తీసుకుంటున్నారన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా ప్రజలకు ఎలా.? మేలు చేయాలి?, రాష్ట్రాన్ని ఎలా బాగు చేయాలనే విషయమై ఆలోచిస్తుందని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం తమకు తాము ఎలా మేలు చేసుకోవాలి?, ఎలా కమీషన్లు కొల్లగొట్టాలి అని మాత్రమే ఆలోచిస్తుందని అన్నారు. కమీషన్ల కోసమే రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహిస్తున్నారన్నారు. ఇంతకుముందు జరిగిన మంత్రివర్గంలో భూమి స్కామ్‌పైన చర్చ జరిగిందని, ఇటీవల జరిగిన మంత్రివర్గంలో పవర్ స్కామ్‌పైన చర్చ జరిగిందని హరీవ్‌రావు అన్నారు. ఒక మెగావాట్ ఉత్పత్తికి రూ 12.23 కోట్ల ఖర్చుతో మొత్తం 2400 మెగావాట్లు ఉత్పత్తి చేసేందుకు ఎన్‌టిపిసి ఇప్పటికే డిపిఆర్ సిద్ధం చేసిందని, కానీ జెన్ కో డిపిఆర్‌లో మాత్రం మెగావాట్ ఉత్పత్తికి రూ.14కోట్లు అవుతుందని స్పష్టంగా పేర్కొందని, ఒక మెగావాట్‌కు ఎన్‌టిపిసి రూ. 12.23 కోట్లు ఖర్చు చేస్తే, జెన్‌కో రూ.14కోట్లు ఖర్చు చేస్తుందని ఆ డిపిఆర్‌లో పొందుపర్చారని వివరించారు. ఎఫ్ జిడి నిబంధనల్లో సడలింపుల కారణంగా మెగావాట్ ఉత్పత్తి వ్యయం కోటి రూపాయల వరకు తగ్గుతుందన్నారు. 800 మెగావాట్లకు ప్రతి మెగావాట్‌కు రూ. 7 కోట్ల చొప్పన మొత్తం రూ 5600 కోట్లు వ్యయం అని, కానీ రామగుండం, పాల్వంచ, మక్తల్ లో మొత్తం రూ. 15,20వేల కోట్లు ధరలు పెంచి బడా స్కామ్‌కు పాల్పడుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం డైరెక్షన్‌లో సిఎం రేవంత్ రెడ్డి యాక్షన్ చేస్తున్నారని ఆరోపించారు. పరిపాలనను గాలికి వదిలేసిన సిఎం రేవంత్ రెడ్డి, కమీషన్లను దండుకునేందుకు స్కాములకు తెర తీశారన్నారు. త్వరలోనే హైదరాబాద్ అండర్ గ్రౌండ్ కేబుల్ స్కామ్, పంపుడ్ స్టోరేజ్,బ్యాటరీ స్టోరేజ్ స్కామ్ బయటపెడుతామని హరీశ్ రావు చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి ఇంటర్ స్టేట్ స్కామ్‌ను ఆధారాలతో సహా బయట పెడుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ స్కాముల పైన న్యాయపోరాటానికి సిద్ధమవుతామని అన్నారు.



## వైభవంగా భట్టి కుమారుడి నిశ్చితార్థం

**ప్రజాపక్షం/ హైదరాబాద్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నందిని విక్రమార్కల పెద్ద కుమారుడు సూర్య విక్రమాదిత్య, సాక్షిల వివాహ నిశ్చితార్థ వేడుక బుధవారం ప్రగతి భవన్ లో అంగరంగ వైభంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సినీ ప్రముఖులు చిరంజీవి, బ్రహ్మానందం, టీ.సుబ్బరామిరెడ్డి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, మొహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, కొండా సురేఖ, మీడియా దిగ్గజాలైన ఎన్‌టివి చైర్మన్ నరేంద్ర చౌదరి, ఎబిఎన్ సిఎండి వేమూరి రాధ కృష్ణ, ఈనాడు సంస్థల చైర్మన్ కిరణ్, టివి9 మేనేజింగ్ ఎడిటర్ రజని కాంత్, సిఎల్ రాజం, రాజకీయ నేతలు గీతారెడ్డి, మధు యాష్కి గౌడ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కల్వకుంట్ల కవిత, జగదీష్ రెడ్డి, రాజ్యసభ ఎంపి వద్దిరాజు రవి చంద్ర తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి దంపతులు కార్యక్రమం ప్రారంభంలో వచ్చి చాలా సేపు అతిథులతో మాట్లాడుతూ అందరితో కలిసి భోజనం చేయడం విశేషం.



## నకిలీ ఐపిఎస్, ఐఎఎస్ అధికారి అరెస్టు



పారిశ్రామికవేత్తకు భూ కేటాయింపు టోకరా

**ప్రజాపక్షం/హైదరాబాద్:**ఒకటి కాదు రెండు కాదు అతడు ఏకంగా మూడు అవతారాలు ఎత్తి పలువురు పారిశ్రామిక వేత్తలకు శఠగోపం పెట్టి అందిన కాడికి దండుకున్నాడు. ఐపిఎస్ పేరుతో కొంత మందిని, ఐఎఎస్ పేరుతో మరికొంతమందిని, ఎన్ఐఎ అధికారినంటూ ఇలా అతగాడు చేసిన మోసాల పుట్టను హైదరాబాద్ వెస్ట్‌జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ చేధించారు.ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు డిసిపి శ్రీనివాస్ బుధవారం మీడియాకు వెల్లడించారు. షేక్‌పేట్‌లోని అపర్ణ ఆరా అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న బతిని శశికాంత్ (39) నకిలీ ఐపిఎస్, ఐఎఎస్, ఎన్ఐఎ అవతారం ఎత్తాడు. ఎవరికి అనుమానం రాకుండా హోదాకు తగ్గట్లుగా తమిళనాడుకు చెందిన ప్రవీణ్, విమల్ లు ఆయుధాలతో కూడిన ఇద్దరు గన్‌మెన్‌లను, ప్రభుత్వ వాహనం తరహాలో వైట్ కారు, సైరన్, వైర్‌లెస్ సెట్‌లు, నకిలీ ఐడి కార్డులు సమకూర్చుకున్నాడు. సదరు నిందితుడు శశికాంత్ రెండు సంవత్సరాలుగా డిప్యూటీ కమిషనర్ హోదాలో నటిస్తూ కొన్నిసార్లు ఐపిఎస్, ఎన్ఐఎ అధికారిగా నటిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించాడు. తద్వారా అమాకపౌరుల నుండి భారీ మొత్తంలో డబ్బును దోచుకున్నాడు.ఈ క్రమంలోనే ఓ పారిశ్రామిక వేత్తతో పరిచయం పెంచుకుని టిఎస్ఐఐసిలో పారిశ్రామిక భూమి కేటాయిస్తు నకిలీ పత్రాలను సృష్టించి ఓ పారిశ్రామికవేత్త నుంచి రూ.10,50, 665 తీసుకున్నాడు. ఇలా ఆయా పనుల కోసం మరికొంత మంది నుంచి డబ్బులు దండుకున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని చాకచక్యంగా బుధవారం అరెస్టు చేశారు. అతని నుంచి రెండు మొబైల్ ఫోన్లు, ఆరు సిమ్‌కార్డులు, వాకీ టాకీలు, నకిలీ ఐడి కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

## పోలీసు ప్రతిష్టను దిగజార్చిన ఎస్ఐ

**ప్రజాపక్షం/హైదరాబాద్:**చోరీ కేసులో నిందితుడి నుంచి రికవరీ చేసిన బంగారాన్ని బాధితుడికి అ ప్పగించాల్సిన అంబర్‌పేట ఎస్ఐ తన సొంతానికి వాడేసుకుని కేసు క్లోజ్ చేశాడు. విషయం తెలుసుకున్న బాధితుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ భాగోతం వెలుగు చూసింది. దీనిపై అధికారులు ఆరా తీస్తున్న సమయంలోనే అతని సర్వీస్ రివాల్వార్ కూడా మాయం అయ్యిందనే విషయం బయటపడింది. దీంతో హైదరాబాద్ పోలీసు కమిషనర్ సదరు ఎస్ఐని బుధవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. 2020 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన భానుప్రకాష్ ఈస్ట్‌జోన్ పరిధిలోని అంబర్ పేట పోలీసు స్టేషన్‌లో క్రైమ్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. క్రైమ్ కేసులను చేధించి బాధితులకు ఆసరగా ఉండాల్సిన భానుప్రకాష్ తన వక్రబుద్ధిని ప్రదర్శించాడు. ఈ క్రైమ్ కేసులో నిందితుడిని అరెస్టు చేసి అతని నుంచి నాలుగు తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నాడు. రికవరీ అయిన నాలుగు తులాల బంగారాన్ని బాధితుడికి ఇస్తానని నమ్మించి లోక్‌అదాలత్‌లో కేసును క్లోజ్ చేయించాడు. తీరా ఆ బంగారాన్ని ఎస్ఐ బాధితుడికి ఇవ్వకుండా అమ్ముకుని సొమ్ము చేసుకున్నాడు. తన కేసులో దొరికిన తనకు బంగారం దొరకలేదని తెలుసుకున్న బాధితుడు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**రివాల్వార్ మాయం...** మాయం చేసిన బంగారం గురించి ఎస్ఐను ఉన్నతాధికారులు విచారిస్తున్న క్రమంలో అతని 9 ఎంఎంఎ సర్వీస్ రివాల్వార్ కూడా మాయమైనట్లు తేలింది.అధికారులు ఒక్కసారిగా అవాకయ్యారు. రివాల్వార్ గురించి ఆరా తీయగా అది ఎక్కడ పెట్టానో గుర్తు లేదని పొంతనలేని కథనాలను ఎస్ఐ చెబుతున్నాడు. దీంతో ఎస్ఐ క్యాబిన్‌లో ఉన్న సిసికెమెరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. రివాల్వార్ మిస్సింగ్ మిస్టరీని చేధించేందుకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు.దీంతో ఎస్ఐని సస్పెండ్ చేశారు.

**ఎపిలో గ్రూపు-2 ఉద్యోగం వచ్చిందని..**


సస్పెండ అయిన తర్వాత ఎస్ఐ భానుప్రకాష్ ఇటీవల అంబర్పేట్ పోలీసు స్టేషన్‌కు వచ్చాడు. తనకు ఎపిలో గ్రూపు2 ఉద్యోగం వచ్చింది ఇక తాను ఇక్కడి నుంచి వెళ్లిపోతాను అక్కడే ఉద్యోగంలో చేరుతానని తోటి ఉద్యోగులకు చెప్పాడు. స్టేషన్లో తన వస్తువులను తీసుకోవడానికి వచ్చానని నమ్మించాడు. ఆ తర్వాత స్టేషన్ సిఐ వద్దకు వెళ్లి తన డ్రాలో పెట్టిన 9 ఎంఎం పిస్టల్ కనపడడం లేదు కొంచెం సిసి టివి కెమెరాలు చూడాలని అడిగాడు. అనంతరం పోలీసుస్టేషన్ ఉన్నతాధికారు సమక్షంలో డ్రాను తీసి వెతకగా బుల్లెట్లు మాత్రమే దొరికాయి కానీ పిస్టల్ కనిపించలేదు. దీంతో ఎస్ఐ భానుప్రకాశ్ను టాస్కోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.భానుప్రకాష్ ఏ రోజూ సరిగా డ్యూటీ చేయలేదని తెలిసింది. సెలవులు పెడుతూ తానుగ్రూపు1,2 పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నానని డ్యూటీకి తక్కువగా వచ్చే వాడని విచారణలో తేలింది. ఈ సందర్భంలోనేఅతనుబెట్టింగ్ మాయలో పడి దాదాపు రూ.70 నుంచి రూ.80లక్షల వరకు పోగొట్టుకున్నాడని తెలుస్తోంది.

### కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా..
## కేరళ ప్రభుత్వం చర్యలు తీసుకోదు

**తిరువనంతపురం :** మూడేళ్ల క్రితం ప్రవేశపెట్టిన కేంద్రం కార్మిక లేబర్ కోడ్‌కు సంబంధించిన ముసాయిదా నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత కేరళ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేయబడింది. వామపక్ష పార్టీలు ఈ కార్మిక చట్టాలను జాతీయ స్థాయిలో తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అంతేకాకుండా వీటిని 'కార్మిక వ్యతిరేక' చట్టంగా వామపక్ష పార్టీలు ఆక్షేపిస్తున్నాయి. ఈ ముసాయిదా నిబంధనను 2021 డిసెంబరు 14న రాష్ట్రంలో నోటిఫైడ్ చేయబడింది. కొన్ని మీడియా సంస్థలు ముసాయిదాలోని కొన్ని భాగాలను నివేదిస్తూ కథనాలు ప్రసారం చేయడంతో కేరళ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వి.శివన్‌కుట్టి దీనిపై ప్రభుత్వ వివరణ జారీ చేశారు. కేంద్రం లోని అధికారుల నుండి ఒత్తిడి కారణంగానే రాష్ట్ర కార్మిక అధికారులు లేబర్ కోడ్‌కు సంబంధించిన కేరళ ప్రభుత్వ ముసాయిదాను తయారుచేశారని స్పష్టం చేశారు. కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోబోదని శివన్‌కుట్టి హామీ ఇచ్చారు.కార్మికుల హక్కులను రక్షించడంలో కేరళ ప్రభుత్వ చిత్తశుద్ధిలో ఏవిధమైన మార్పు ఉండదని ఆయన నొక్కిచెప్పారు. కార్మిక నియమావళిని చర్చించడానికి కేంద్ర కార్మిక కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రాంతీయ సమావేశాలు ఏర్పాటు చేశామని తెలియజేశారు. రాష్ట్ర కార్మిక కార్యదర్శిని సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించామని మంత్రి చెప్పారు.కేంద్రం నుండి వచ్చిన అలాంటి సూచనలను రాష్ట్ర అధికారులు విస్మరించలేరని ఆయన వివరించారు.



దక్షిణ మధ్య రైల్వే జోన్‌వ్యాప్తంగా బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలోని ఇతర సీనియర్ అధికారులు సిబ్బందితో కలిసి రాజ్యాంగ ప్రవేశికను చదివి వినిపించారు. జోన్ అంతటా ఉన్న ఆరు డివిజన్లు, పిఎస్‌యులు, వర్క్‌షాప్‌లు ఇతర రైల్వే సంస్థల డివిజనల్ రైల్వే కార్యాలయాలలో కూడా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఎస్‌యువి ట్రక్కును ఢీకొని ఐదుగురు మృతి

**జంజ్‌గిర్(ఛత్తీస్‌గఢ్):** ఛత్తీస్‌గఢ్‌లోని జంజ్‌గిర్‌చంపా జిల్లాలో ఎస్‌యువి వాహనం ట్రక్కును ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారని పోలీసులు బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి జంజ్‌గిర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుక్లి గ్రామం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. బాధితులందరూ నవాఘర్‌లోని ఒక ప్రాంతంలో నివసిస్తున్నారు. వారు ఒక వివాహానికి హాజరై తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని వారు తెలిపారు. ఢీకొన్న ప్రభావం చాలా తీవ్రంగా ఉండటంతో ఎస్‌యువి పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. దానిలో ఉన్న ఐదుగురు అక్కడిక క్కడే మరణించారని పోలీసులు తెలిపారు. గాయపడిన ముగ్గురిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు, అక్కడ వారి పరిస్థితి విషమంగా ఉందని వారు తెలిపారు. మృతులను విశ్వనాథ్ దేవాంగన్ (43), రాజేంద్ర కశ్యప్ (27), పోమేశ్వర్ జలతారే (33), భూపేంద్ర సాహు (40), కమలనయన్ సాహు (22)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంపై విచారణ కొనసాగుతోందని వారు తెలిపారు.

# రాజ్యాంగ సూత్రాలు ఉద్దేశపూర్వకంగా తారుమారు

### ప్రధాని మోదీ, అమిత్ షాపై కాంగ్రెస్ మండిపాటు

### రాజ్యాంగంపై ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి దాడి చేస్తూ, బలహీనపరుస్తున్నాయని ఆరోపణ



**న్యూఢిల్లీ:** భారత రాజ్యాంగంపై ఆర్‌ఎస్‌ఎస్–బిజెపి దాడి చేస్తున్నాయని, దానిని బలహీనపరుస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగ సూత్రాలను ఉద్దేశపూర్వకంగా తారుమారు చేస్తున్నారని మండిపడింది. రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో దివస్'గా నిర్వహిస్తున్నట్లు ప్రతిపక్ష పార్టీ పేర్కొంది. పాలక ప్రభుత్వం సంస్థలను దెబ్బతీస్తోందని, రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాణంలో వారు ఎప్పుడూ ఎటువంటి సహకారం అందించలేదని, రాజ్యాంగం పట్ల ప్రస్తుతం వారు చూపుతున్న గౌరవం కేవలం కపటనాటకమని విమర్శించారు. రాజకీయ ప్రయోజనం కోసం బిజెపి రాజ్యాంగం పట్ల విధేయతను చూపుతుందని మండిపడ్డారు. రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలైన న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, పరస్పర సోదరభావం, లౌకికవాదం, సోషలిజంలను రక్షించాల్సిన అవసరాన్ని ఖర్గే ఉద్ఘాటించారు. బిజెపి పాలనలో ఈ రాజ్యాంగ సూత్రాలు నేడు ప్రమాదంలో పడ్డాయన్నారు. రాజ్యాంగం పేదల రక్షణ కవచం లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పేర్కొంటారు. రాజ్యాంగంపై ఎటువంటి దాడిని అనుమతించబోమని ప్రజలు ప్రతిజ్ఞ చేయాలని విజ్ఞప్తి చేశారు. దానిపై జరిగే ఏ దాడిని అయినా ఎదుర్కొనే మొదటి వ్యక్తి తానేనన్నారు. 'భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు; ఇది దేశంలోని ప్రతి పౌరుడికి చేసిన పవిత్ర వాగ్దానం. ఒకరు ఏ మతం లేదా కులానికి చెందినవారైనా, ఏ ప్రాంతం నుండి వచ్చినవారైనా, ఏ భాష మాట్లాడేవారైనా, పేదవారైనా, ధనవంతులైనా, సమానత్వం, గౌరవం, న్యాయం పొందుతారని ఇది హామీ' అని గాంధీ ఎక్స్‌లో హిందీలో పోస్ట్‌లో చేశారు.

రాజ్యాంగం పేదలు, అణగారినవారికి, వారి బలానికి, ప్రతి పౌరుడి గొంతుకకు రక్షణ కవచం అని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు అన్నారు. నేడు మిస్టర్ మోదీ వలసరాజ్యాల ప్రమాదాల గురించి మనకు ఉపదేశాలు ఇస్తున్నారు, కానీ ఈ వ్యక్తులు స్వాతంత్ర్య పోరాటం, జాతీయ ఉద్యమం సమయంలో ఈ దేశ ప్రజలతో ఒక్క నిమిషం కూడా నిలబడలేదు, బదులుగా వారు బ్రిటిష్ అణచివేతకు సేవ చేసిన అదే భావజాలానికి చెందినవారు అని ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు. మన సంస్థలను ఎవరు దెబ్బ తీస్తున్నారో దేశ ప్రజలకు ఇప్పుడు తెలుసని, ఈ బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తులు రాజ్యాంగాన్ని అగౌరవపరచడంలో బిజీగా ఉన్నారని, అందుకే వారు ప్రస్తుతం రాజ్యాంగ పట్ల చూపుతున్న గౌరవం కేవలం నటన, కపటం అని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ ప్రతులను తగలబెట్టిన వారే ఇప్పుడు బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు అర్పిస్తున్నారని, ఇది భారత రాజ్యాంగం, మన పూర్వీకులకు గొప్ప విజయం అని ఖర్గే అన్నారు. రాజ్యాంగ సభతో కలిసి అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగాన్ని రూపొందించడమే కాకుండా ప్రజాస్వామ్యం సర్వోన్నతంగా ఉండే భారతదేశాన్ని నిర్మించారని ఆయన అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు, ఆర్‌ఎస్‌ఎస్ వంటి సంస్థలు అది పాశ్చాత్య విలువలు ఆధారంగా ఉందని, వారి ఆదర్శం 'మనుస్మృతి' అని బహిరంగంగా ప్రకటించాయని, వారు రాజ్యాంగాన్ని వ్యతిరేకించారని చరిత్ర సాక్ష్యమిస్తుందని ఆయన అన్నారు. ఒకప్పుడు మనుస్మృతిని రాజ్యాంగం కంటే ఉన్నతంగా భావించిన వారు, అధికారంలోకి వచ్చిన తర్వాత, అవసరం, రాజకీయ ప్రయోజనం కారణంగా దానిని తమదిగా చెప్పుకోవడం ఆశ్చర్యమేస్తుందన్నారు. 1948 డిసెంబర్ 11న వారు రాంలీలా మైదానంలో భారీ ర్యాలీ నిర్వహించి, డాక్టర్ అంబేద్కర్ దిష్టిబొమ్మను కూడా దహనం చేశారని ఖర్గే పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ఆర్‌ఎస్‌ఎస్‌కు ఎటువంటి పాత్ర లేదు అని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్ ఆరోపించారు. 1949 నవంబర్ 26న ఉదయం రాజ్యాంగ ముసాయిదాను ఆమోదించడానికి ముందు రాజ్యాంగ సభకు అధ్యక్షత వహించిన సమయంలో రాజేంద్ర ప్రసాద్ చెప్పిన మాటలను కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్, నెహ్రూ మరియు పటేల్ చేసిన కృషిని ప్రశంసించారు. పౌరులు తమ రాజ్యాంగ విధులను నిర్వర్తించాలని ప్రధాని మోదీ పిలుపునివ్వడంపై రమేష్ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగానికి కట్టుబడి ఉండటం, దాని ఆదర్శాలు, సంస్థలను గౌరవించడం వంటి కనీసం నాలుగు విధుల పట్ల ప్రధాన మంత్రి నిబద్ధత అనుమానాస్పదంగా ఉందని అన్నారు.

### బార్ అసోసియేషన్ అంగీకరిస్తే..

# వర్చువల్‌లో విచారణలు

### ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై సిజెఐ ఆందోళన



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు తీవ్రమవుతుంది. గాలి నాణ్యత మరింత క్షీణించడంపై భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తంచేశారు. మంగళవారం తాను గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో శ్వాస సంబంధ సమస్య ఎదురైనట్లు తెలిపారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్‌కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే.. కోర్టు ఏకరీతి నియమాన్ని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. గత రెండు వారాలుగా వాయు నాణ్యత సూచీలు దారుణంగా పడిపోతుండటం, తీవ్ర కాలుష్యంవల్ల ఆరోగ్య సమస్యలు వస్తుండటంతో 60 ఏళ్లు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని, వారు వర్చువల్ విధానంలో విచారణకు హాజరుకావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సైతం రాకేష్ ద్వివేది వ్యాఖ్యలతో ఏకీభవించారు. 60 ఏళ్ల వయసులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీనిపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ తాను కూడా ఇబ్బంది పడుతున్నానని అన్నారు. జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని, వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. ఇదిలావుంటే రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండటంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50 శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం1986లోని సెక్షన్ 5 నిబంధన ప్రకారం ఈ ఆదేశాలు జారీచేసింది.

# దొడ్డిదారిన 'ఎన్‌ఆర్‌సి'ని అమలు చేసేందుకే 'సర్'


### ఈ ప్రక్రియతో ప్రజల్లో భయాన్ని సృష్టిస్తున్నారు : మమతా బెనర్జీ



**కోల్‌కతా:** ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)పై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 'ఎన్‌ఆర్‌సి'ని దొడ్డిదారిన అమలు చేయడం, ప్రజల్లో భయాన్ని సృష్టించడమే ఈ ప్రక్రియ ఉద్దేశమని ఆమె విమర్శించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం రెడ్ రోడ్‌లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రాథమిక హక్కులు ప్రమాదంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరుల ఓటుహక్కులు, మతపరమైన హక్కులు లాగేసుకోవడం తాను గమనిస్తున్నానని, నీచమైన భాషను ఉపయోగించి దాడులు జరుగుతున్నాయని, దళితులు, మైనారిటీలు లేదా సాధారణ హిందూ ఓటర్లే కాకుండా ఎవరినీ వదిలిపెట్టడం లేదన్నారు. రాజ్యాంగ ప్రతిని చేతపట్టుకుని మీడియాతో మాట్లాడిన బెనర్జీ దీని వెనుక ఎన్‌ఆర్‌సిని అమలు చేయడమే నిజమైన ఉద్దేశమని చెప్పారు. ఇది తెలుసుకుని తాము షాక్ అయ్యామని, ఒకింత బాధగా ఉందన్నారు. అందుకే తాను ఈ రోజు ఇక్కడ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటానని ప్రతిజ్ఞ చేస్తున్నానన్నారు. సంవత్సరాల తరబడి ఈ నేలపై జీవిస్తున్న ప్రజలను ఇప్పుడు ఇప్పుడు భారతదేశంలో నివసించే హక్కును నిరూపించమని అడుగుతున్నారని బెనర్జీ ఆరోపించారు. పౌరసత్వ హక్కుల పేరుతో తీవ్రమైన భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అంతకు ముందు ఎక్స్‌లో పోస్టు చేస్తూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నప్పుడు, లౌకికవాదం ప్రమాదకర పరిస్థితిలో ఉన్నప్పుడు, సమాఖ్యవాదం అణచివేయబడుతున్నప్పుడు, ప్రజలు రాజ్యాంగం అందించే విలువైన మార్గదర్శకత్వాన్ని కాపాడుకోవాలి అని అన్నారు. రాజ్యాంగం దేశానికి వెన్నెముక అని, భారతదేశ సంస్కృతులు, భాషలు, సమాజాల వైవిధ్యాన్ని అద్భుతంగా కలిపి ఉంచిందని బెనర్జీ అన్నారు. 'రాజ్యాంగ దినోత్సవాన మనల్ని భారతదేశంలో బంధించే గొప్ప పత్రానికి, మన దగ్గర ఉన్న గొప్ప రాజ్యాంగానికి హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నాను. మన రాజ్యాంగం దార్శనిక నిర్మాతలకు, ముఖ్యంగా దాని ప్రధాన శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్నా' అని అన్నారు. ఆ తరువాత మీడియాతో మాట్లాడుతూ సర్ ప్రక్రియ వల్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. 'ప్రజలు అదుపు లేకుండా ఏడుస్తున్నారు. ఆ హృదయ విదారక దుఃఖాన్ని, వారి తీరని కేకలను మీరు చూసే వరకు, మీరు అర్థం చేసుకోలేరు. దీనిపై రాజకీయాలు చేస్తున్న వారు దేశానికి సిగ్గుచేటు. వారిని ఖండిస్తున్నాను' అని ఆమె అన్నారు. ఇటీవల జరిగిన బిహార్ ఎన్నికల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికలకు ముందు రూ. 10,000 అందించి, ఆపై ఓట్లు వేసిన తర్వాత, వారు అన్నింటినీ దోచుకున్నారు. బిహార్‌లో ప్రజల ఇళ్ళు కూల్చివేశారని, దీనికి వ్యతిరేకంగా మనం ఐక్యంగా ఉండాలన్నారు. సర్ పేరుతో భయం, ఒత్తిడి సృష్టిస్తున్నారని, ఇది పశ్చిమ బెంగాల్‌లోనే కాకుండా భారతదేశం అంతటా అనేక మంది బిఎల్‌ఓల మరణానికి దారితీసిందని ఆరోపిస్తూ, ఎన్నికల కమిషన్ పాత్రను ముఖ్యమంత్రి ప్రశ్నించారు. సిఇఒ కార్యాలయం వెలుపల బిఎల్‌ఒలు నిర్వహించిన ప్రదర్శనపై బెనర్జీ మాట్లాడుతూ బెంగాల్‌లోనే కాకుండా గుజరాత్, రాజస్థాన్ మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో కూడా పని ఒత్తిడిలో బిఎల్‌ఒలు చనిపోతున్నారని, ఈ అధికారుల డిమాండ్లు న్యాయమైనవి, చట్టబద్ధమైనవని తాను భావిస్తున్నానన్నారు. సిఇఒతో మాట్లాడటానికి వారు 48 గంటలు ఎందుకు కూర్చోవలసి వచ్చింది? వారి సమయానికి విలువ లేదా? అని నిలదీశారు. బిఎల్‌ఒలు సర్వర్ సమస్యలను ఎదుర్కొంటున్నారని, అవి ఓటర్ల డేటాను సకాలంలో అప్‌లోడ్ చేయకుండా ఆపుతున్నాయని పేర్కొంటూ, ప్రస్తుత రెండు నెలల గడువుకుమూడు సంవత్సరాల పాటు సర్ ప్రక్రియను ప్లాన్ చేయవలసిన అవసరాన్ని బెనర్జీ పునరుద్ఘాటించారు.

# సోనియా, రాహుల్‌తో చర్చలు జరుపుతా

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ:** కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఊహాగానాల తలెత్తుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో ఉన్నత స్థాయిలో చర్చల జరిపిన తర్వాత ఈ సమస్య పరిష్కారమవుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. 2023లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె. శివకుమార్ మధ్య అధికార భాగస్వామ్య ఒప్పందం జరిగిన నేపథ్యంలో నవంబర్ 20న కాంగ్రెస్ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం మార్కును చేసుకుంది. ఆ తర్వాత నుంచి రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు ఊపందుకున్నాయి. అధికార పార్టీలో ఇటీవలి వారాల్లో అధికార పోరాటం తీవ్రమైంది. ఇక కర్ణాటకలో నాయకత్వ మార్పు సమస్య గురించి అడిగినప్పుడు తాను, రాహుల్ జీ, సోనియాజీ కలిసి ఈ అంశంపై నిర్ణయం తీసుకుని దాన్ని పరిష్కరిస్తామని ఖర్గే పిటిఐకి చెప్పారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ పోరాటంపై చర్చను తగ్గించేందుకు పార్టీ అధిష్టానం తీవ్రంగా విశ్రమించాల్సి వస్తుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గందరగోళానికి పూర్తి స్టాప్ పెట్టే బాధ్యతను పార్టీ హైకమాండ్‌పై ఉంచారు. అయినప్పటికీ అధికారాన్ని పంచుకునే అంశంపై పార్టీలో ఐదారుగురు మధ్య రహస్య ఒప్పందం ఉందని డికె శివకుమార్ చెప్పారు. డికెకు మద్దతు ఇస్తున్న శాసనసభ్యుల ఢిల్లీ ప్రయాణం గురించి మంగళవారం ఒక ప్రశ్నకు సిద్ధరామయ్య సమాధానమిస్తూ, 'వారిని వెళ్లనివ్వండి. ఎమ్మెల్యేలకు స్వేచ్ఛ ఉంది. వారు ఏ అభిప్రాయం ఇస్తారో చూద్దాం. అంతిమంగా, హైకమాండ్ నిర్ణయం తీసుకోవాలి. హైకమాండ్ చెప్పిన దానికి మేము కట్టుబడి ఉంటాము' అని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ కూడా అయిన శివకుమార్ మంగళవారం మాట్లాడుతూ, పార్టీలో ఐదారుగురు మధ్య రహస్య ఒప్పందం ఉన్నందున, తాను తన మనస్సాక్షిని నమ్ముతానని అన్నారు.

**నాయకత్వ మార్పుపై రాహుల్‌తో చర్చించలేదు: ప్రియాంక ఖర్గే**

ఇదిలా ఉండగా, కర్నాటకలో నాయకత్వ మార్పు అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో చర్చలు జరిపారని, ఆయన తన సందేశాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌కు తెలియజేశారని వచ్చిన వార్తలను కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే తోసిపుచ్చారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకుని స్పష్టత ఇస్తుందని చెబుతూ, ఇటీవల బెంగళూరు టెక్ సమ్మిట్ సందర్భంగా ప్రారంభించబడిన ఎఐ రెడీ పర్సనల్ కంప్యూటర్ అయిన 'కెఇఒ' (నాలెడ్జ్‌డ్రివెన్, ఎకనామికల్, ఓపెన్‌సోర్స్) గురించి వివరించడానికి, రాష్ట్రంలో 'ఓటు చోరీ' కేసులపై చర్చించడానికి తాను రాహుల్ గాంధీని కలిశానని ఆయన అన్నారు. 'మీడియాలో చర్చలు జరుగుతున్నాయి, రాహుల్ గాంధీ కాకపోతే మోహన్ భగవత్ (ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్)ని కలుస్తానా? నా సమావేశం గురించి సిఎం, డిప్యూటీ సిఎంకు నివేదించకుండా కేశవ కృప (ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం)కి నివేదించాలా? బెంగళూరు టెక్ సమ్మిట్‌కు రాహుల్ గాంధీని ఆహ్వానించారు... ఆయన రాలేకపోయారు. మా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పర్సనల్ కంప్యూటర్‌ను చూపించడానికి నేను ఆయన సమయం కోరాను అని ఖర్గే ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బుధవారం ప్రియాంక ఖర్గే విలేకరులతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీకి ఎఐ పర్సనల్ కంప్యూటర్ పట్ల ఆసక్తి ఉందని, అందుకే ఆయన సమయం ఇచ్చారన్నారు. దీనికి సంబంధించిన విషయాలను ఆయనను కలిసి వివరించానన్నారు. నాయకత్వ అంశంపై పార్టీలో ఎలాంటి గందరగోళం లేదని మంత్రి తోసిపుచ్చారు. సిఎం, డిప్యూటీ సిఎం, ఎఐసిసి చీఫ్, మంత్రులు సహా అందరూ పార్టీ హైకమాండ్ ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటుందని, అందరూ దానికి కట్టుబడి ఉంటారని ఆయన నిరంతరం చెబుతూనే ఉన్నారని ఎత్తి చూపారు.

# నేరస్థుల్ని రప్పించడం దేశానికున్న హక్కు

**న్యూఢిల్లీ:** చట్టం నుండి తప్పించుకున్న నేరస్థులు విదేశాలకు పారిపోయి తలదాచుకుంటే వారిని తిరిగి రప్పించడం దేశానికి ఉన్న హక్కు అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. భారత్‌కు తనను తిరిగి రప్పించేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు కేంద్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని వెనక్కు తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టులో సదరు నేరస్థుడు పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌ను విచారణకు తీసుకోవడానికి సుప్రీంకోర్టు తిరస్కరిస్తూ పైవిధంగా వ్యాఖ్యానించింది. విజయ్ మురళీధర్ ఉధ్వానీ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. అతగాడికి వ్యతిరేకంగా 153 కేసుఉ నమోదై ఉన్నట్లు అధికారిక సమాచారం. ఐనప్పటికీ విజయ్ మురళీధర్ 2022 జులైనెలలో దుబాయ్‌కు వెళ్ళిపోయాడు. దొంగసారా విక్రయం, ఇతర నేరాలకు పాల్పడుతూ అలాంటి అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమైన విజయ్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు తీసుకునేందుకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. అతగాడిపై రెడ్ కార్నర్ నోటీసు కూడా జారీ అయ్యింది. కానీ ఉత్తర్వులను మొదట గుజరాత్ హైకోర్టులో అతడు సవాలు చేశాడు. రెడ్ కార్నర్ నోటీసును రద్దు చేయాలని, తనను భారత్‌కు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చేసిన విజ్ఞప్తిని రద్దుచేయాలన్న అతడి వాదనను హైకోర్టు తిరస్కరించింది. "నువ్వు అనేక నేరాలు చేశావు, ముందు దేశానికి తిరిగి రా, నీకు ఎర్ర తివాచీతో ఘన స్వాగతం పలుకుతారు" అని సదరు నేరస్థుడు తరపున కోర్టుకు హాజరైన న్యాయవాదికి ధర్మాసనం వ్యంగ్యంగా హెచ్చరించింది. నిందితుడు విజయ్‌కు వ్యతిరేకంగా 38 నిషిద్ధ నేరాలు నమోదయ్యాయని, కానీ వాటిల్లో ఏ ఒక్క నేరానికి సంబంధించిన వివరం కూడా అతడికి తెలియదని నిందితుడి తరపు న్యాయవాది ధర్మాసనం ఎదుట వాదించారు.2022 జులైలో అతడు దుబాయ్ వెళ్ళాడని సదరు న్యాయవాది ధర్మాసనానికి తెలియజేయగా, మరి అప్పటినుండీ అతడు దేశానికి తిరిగి రాలేదని ధర్మాసనం ప్రశ్నించింది. పిటిషనర్ సంబంధిత ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని, తనకు వ్యతిరేకంగా దాఖలైన సంబంధిత కేసుల పత్రాలను కోర్టుకు సమర్పించాలని తెలియజేసింది. పిటిషనర్ విజయ్‌కు తనపై దాఖలైన ఎఫ్ఐఆర్‌లు ఏమిటో కూడా తెలియజేయలేదని ఆయన తరపు న్యాయవాది చెప్పగా, "అంటే నువ్వు దుబాయ్‌లో కూర్చుంటే, నీమీద దాఖలైన ఎఫ్ఐఆర్ వివరాలన్నీ పళ్ళెంలో పెట్టి అక్కడికి తెచ్చి ఇవ్వాలా? నువ్వు ముందు దేశానికి తిరిగి రా, ఇక్కడికి వస్తే చాలా వైభవంగా, ఆర్భాటంగా నీకు ఆ వివరాలన్నీ తెలియజేస్తారు" అని ధర్మాసనం విమర్శించింది.

# ఉమర్‌కు ఆశ్రయమిచ్చిన సోయబ్ అరెస్ట్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ పేలుడు కేసులో అరెస్టులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా హర్యానాలోని ఫరీదాబాద్ దౌజ్‌కు చెందిన సోయబ్ అనే వ్యక్తిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అరెస్టు చేసింది. ఢిల్లీ పేలుడుకు ముందు ఉగ్రవాది ఉమర్ నబీకి సోయబ్ ఆశ్రయం కల్పించినట్లు ఎన్ఐఎ గుర్తించింది. లాజిస్టికల్ మద్దతు సైతం సోయబ్ అందించినట్లు తెలిపింది. ఈ కేసు విచారణను వేగవంతం చేసిన ఎన్ఐఎ, పలు రాష్ట్రాల్లో విస్తృతంగా సోదాలు చేస్తోంది. బాంబు పేలుడుకు జమ్మూకశ్మీర్, హర్యానాలో ని పలువురు వైద్యులకు సంబంధాలున్నట్టు ఇప్పటికే గుర్తించిన ఎన్ఐఎ, ప్రతిచిన్న ఆధారాన్ని వదలకుండా దర్యాప్తు చేస్తోంది. ఉగ్ర దాడికి ప్రణాళిక వేయడం, దాన్ని అమలు చేయడంలో పాల్గొన్న ఉగ్రనెట్‌వర్క్‌కు గుర్తించడానికి ఎన్ఐఎ దర్యాప్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా స్థానిక పోలీసుల సహకారంతో అనేక రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించడం, ఆధారాలు ట్రాక్ చేయడం వంటివి చేస్తోంది. ఈ కుట్రలో ఇంకా ఎవరెవరికి సంబంధముందో గుర్తించడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఆరుగురు నిందితులను ఎన్ఐఎ అరెస్ట్ చేసింది.

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 372 of 2025**

Between:

**M/s. MAHAKAYA Chit Funds Pvt. Ltd., Janagaon Branch** ..... **Disputant**

And

**SRI. KASTURI RAVI KUMAR & Others** ..... **Opponents**

To,

**Opp.No. 1.** Kasturi Ravi Kumar, S/o. Buchi Ramulu, Age: 34 Years, Occ: Business, R/o. H.No. Block No-47, F-5, Rajiv Gruhakalpa, Jagithgirgutta, Balanagar, Rangareddy, 500037.

**Opp.No. 2.** Sri. Sripathi Narender, S/o. Seshaiah, Age: 47 years, Occ: SGT at P.S. Brahamanapally, Gundala, R/o. H.No. 4-81/6, Gundala, Nalgonda 508277.

**Opp.No. 3.** Smt. Yela Saritha, W/o. Narender, Age: 46 Years, Occ: SGT at P.S. Brahamanapally, Gundala, R/o. H.No. 4-81/6, Gundala, Nalgonda 508277.

**Opp.No. 4.** Sri. Akkaladevi Shravan Kumar, S/o. Veeraiah, Age: 45 Years, Occ: Pvt Employee, R/o. H.No. 4-6-100/1, Dharmakancha, Janagaon 506167.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-12-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 373 of 2025**

Between:

**M/s. MAHAKAYA Chit Funds Pvt. Ltd., Janagaon Branch** ..... **Disputant**

And

**SMT. AKKALADEVI MALATHI & Others** ..... **Opponents**

To,

**Opp.No. 1.** Smt. Akkaladevi Malathi, W/o. Shravan Kumar, Age: 40 Years, R/o. H.No. 4-6-100/1, Dharmakancha, Janagaon.

**Opp.No. 2.** Sri. Akkaladevi Venkateshwarlu, S/o. Chinna Veeraiah, Age: 59 years, Occ: Principal At TSWRS (B), Parakal, R/o. H.No. 5-6-20, 21/504, Lashkar Bazar, Hanumakonda.

**Opp.No. 3.** Smt. Nalla Lalitha, D/o. Mallaiah, Age: 48 Years, Occ: SGT at P.S. Venkiryal, Janagaon, R/o. H.No. 2-6-124, Janagaon.

**Opp.No. 4.** Sri. Akkaladevi Shravan KUmar, S/o. Veeraiah, Age: 45 Years, Occ: Pvt Employee, R/o. H.No. 4-6-100/1, Dharmakancha, Janagaon.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-12-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION, WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 384 of 2025**

Between:

**M/s. SAMMAKKA SARALAMMA Chit Funds Pvt. Ltd., Bhupalapally Branch** ..... **Disputant**

And

**Smt. KANAPARTHI SRAVANTHI & Others** ..... **Opponents**

To,

**OPP. NO. 1.** Smt. Kanaparthi Sravanthi, W/o. Krishnam Raju, R/o. H.No. T2-908, Abhinava Jyothi School Lane, Thilak Nagar, Godhavarikhani, Ramagundam, Peddpalli

**OPP. NO. 2.** Sri. Kanaparthi Krishnam Raju, S/o. Thirupathaiah, Occu: General Mazdoor in SCCl GDK OC-III, RGM, Ramagundam-II, R/o: H.No: T2-908, Abhinava Jyothi School Lane, Thilak Nagar, Godhavarikhani, Ramagundam, Peddpalli.

**OPP. NO. 3.** Sri. Savula Sridhar, S/o, Ellaiah, Occu: Employee in SCCL, Area Work Shop, Ramagundam-II, R/o: H.No: 14-3-279, Jawahar Nagar, Godhavarikhani, Ramagundam, Peddpalli, C/o. Q.No. 1405, Block-D, Jawahar Nagar, Godhavarikhani, Ramagundam, Peddpalli.

**OPP. NO. 4.** Sri. Nallapu Thirupathi, S/o, Ramaiah, Occu: Employee in SCCL, GDK-OC-III, Ramagundam, R/o: H.No: D-1584, Thilak Nagar, Godhavarikhani, Ramagundam, Peddpalli.

**OPP. NO. 5.** Sri. Raghunatham Venkatesham, S/o. Rajaiah, Occ: Employee in SCCL, GDK-OC-III, Ramagundam, R/o. H.No. D-1203, Jawahar Nagar, Godhavarikhani, Ramagundam, Peddpalli.

**OPP. NO. 6.** Sri. Thantipudi Durga Kote, S/o. Koteshwar Rao, Occ: Fitter in SCCL, CHK GDK OC-III, RGM, Ramagundam-II, R/o. H.No. 17-3-240/2, Dwarakanagar, Godhavarikhani, Ramagundam, Peddpalli.

**OPP. NO. 6.** Sri. Sirikonda Mahesh, S/o. Pochalu, Occ: Junior Plant Attendar in KTTP Chelpur, Jayshankar Bhupalaplly, R/o. Q.No. 235, Jenco Quarters, Chelpur, Ghanpur, Jayshankar Bhupalapalli.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-12-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION, WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR WARANGAL**

**ARB.NO. 385 of 2025**

Between:

**M/s. SAMMAKKA SARALAMMA Chit Funds Pvt. Ltd., Bhupalapally Branch** ..... **Disputant**

And

**Sri. DURSHANPALLY RAM GOPAL RAO & Others** ..... **Opponents**

To,

**OPP. NO. 1.** Durshanapally Ram Gopal Rao, S/o, Venkateshwar Rao, Age: 47 Yrs, Occu: Business, R/o: H.No: 9-71, Gandhinagar, Bhupalapally, Jayashankar Bhupalapally.

**OPP. NO. 2.** Sri. Parthireddy Rajesh, S/o, Venkati, Age: 38 Yrs, Occu: Badil Worker in SCCl KTK-5 Incline, Bhupalapally, R/o: H.No: 9-9-0001, Gandhinagar, Bhupalapally, Jayshankar Bhupalapally.

**OPP. NO. 3.** Smt. Durshanapally Vijayalaxmi, W/o, Ramgopal Rao, Age: 45 Yrs, Occu: Business, R/o: H.No: Kasimdevipalli, Venkatapur, Mulugu. 506343. C/o. H.No. 9-71, Gandhinagar, Bhupalapally, Jayashankar Bhupalapally.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-12-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 204 of 2025**

Between:

**M/s. Akshayadharani Chit Funds Pvt. Ltd., Warangal Branch** ..... **Disputant**

And

**SRI. Siliveri Narsaiah & Others** .....**Opponents**

To,

**Opp.No.1.** Sri. Siliveri Narsaiah, S/o. Kattaiah, Age: 56 Years, Occ: Business, Contractor, P.H Circle, Warangal, Telangana. 506001. R/o. H.No: 5-65, Oorugonda, Damera, Warangal, Telangana. 506342.

**Opp.No. 2.** Sri. Chaganti Ravi, S/o. Venkataiah, Age: 53 Years, Occ: Office Subordinate, Employee Code No: 2124482, O/o. Z.P.S.S, Athmakur, Hanumakonda, Telangana. 506002. R/o. H.No: 1-7-379, Revenue Colony, Subedari, Hanumakonda, Telangana. 506001.

**Opp.No. 3.** Sri, Loke Ravi Kiran Prasad, S/o. Narahari, Age: 54 Years, Occ: Record Assistant, Employee Code No: 2149954, O/o. Zilla Praja Parishath, Warangal, Telangana. 506001. R/o. H.No: 1-9-1233, Nandi Hills, Raj Hotel Back Side, Hunter Road, Hanumakonda, Telangana. 506001.

**Opp.No. 4.** Sri. Jannu Adam Kumar, S/o. Jaya Rao, Age: 68 Years, Occ: Business, Contractor, P.H Circle, Warangal, Telangana. 506001. R/o. H.No: 22-3-212, Deshaipet, Warangal, Telangana. 506006.

**Opp.No. 5.** Sri. Tanugula Sudhakar, S/o Saraiah, Age: 62 Years, Occ: Business, Civil Contractor, Irrigation & CAD Circle, Warangal, Telangana 506002. R/o. H.No: 11-30-145/3, Mattewada, Warangal, Telangana. 506002

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-12-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION, WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 345 of 2025**

Between:

**M/s. Akshayadharani Chit Funds Pvt. Ltd., Warangal Branch** ..... **Disputant**

And

**Smt. Kodem Ramadevi & Others** .....**Opponents**

To,

**Opp.No. 3.** Sri, Pratapagiri Srinivas, S/o. Rajamouli, Age: 35 Years, Occ: Junior Assistant, Employee Code: 1165241. O/o. The Muncipalty, Parkala, Hanumakonda, Telangana. 506164. R/o. H.No: 11-23-673, L.B Nagar, Warangal, Telangana. 506002.

**Opp.No. 4.** Sri. Bandari Suryaprakash, S/o. Sammaiah, Age: 55 Years, Occ: Business. Prop: M/s. Swapna Electronics, Station Road, Warangal, Telangana. 506002. R/o H.No: 8-8-12, Station Road, Near: Akarapu Temple, Warangal, Telangana 506002. C/o. H.No: 11-25-267/1, Kothawada, Warangal, Telangana. 506002.

**Opp.No. 5.** Sri. Potharaju Venkatesh, S/o. Kanakaiah, Age: 40 Years, Occ: Business. Prop: Sambashiva Iron and Hardware, H.No: 15-11-186, Ramannapet, Warangal, Telangana. 506002. R/o. H.No: 15-7-136/60, Ramannapet, Warangal, Telangana. 506002

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-12-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION, WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 346 of 2025**

Between:

**M/s. YODHA Chit Funds Pvt. Ltd., KAZIPET Branch** ..... **Disputant**

And

**SMT. KODAM RAMADEVI & Others** ..... **Opponents**

To,

**Opp.No. 3.** Smt. Aneesa Begum, W/o. Waheed Pasha, Age: 53 Years, Occ: Administrative Officer in Police Training College, Warangal, R/o. H.No. 11-23-1460, Pochammamaidan, Warangal.

**Opp.No. 4.** Sri. Sugali Chinna Ravindra Naik, S/o. Megya Naik, Age: 46 Years, Occ: Asst Office Superintendent, R/o. H.No: 1-9-1233/1, Sahakar Nagar, Hanamkonda.

**Opp.No. 5.** Sri. Neelam Suresh Babu, S/o. Venkatram Narsaiah, Age: 46 Years, Occ: VRO at Nallela, Kuravi, Mahabubabad, R/o. H.No: 16-08-73, Abbanikunta, Opp: CBC Church, Warangal.

**Opp.No. 6.** Sri. Basika Raju, S/o. Ramesh, Age: 32 Years, Occ: Police Constable, R/o. H.No. 2-59, Dharamaram, Parkala, Hanamkonda.

**Opp.No. 7.** Sri. Jagilapu Raj Kumar, S/o. Narahari, Age: 46 Years, Occ: Business, R/o. H.No. 11-18-1179, Vivekananada Colony, Kashibugga, Warangal.

**Opp.No. 8.** Sri. Hondi Venugopala Rao, S/o. Laxman Rao, Age: 50 Years, Occ: SGT at Govindaraopet, Mulugu, R/o. H.No. 1-173/1, Govindaraopet, Mulugu.

**Opp.No. 9.** Sri. Royyala Satyanarayana, S/o. Gouraiah, Age: 56 Years, Occ: Craft teacher at TSWRS, Jakaram, Mulugu, R/o. 31-3-2250, NGO's Colony, 100ft Road, Near Shyamala Gardens, Waddepalle, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-12-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION, WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL**

**ARB.NO. 368 of 2025**

Between:

**M/s. Shrinikhila Chits A.P Private Ltd.,, Hanamkonda Branch** ..... **Disputant**

And

**MALOTH VEENA & Others** ..... **Opponents**

To,

**Opp.No. 1.** Maloth Veena, W/o. Dev, Age: 43 Years, Occ: School Asst ZPHS 9Girls), Mahabubabad, R/o. H.No. 2-295/10-1, Mallampally road, Narsampet, Warangal 506132

**Opp.No. 2.** Bhukya Dev, S/o. Bheemulu, Age: 45 Years, Occ: SGT at TWAHS (G), Gudur, Mahabubabad, R/o. H.No. 2-295/10-1, Mallampally road, Narsampet, Warangal 506132.

**Opp.No. 3.** Mudu Devula, S/o. Lachu, Age: 52 Years, Occ: SGT at TWAHS, Ootlamatwada, Gudur, Mahabubabad, R/o. H.No. 1-187, Garlagadda Thanda, Rajipet, Narsampet, Warangal.

**Opp.No. 4.** Nunavath Pentya, S/o. Lachya, Age: 46 Years, Occ: School Asst at ZPSS, Maddivancha, Garla, Mahabubabad, R/o. H.No. 2-61/2, Muthyalamma Thanda, Rajupet, Narsampet, Warangal.

**Opp.No. 5.** Esam Shyamala, W/o. Buchiramulu, Age: 39 Years, Occ: School Asst at TWAHS, Ootlamatwada, Gudur, Mahabubabad, R/o. H.No. 2-90, Telangana Colony, Varamma Thanda, Narsampet, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-12-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION, WARANGAL**

ప్రజాపక్షం
గురువారం, 27 నవంబరు

## గ్రామ పంచాయతీ ఎన్నికలు

# నెరవేరని బిసిల కల

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నాళ్లుగానో వాయిదాపడుతూ వచ్చిన పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో పునాదిస్థాయి అయిన గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రప్రభుత్వ సిఫారసుననుసరించి రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదినీ దేవి మంగళవారం సాయంత్రం ఎన్నికల షెడ్యూలు ప్రకటించారు. మొత్తం 12,728 సర్పంచ్ పదవులకు, 1,12,242 వార్డు ప్రతినిధుల ఎన్నిక మూడు దశల్లో డిసెంబర్ 11,14,17 తేదీల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంటవరకు పోలింగ్ జరుగుతుంది. 2గంటలనుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుంది. వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో సీట్ల రిజర్వేషన్‌ను న్యాయబద్ధంగా 42 శాతానికి పెంపుచేసేందుకు రాష్ట్రప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించని కారణంగా, ఒక అనివార్య స్థితిలో ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ నెలాఖరులోపు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనట్లయితే గ్రామీణ అభివృద్ధి పనులకు రాష్ట్రానికి లభించాల్సిన రూ.3వేలకోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు మురిగిపోతాయి. అసలే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలకు పోయి అంత సొమ్ము కోల్పోవటానికి సిద్ధపడితే గ్రామీణాభివృద్ధికి తీవ్రమైన విఘాతం ఏర్పడుతుంది. ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలతో మండల, జిల్లా పరిషత్‌ల ఏర్పాటును కోర్టు తీర్పు వరకు వాయిదా వేయటం ప్రజాస్వామ్య హితం కాకపోయినా, నెలకొని ఉన్న పరిస్థితుల్లో సమంజసమే. మున్సిపల్ ఎన్నికలూ పెండింగ్‌లో ఉన్నాయి.

అయితే 42 శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని బిసిల్లో ఆశలు రేకెత్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత 22శాతం ప్రకారం ఎన్నికలకు వెళ్లి వారిని దగా చేసిందని బిసి సంఘాలు విమర్శిస్తున్నాయి. బిఆర్‌ఎస్, బిజెపి నాయకులు కూడా రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తున్నారు. వీరంతా వాస్తవికమైన ఆటంకాలు తెలిసీ బిసీలపట్ల మొసలికన్నీరు కార్చుతున్నారు. వీరు ఏ రాజకీయ ప్రయోజనాలకోసం బిసిలపై ప్రేమ ఒలికిస్తున్నారో తెలుసుకోలేనంత అమాయకులు కాదు బిసిలు. స్థానిక సంస్థల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే. అయితే రిజర్వేషన్‌లు 50శాతం మించరాదన్న సుప్రీంకోర్టు రూలింగ్‌ను పాటిస్తూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు 50 శాతం సీట్లను బిసిలకు రిజర్వు చేస్తూ పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించింది. ఆ ప్రకారమే ఎన్నికలు నిర్వహించింది. అప్పుడీ బిసి సంఘాలు బిసిల కోటా పెంపును సాధించేవరకు ఎన్నికలు జరపరాదని ఆందోళన చేశాయా! లేదే! అయితే ఇప్పుడు కాంగ్రెస్ వాగ్దానం చేసింది కాబట్టి 42 శాతం సాధించేవరకు – ఎన్నికల వాయిదా వల్ల ఎన్నివేల కోట్ల రూపాయలు నష్టపోయినా సరే – వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది సమంజసం కాదు. 42 శాతానికి పెంచాలన్నది కాంగ్రెస్ పార్టీ రాజకీయ వాగ్దానం. దాన్ని నెరవేర్చేందుకు గత మూడు – నాలుగు మాసాల్లో చేసిన ప్రయత్నాలు బహిరంగమే. ప్రభుత్వం వెనుకబడిన కులాల జనాభా నిర్ధారణకై సామాజిక, ఆర్థిక, విద్య సర్వే నిర్వహించింది. విశ్లేషణకు కమిషన్‌లు వేసింది. అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్‌కు పంపింది. అది అక్కడే ఆగిపోయింది. ఆ బిల్లు అన్ని పార్టీలు బలపరిచినందున అది అసెంబ్లీ ఏకగ్రీవాభిప్రాయం. తర్వాత ఆర్డినెన్స్ గవర్నర్‌కు పంపింది. అదీ నిలుపుదలకు గురైంది. కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఒకటికి రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ధర్నా నిర్వహించింది. కేంద్రం నుంచి ఉలుకుపలుకూ లేదు. బిల్లుల ఆమోదం – లేదా తిప్పిపంపటంపై గవర్నర్‌లు, రాష్ట్రపతికి 3 మాసాల వ్యవధి విధించిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం తీర్పు సానుకూలంగా వస్తుందేమోనని ప్రభుత్వం ఎదురుచూసింది. అలాగే 50శాతం గీత దాటరాదని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును ఆశించింది. కాగా అది హైకోర్టుకు తిప్పిపంపింది. హైకోర్టు ఏమో పాత రిజర్వేషన్‌ల ప్రకారం ఎన్నికలు జరుపుకోమంది. ఇదిలా వుండగా, మహారాష్ట్ర స్థానిక సంస్థల విషయంలో రిజర్వేషన్‌లు 50శాతం మించటాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇక గత్యంతరంలేని పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్ణయం తీసుకుంది. తాము పార్టీ పరంగా 42 శాతంపైగా బిసిలకు రిజర్వేషన్‌లు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. పార్టీ రహిత ఎన్నికల్లో పార్టీ పరంగా రిజర్వేషన్ ఎలా అమలు అవుతుందని బిసి నాయకులు ప్రశ్నిస్తున్నారు. పార్టీ గుర్తులు లేకపోయినా ఏ అభ్యర్థి ఏ పార్టీయో గ్రామ ఓటర్లకు తెలియదంటారా?

ప్రతిపక్ష పార్టీలుగాని, బిసి సంఘాలుగానీ ప్రశ్నించాల్సిందీ, 'మెడలు వంచాల్సిందీ' కేంద్ర ప్రభుత్వాన్ని. తెలంగాణ చట్టాన్ని 10వ షెడ్యూలులో పెడుతూ రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టాల్సిందీ మోదీ ప్రభుత్వం. ప్రతిపక్షపార్టీలేకాదు, బిజెపి ఎంపిగా ఉన్న బిసి ఉద్యమ సారథి ఆర్.కృష్ణయ్య, అసెంబ్లీలో బిల్లును బలపరిచిన బిజెపివారు తమ బాణం గురి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వైపు మళ్లించటం బెడిసికొడుతుంది.

అయితే బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాటం ఈ పంచాయతీ ఎన్నికలతో ఆగిపోకూడదు. చట్టబద్ధంగా రిజర్వేషన్ కోసం సంబంధీకులందరూ రాజకీయ వైరాలను పక్కనపెట్టి ప్రభుత్వంతో కలిసి కేంద్రప్రభుత్వంపై పోరాటం చేయాలి. మండల్ కమిషన్ సిఫారసులు అమలులోకి రావటానికి ఎన్ని సంవత్సరాలు పట్టిందీ గుర్తు చేసుకోండి. ఒక రాజకీయ హక్కు సాధనకోసం సమష్టి పోరాటమే మార్గం.

## సంస్కృతిని ఛిద్రం చేస్తున్న 'కో-లివింగ్' వ్యాపారం!

లేఖ

భారతీయ సంస్కృతికి, సహనం, ధర్మానికి నిలువెత్తు నిదర్శనంగా నిలచిన భాగ్యనగరం హైదరాబాద్‌లో, ఇప్పుడు ఆధునికత, ఆర్థిక స్వాతంత్ర్యం అనే ముసుగులో విదేశీ పోకడలు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. వేల సంవత్సరాల నుండి మన సమాజాన్ని నిలబెట్టిన 'కుటుంబ వ్యవస్థ' అనే మూలస్తంభం, కేవలం అద్దె పంచుకోవడం వంటి అనే అత్యంత ప్రాపంచిక ఆర్థిక సూత్రం ముందు కుప్పకూలిపోతోందా? అనే గందరగోళం ప్రతి సాంప్రదాయవాది మనసును తొలిచేస్తోంది. ధర్మాన్ని పాటించడం కంటే, అర్థాన్ని (డబ్బు) సంపాదించడమే పరమావధిగా మారిన ఈ తరుణంలో, యువతరం తాము పొందుతున్న 'స్వాతంత్ర్యం' నిజమైన 'మోక్షమా' లేక 'కామ' మరియు 'పాశ్చాత్య సంస్కృతి' యొక్క బానిసత్వమా?అనే సందిగ్ధతలో కొట్టుమిట్టాడుతోంది. ఇంతకాలం నగరంలో విద్యార్థులు, ఉద్యోగుల కోసం బాయ్స్ హాస్టల్స్, ఆడపిల్లల హాస్టల్స్, వర్కింగ్ మెన్ & ఉమెన్స్ హాస్టల్స్ అనే స్పష్టమైన నివాస వ్యవస్థ ఉండేది. ఈ వ్యవస్థ కనీసం భద్ర త, పర్యవేక్షణ విషయంలో సామాజిక నియంత్రణను పాటిస్తూ వచ్చింది. కానీ, ఇప్పుడు ఈ కోలివింగ్ హాస్టల్స్ ఆ సరిహద్దులన్నింటినీ పూర్తిగా చెరిపివేశాయి. కోలివింగ్ అనే పేరుతో, వివాహం కాని యువతీయువకులు, వారు అపరిచితులైనా, సుపరిచితులైనా సరే, ఎలాంటి సామాజిక బాధ్యత లేకుండా ఒకే గదిలో కలిసి ఉండటం సాధారణమై పోయింది. ఈ సులభమైన వసతి, యువత విచ్చలవిడితనానికి పరోక్షంగా ప్రోత్సాహాన్ని ఇస్తోందని విమర్శకులు దుయ్యబడుతున్నారు.

భారతీయ సమాజంలో అత్యంత పవిత్రంగా భావించే వివాహ వ్యవస్థపై ఈ కోలివింగ్ పోకడ కోలుకోలేని దెబ్బతీస్తోంది. యుక్త వయసులో అపరిచితులైనా, స్నేహితులైనా సరే ఒకే గదిలో కలిసి ఉండటం అనేది, భవిష్యత్తులో వారి వైవాహిక జీవితంపై ప్రభావం చూపుతుంది. 'సంస్కారము', 'శీలము' అనేవి వివాహ బంధానికి మూలాధారాలు. ఈ మూలాలను నిర్లక్ష్యం చేస్తూ, తాత్కాలిక సౌలభ్యం కోసం ఇలాంటి వసతిని ఎంచుకోవడం ద్వారా, యువత తమ భవిష్యత్తు జీవితాన్ని, ముఖ్యంగా వివాహం చేసుకునే సమయంలో తమ భాగస్వామి కుటుంబ గౌరవా న్ని తాకట్టు పెడుతున్నారనే ఆందోళన బలంగా ఉంది. ఇలాంటి సామాజిక పోకడలు పరువు, గౌరవానికి అత్యంత విలువ ఇచ్చే కుటుంబాలలో అవమానం, మానసిక వేదనకు కారణమవుతున్నాయి.

పిల్లలు ఆర్థికంగా స్థిరపడడం, సొంత కాళ్ల పై నిలబడడం అనేది ప్రతి తల్లిదండ్రుల కల. కానీ, ఈ ఆర్థిక స్వాతంత్ర్యం అనేది నైతిక విలువలను కాలరాసే 'బరితెగింపు'గా మారినప్పుడు తల్లిదండ్రులు మేల్కోవాల్సిన అవసరం ఉంది. అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లల డబ్బు సంపాదనకే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప, వారు నగరంలో ఎక్కడ ఉంటున్నారు, ఎలా ఉంటున్నారు అనే విషయంలో పర్యవేక్షణను పూర్తిగా విస్మరిస్తున్నారు. తమ పిల్లలు సంపాదిస్తున్నారన్న ఆనందంలో, వారు తమ శీలాన్ని కోల్పోతున్నారనే చేదు నిజాన్ని విస్మరిస్తున్నారు.

తమ పిల్లల కారణంగా కుటుంబ గౌరవం పోగొట్టుకుంటున్న తల్లిదండ్రులు పడుతున్న వేదన ఎవరికీ అర్థం కానిది. వారి దయనీయమైన పరిస్థితి వర్ణనాతీతం. ఈ కోలివింగ్ సంస్కృతి పట్ల తల్లిదండ్రులు వహిస్తున్న మౌనం పరోక్షం గా ఈ విధ్వంసానికి అంగీకారాన్ని తెలుపుతోందని సామాజిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. పిల్లల ఆర్థిక విజయాన్ని కాంక్షించినట్లే, వారి ధార్మిక, నైతిక బంధనాలకు కూడా తల్లిదండ్రు లు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం వచ్చింది. ఇలాంటి ఆధునిక పోకడలు భారతీయ సంస్కృతి, మన తరతరాల కుటుంబ సాంప్రదాయాలకు తీవ్రమైన విఘాతం కలిగిస్తున్నాయి. వ్యక్తిగత స్వేచ్ఛ ముసుగులో జరుగుతున్న ఈ సామాజిక పతనానికి అడ్డుకట్ట వేయడం తక్షణ అవసరం. అందుకే, తక్షణం ఇలాంటి కోలివింగ్ హాస్టల్స్ వ్యాపారంపై ప్రభుత్వం తగు నియంత్రణా చర్యలు తీసుకోవాలని, హాస్టల్స్ నిర్వహణకు సంబంధించి స్పష్టమైన చట్టాలు, నిబంధనలు రూపొందించాలని సమాజం మరి యు తల్లిదండ్రులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ పోకడ దేశంలోని ఇతర ప్రధాన నగరాలకు కూడా విస్తరించి, భారతీయ సమాజపు మూలాలను పెకిలించి వేస్తుందనే భయం ఉంది.

వి.బి

# నూరేళ్ల ఆర్‌ఎస్‌ఎస్ స్థాపన నేపథ్యం – ఓ విశ్లేషణ


పి.ప్రసాద్

ఆధునిక భారతదేశ చరిత్రలో 1925కి ప్రత్యేక రాజకీయ విశిష్టత వుంది. అది రెండు భిన్నమైన సాయుధ రాజకీయ పంథాలను ఆవిష్కరణ చేసింది. ఒకటి అత్యంత ప్రతీఘాత విప్లవ పంథా కాగా, మరొకటి ప్రగతిశీల విప్లవ పంథా! ఒకటి గతించిన కాలాల అభివృద్ధి నిరోధక సామాజిక వ్యవస్థల పునరుద్ధరణ కోసం ఉద్దేశించింది. మరొకటి భావి విప్లవాత్మక సమాజ నిర్మాణానికి ఉద్దేశించింది. ఒకటి ఆర్. ఎస్.ఎస్, నాగపూర్‌లో సెప్టెంబర్ 27 తేదీన ఏర్పడింది. మరొకటి కాన్పూర్‌లో, డిసెంబర్ 26 తేదీన సిపిఐ ఏర్పడింది. వీటిలో మొదటిదైన ఆర్.ఎస్.ఎస్. కి నూరేళ్లు నిండిన సందర్భంగా దాని స్థాపన నేపథ్యంతో సహా సంక్షిప్త చరిత్రావలోకనం చేసుకుందాం.

ఆర్‌ఎస్‌ఎస్ ప్రపంచంలో విస్తృత రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, నిర్మాణ పునాది గల ఫాసిస్టు సంస్థ. నిరంతరాయ ఆటుపోట్ల మధ్య రాజకీయ మనుగడ సాగిస్తున్న సంస్థ. మరే దేశంలో లేనట్లు విభిన్న జాతులు, భాషలు, సంస్కృతులు, కుల, మతాల బహుళత్వ దేశంలో నిలదొక్కుకున్న ఏకత్వవాద సంస్థ. దారి తీసిన పరిస్థితుల్ని అధ్యయనం చేయాల్సి వుంది.

ఆవిరియంత్ర ఆవిష్కరణ (1765) ఆధునిక యుగ ఆవిర్భావానికి కారణం. ఫ్రెంచి విప్లవం (1789) పెట్టుబడిదారీ శకానికి పునాది వేసింది. ప్యారిస్ కమ్యూన్ (1871) తో పెట్టుబడిదారీ వికాస దశ చారిత్రకంగా ముగిసిందని లెనిన్ అన్నాడు. 1898 అమెరికా–స్పానిష్ యుద్ధం సామ్రాజ్యవాద యుగ ఆవిష్కరణకి దారి తీసింది. 1914లో తొలి ప్రపంచ యుద్ధం మొదలై యూరప్‌ని నాలుగేళ్లు విధ్వంసం చేసింది. ఓడిన సామ్రాజ్యవాద దేశాల పై విజేత రాజ్య కూటమి విషమ షరతులతో ఒక ఒప్పందం చేసి రుద్దింది. దాని ఆధారంగా పెరిగిన వివక్షతతో కూడిన విధానం ఫాసిజం పుట్టడానికి దారి తీసింది. దాని వాస్తవ పునాదులు ద్రవ్య పెట్టుబడిదారీ విధానంలో వున్నాయి. అది మొదట ఇటలీలో పుట్టి తర్వాత జర్మనీకి విస్తరించింది. ఇప్పుడు మన దేశంలో ఫాసిస్టు సంస్థ పుట్టుకకు దారి తీసిన పరిస్థితి గూర్చి తెల్సుకుందాం. 1757 ప్లాసీ యుద్ధం, 1857 మొదటి భారత స్వాతంత్ర్య పోరాటం మధ్య నూరేళ్ల పాట్టు ఈస్టిండియా కంపెనీ పాలన సాగించింది. 1858 నుండి 1947 మధ్య 90 ఏళ్ళు బ్రిటిష్ సర్కార్ పాలించింది. మొదట ఆంగ్ల పాలకులు వలసలలో స్థానిక మత దురాచారాల పట్ల తీవ్ర విమర్శనాత్మక వైఖరిని చేపట్టారు. పెట్టుబడిదారీ విధానం చారిత్రకంగా ప్రగతిశీలపాత్ర పోషించిన కాలమది. సామ్రాజ్యవాద దశ ఏర్పడడంతో వైఖరి మారింది. సామ్రాజ్యవాద శక్తులు తన ప్రయోజనాల కోసం వాటిని వాడుకునే వైఖరి చేపట్టారు. అది రెండవ దశలో ముస్లిం లీగ్, హిందూ మహాసభ, ఆర్‌ఎస్‌ఎస్ సంస్థలను సృష్టించింది.

పారిస్ కమ్యూన్ వరకు పెట్టుబడిదారీ విధానం చారిత్రకంగా అభివృద్ధికర పాత్ర పోషించింది. నాడు బ్రిటన్ తన వలసల్లో ఫ్యూడలిజంతో పాటు దాని సంస్కృతిని కూడా వ్యతిరేకించింది. బాల్య వివాహాలు, సహగమనం, అంటరాని తనాలను వ్యతిరేకించింది. వితంతు, కులాంతర పెళ్లిళ్లను ప్రోత్సహించింది. రాజా రామ్మోహన్ రాయ్, జ్యోతిరావు పూలే, ఈశ్వర చంద్ర విద్యా సాగర్, గురజాడ వంటి సంఘ సంస్కర్తలకు అండగా నిలబడింది. ఫలితంగా సత్యశోధక్ సమాజ్, బ్రహ్మ సమాజ్ వంటి మతసంస్కరణ సంస్థలకి మద్దతు ఇచ్చింది. దీంతో హిందూ మత పండిత వర్గాల్లో ఆంగ్ల పాలకుల పట్ల ఆగ్రహావేశాలు పెరిగాయి. తమ మతాల్లో బ్రిటన్ అంతర్గత జోక్యం పట్ల ఫ్యూడల్ వర్గాలు రగిలి పోయారు. ఫలితంగా హిందూ, ముస్లిం మతాల సనాతన వర్గాలలో తీవ్ర అసంతృప్తి పెరిగింది. రెండు మతాల ఫ్యూడల్ రాజులు 1857 లో ఐక్య తిరుగుబాటుకు ప్రధాన కారణాలలో అదొకటి. దానికంటే మరో 90 ఏళ్ల ముందే జరిగిన హిందూ సనాతన సన్యాసుల తిరుగుబాటుకు దారి తీసిన కారణాలలో కూడా అదొకటి.

1830 నుంచే యూరప్ పెట్టుబడిదారీ వ్యతిరేక కార్మికవర్గ పోరాటాలకు నిలయంగా మారింది. అవి 1848 కి విప్లవాల రూపం ధరించాయి. అయినా అప్పటికింకా పెట్టుబడిదారీ వర్గానికి ఫ్యూడలిజమే ప్రధాన శత్రువుగా ఉండేది. ఆ ఫ్యూడలిజం పై యుద్ధం చేయాల్సిన చారిత్రక ఆవశ్యకత ఉన్నంతకాలం కార్మికవర్గాన్ని మిత్రునిగా అది భావించింది. కానీ 1871 పారిస్ కమ్యూన్ పెట్టుబడిదారీ గమన దిశ మార్చింది. కార్మికవర్గాన్ని తన తక్షణ శత్రువర్గంగా భావించింది. ఫలితంగా చేపట్టిన కొత్త విధానం ఆసియా, ఆఫ్రికా వంటి వలసలకూ విస్తరించింది. అది బ్రిటిష్ ఇండియాలో కూడా ఫ్యూడలిజంతో కుమ్మక్కు వైపు నెట్టింది. ఫ్యూడల్ కుల, మత సంస్కృతుల్ని తన ఆయుధాల్ని చేసింది.

బ్రిటీష్ ఇండియా సివిల్ సర్వెంట్ అధికారుల్లో బంకిమ్ చంద్ర చటర్జీ తొలి భారతీయుడు. అతి విశ్వాస పాత్రుడైతే తప్ప డిప్యూటీ కలెక్టర్ విధుల్లో నియమించడం సాధ్యం కాదు. 1880 ల్లో బెంగాలీ భాషలో 'ఆనందమఠం' నవల రాశాడు. అయితే అంతకంటే 120 ఏళ్ల ముందే జరిగిన హిందు సనాతన సన్యాసుల తిరుగుబాటును తన నవలకు ఇతివృత్తంగా ఎంచుకున్నాడు. దాని ద్వారా మత విద్వేషానికి బంకిం బీజం వేశాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకుల మీద 1763 లో హిందూ సన్యాసుల తిరుగుబాటు జరిగింది. దీనికి ఓ నేపథ్యం వుంది. 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో బెంగాల్ నవాబు సిరాజుద్దుల్లా రాజ్యాన్ని ఈస్ట్ ఇండియా కంపెనీ ఓడించింది. ఆ తర్వాత భూమిశిస్తును అసాధారణ స్థాయిలో పెంచింది. స్వదేశీ జమీందారుల పై భారం పెంచింది. ఫలితంగా వ్యవసాయం తీవ్రంగా దివాళా తీసింది. దానికి ప్రకృతి క్షామం తోడైంది. బెంగాల్ పరగణాల్లో తీవ్ర దుర్భిక్షం తాండవించింది. ఫలితంగా 1763 హిందూ సన్యాసులు వేలమంది దొరికిన సాంప్రదాయ ఆయుధాలతో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన పై తిరుగుబాటు చేశారు. ఆ చరిత్రను వక్రీకరించి ముస్లింల పై హిందువుల తిరుగుబాటుగా చిత్రించి చరిత్ర వక్రీకరణకి బంకిం చంద్ర బీజం వేశాడు. తద్వారా బంకిం హిందూ జాతీయ వాదానికి తొలి పితామహునిగా కూడా చరిత్రలో పేరొందాడు.

తర్వాత వివేకానందుడు రంగ ప్రవేశం చేశాడు. అమెరికాలో సర్వమత సమ్మేళన పర్యటన కీలక మలుపు. పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు పురుడు పోసుకునే రోజుల్లో వేద ధర్మాలు, మను ధర్మ సంస్కృతి బలహీనపడుతోంది. పాత సీసా పగిలిపోయే పరిస్థితిని గ్రహించి తామే దాన్ని అవతల పారవేసి కొత్త సీసాలో పాత సారా పోసి భద్రపరచాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఆ స్థితిని వలస పాలకులు గుర్తించారు. ఆ కర్తవ్య సాధనకి వివేకానందుణ్ణి బ్రిటిష్ పాలకులు గుర్తించి ప్రోత్సహించారు. ఎదిగే కొత్త కాళ్లకు అతకని పాత చెప్పుల్ని కాళ్ళ సైజును బట్టి నరికే సరికొత్త వైఖరి చేపట్టాడు. చాందసత్వం హిందూ మత మనుగడకి ప్రమాదంగా గుర్తించి రాడికల్ మత సంస్కరణ ప్రక్రియని వివేకానందుడు చేపట్టాడు. ఉనికిలో వున్న హిందూ–ముస్లిం మతసామరస్య చరిత్రని కప్పిపెట్టి హిందూ జాతీ య వాదానికి బీజం నాటాడు. అంతరించే ప్రమాదం నుండి నూతన పరిస్థితికి అనుగుణంగా కొత్త రూపంలో హిందూ మత పరిరక్షణకి దిగాడు.

భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయంగా మితవాద సంస్థ! కానీ దాని ప్రధాన నాయకత్వం ప్రధానంగా ఆధునిక విద్యాధికులతో నిండింది. అది ప్రధానంగా పెట్టుబడిదారీ భావజాల ప్రభావితమైనది. మింటో మార్లే సంస్కరణల నేపథ్యంలో బెంగాల్ లో ముస్లిం లీగ్, పంజాబ్ లో హిందూ మహాసభ రాష్ట్ర శాఖలు ఏర్పడ్డాయి. భారత జాతీయ కాంగ్రెస్ చేపట్టిన ఆధునిక సాంఘిక భావజాలాన్ని మింగలేని హిందూ, ముస్లిం మత సనాతన శక్తులు మత సంస్థల నిర్మాణానికి దిగారు. మదన్ మోహన్ మాలవ్యా ఆధ్వర్యంలో 1915 లో అఖిల భారత హిందూ మహాసభను స్థాపించారు. దీనికి బ్రిటిష్ సర్కార్ అండ వుంది.

రష్యా సోషలిస్టు విప్లవం, జలియన్ వాలాబాగ్, ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, కార్మికోద్యమ నిర్మాణం ఉపఖండంలో నూతన సామాజిక భావజాలంగా వ్యాప్తి చెందే నేపథ్యమది. మత విద్వేష రాజనీతిని వ్యాప్తి చేసే అవసరాన్ని బ్రిటిష్ సర్కార్‌కి కల్పించింది. బ్రిటిష్ పాలకులకు ఒక హిందూ మత ప్రవక్త లేదా సిద్ధాంతిని సృష్టించుకునే ఆవశ్యకత పెరిగింది. ఆ విద్వేష మత సిద్ధాంతి లేదా ప్రవక్తగా సావర్కర్ కనిపించాడు.

సావర్కార్ అసాధారణ ప్రతిభావంతుడు. శాస్త్ర కోవిదుడు. అంతేకాక విప్లవకారునిగా నేపథ్యం వున్నవాడు. రచయిత. బహుభాషా పండితుడు. ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాట స్వర్ణోత్సవాలలో ఆయన రచించిన భారత స్వాతంత్ర్య పోరాటం (ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్) గ్రంథం ఆరోజుల్లో యూరప్ లో హాట్ కేక్ గా మారింది. ఆయన్ని బ్రిటిష్ సర్కార్ నిర్బంధించి ఇండియా తెచ్చి డబుల్ యావజ్జీవ శిక్ష విధించి అండమాన్ జైలుకు పంపింది. వారిలో లొంగిపోయి క్షమాభిక్ష కోరే లొంగుబాటుదార్లను అడ్డం పెట్టుకొని తిరిగి తిరుగుబాట్లు తలెత్తని స్థితికి వాడుకోవడం సాధారణంగా జరిగేది. సావర్కార్ ని ఆ మేరకే పరిమితం కాకుండా తన దీర్ఘకాలిక వ్యూహానికి వాడుకుంది. హిందుత్వ ఫిలాసఫీని సృష్టించి దాని ఆధారంగా ఆర్‌ఎస్‌ఎస్ సంస్థను స్థాపించే వ్యూహానికి పావును చేసింది.

డబుల్ యావజ్జీవ శిక్షలు అరుదైనది. క్షమాభిక్ష పెట్టి విడుదలకు నిర్ణయించాక చేపట్టిన విడుదల ప్రక్రియ అంతకంటే అరుదైనది. అండమాన్‌లో 11 ఏళ్ల కఠిన శిక్ష నుండి 'విముక్తి' ఒక ఎత్తు! తర్వాత కూడా మహారాష్ట్ర రత్నగిరి జైల్లో మరో మూడేళ్లు (1921 –1924) నిర్బంధించడం మరో ఎత్తు! తర్వాత మరో 13 ఏండ్లు గృహ నిర్బంధంలో ఉంచడం వేరొక ఎత్తు! చరిత్రలో ఇదో కొత్త శిక్షా ప్రక్రియ!

మత విద్వేష సిద్ధాంత సృష్టికి ఆ లొంగుబాటు దారుణ్ణి వాడుకుంది. 'హిందుత్వం: హిందువు అంటే ఎవరు' గ్రంధాన్ని సావర్కార్ తో 1923 లో రాయించింది. ఆయన్ని విడుదల చేయకుండానే తాను రచించిన గ్రంధాన్ని ముద్రింపజేసి మహారాష్ట్ర బ్రాహ్మణ పండితులతో పాటు ఉత్తరాది సనాతన హిందువుల్లో బ్రిటిష్ ప్రభుత్వం విస్తృతంగా పంపిణీ చేయించింది. ఆయన విడుదలయ్యాక ఈ రచనలు చేస్తాడో లేడో అనే సందేహం బ్రిటిష్ ప్రభుత్వాన్ని వెంటాడింది. జైలోనే ఉంచి మతతత్వ ఫిలాసఫీని సృష్టింపజేసిన బ్రిటిష్ సర్కార్ కుట్రను అర్థం చేసుకోవాలి.

ఓ దశలో బంకిం ని, మరో దశలో వివేకానందుణ్ణి, ఇంకో దశలో సావర్కర్ ని బ్రిటిష్ ప్రభుత్వం తన వ్యూహానికి అనుగుణంగా మార్చింది. ఆ హిందుత్వ భావజాలాన్ని ఆధారం చేసుకొని 27–9–1925 విజయదశమి రోజు నాగపూర్ లో 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' (ఆర్‌ఎస్‌ఎస్) స్థాపన చేయించింది.

కలకత్తాలో వైద్య విద్య చదివి సావర్కార్ గ్రంథం ద్వారా ప్రభావితమైన హెడ్గేవార్ ఆర్ ఎస్ ఎస్ మొదటి చీఫ్ గా ఎన్నిక అయ్యాడు.

సావర్కర్ చే స్ఫూర్తి పొందిన ముంజి 1927 లో హిందూ మహాసభ అధ్యక్షుడు అయ్యాడు.ఆర్‌ఎస్‌ఎస్, హిందూ మహాసభలకు హెడ్గేవార్, ముంజి 1927 నుండి జంట నాయకత్వం బ్రిటిష్ ఎజెండాకు బలం చేకూర్చింది. రౌండ్ టేబుల్ సభకు హిందూ మహాసభ తరపున లండన్ వెళ్లిన ముంజీ ఇటలీ వెళ్లాడు. 1931931 తేదీన ముస్సోలినిని కలిశాడు. మిలిటరీ శిక్షణ కేంద్రాన్ని సందర్శించాడు. భారత్ వచ్చాక మార్గదర్శకంగా తీసుకోవడం గమనార్హం. (ఇంకావుంది)

# కార్మిక 'కోడ్స్'తో కొత్త సవాళ్లు

భారతదేశం 2025, నవంబర్ 21న చారిత్రక కార్మిక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. 29 పాత చట్టాలను రద్దు చేస్తూ, నాలుగు కొత్త కార్మిక కోడ్లను అమలులోకి తీసుకురావడం ద్వారా 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఆధునిక వ్యవస్థను రూపొందించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విప్లవాత్మక మార్పులు సవాళ్లు, గందరగోళాలను కూడా వెంట తెచ్చాయి. ఈ కొత్త వ్యవస్థ నిజంగా 500 మిలియన్ల మంది కార్మికులకు మేలు చేస్తుందా, లేక కేవలం పరిశ్రమల ప్రయోజనాలకే ఉపయోగపడుతుందా అనే విషయంలో తీవ్రమైన అనుమానాలు నెలకొన్నాయి.

వేతనాల కోడ్ (2019) ప్రకారం, జీతంలో 50%కన్నా తక్కువ ఉండకుండా భత్యాలు ఉండాలని కొత్త నిబంధన తీసుకొచ్చారు. దీని ముఖ్య ఉద్దేశం గ్రాట్యుటీ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా లబ్ధి మొత్తం వేతనంపై లెక్కించడానికి. అయితే, 50% నిబంధన వల్ల కంపెనీలు బేసిక్ సాలరీని పెంచి, భత్యాలను తగ్గించాల్సి వస్తుంది. దీనివల్ల ప్రైవేట్ ఉద్యోగుల చేతికి వచ్చే జీతం (టేక్‌హోమ్ సాలరీ) తగ్గుతుంది. ఈ మార్పు భారమవుతుందని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కార్మికులు మరియు యజమానుల ప్రయోజనాలు సమతుల్యం అయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వాలు రూల్స్ ఆఫ్ ఎగ్జిక్యూషన్‌లో మరింత స్పష్టత ఇవ్వడం తక్షణ పరిష్కారం.

సామాజిక భద్రతా కోడ్ (2020) లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు సామాజిక భద్రతా వలయం అందించడం చారిత్రక నిర్ణయం. అయి తే, ఈ భద్రతా నిధి (Fund)ని ఎలా నిర్వహించాలి, ప్లాట్‌ఫారమ్ అగ్రిగేటర్ల నుంచి తప్పనిసరి విరాళాలను ఎలా సేకరించాలి అనే దానిపై స్పష్టమైన కార్యాచరణ విధానం కొరవడింది. కోట్లాదిమంది అసంఘటిత గిగ్ కార్మికులకు భద్రత అందించడానికి అవసరమైన డిజిటల్ పోర్టల్ నిర్వహణ, నిధుల సేకరణ పద్ధతిపై ఆచరణలో సమస్యలు ఎదురవుతున్నాయి. నిధుల దుర్వినియోగాన్ని అరికట్టే పటిష్ట యంత్రాంగం అవసరం.

కార్మిక చట్టాలు ఏకకాల జాబితాలో ఉన్నాయి కాబట్టి, కేంద్ర చట్టాలను అమలు చేయడానికి రాష్ట్రాలు కూడా తమ సొంత నిబంధనలను (Rules) రూపొందించుకోవాలి. ఈ నిబంధనల రూపకల్పనలో పలు రాష్ట్రాలు జాప్యం చేస్తుండడంతో, కొత్త చట్టాల పూర్తి ప్రయోజనాలు దేశవ్యాప్తంగా కార్మికులకు అందడంలో ఆలస్యం జరుగుతోంది. కొన్ని రాష్ట్రాలు నిబంధనలను రూపొందించగా, మరికొన్ని జాప్యం చేయడం వల్ల దేశవ్యాప్తంగా కార్మికులకు, పరిశ్రమలకు ఏకరీతి విధానం లభించడం లేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో సమన్వయం చేసుకొని, త్వరితగతిన నిబంధనలను విడుదల చేసేలా ఒక టైమ్‌లైన్‌నిర్దేశించాలి.

**తెలంగాణ చట్టాల ఏకీకరణ!**
**పారిశ్రామిక వేగం...కార్మిక భద్రత**


కేంద్రం కొత్త కోడ్లను అమలు చేయడంలో జాప్యం జరుగుతుండగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తమ పరిధిలో ఇప్పటికే పాలనా సంస్కరణలు, పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన కీలక చట్టాలను అమలు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక మరియు ఆర్థిక విధానాలకు సంబంధించి, తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్ చట్టం, 2014 అమలులో ఉంది. ఈ చట్టం రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత వేగవంతమైన అనుమతులు అందించి, పెట్టుబడులను ఆకర్షించింది. అయితే, కేంద్రం తెచ్చిన కొత్త కార్మిక కోడ్ల ప్రభావం TSiPASS కింద నమోదైన పరిశ్రమలపై కూడా పడుతుంది. ముఖ్యంగా, సామాజిక భద్రతా కోడ్ కింద గిగ్ వర్కర్లకు నిధులు సేకరించడం వంటి వాటిపై రాష్ట్రం త్వరగా స్పష్టమైన రూల్స్‌ను రూపొందించాల్సిన అవసరం ఉంది.

స్థానిక పాలనలో పారదర్శకత కోసం తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018 మరియు తెలంగాణ పురపాలక చట్టం, 2019 వంటి చట్టాలను పటిష్టంగా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర కార్మిక చట్టాల అమలులో కూడా వేగం చూపితే, తెలంగాణ కార్మికులు లబ్ధి పొందవచ్చు. భూ రికార్డుల ప్రక్షాళన కోసం అమలులో ఉన్న ధరణి పోర్టల్ తరహాలో, కేంద్ర కార్మిక చట్టాల అమలుకు రాష్ట్రస్థాయిలో పటిష్టమైన డిజిటల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ (2020) వంటి చట్టాల ద్వారా భద్రత, మహిళలకు నైట్ షిఫ్టుల్లో రక్షణ వంటి సానుకూల అంశాలు ఉన్నప్పటికీ, ఈ సంస్కరణలు అమలులోకి వచ్చిన తర్వాత నూతన భారత కార్మికుడికి పూర్తి స్థాయిలో భద్రత దక్కుతుందా అనే విషయంలో స్పష్టత లేదు.

ఈ చట్టాలు ఉత్పాదకత, పెట్టుబడులను పెంచే శక్తిని కలిగి ఉన్నాయని చెబుతున్నా, ఆ పెట్టుబడుల నుంచి వచ్చే లాభాలు కార్మికుడికి జీతభత్యాల రూపంలో దక్కుతాయా? తెలంగాణలో TSiPASS ద్వారా వేగవంతమైన పారిశ్రామిక వృద్ధి కనిపిస్తున్నా, కేంద్రం తెచ్చిన ఈ కొత్త కోడ్లు ఆ వృద్ధిని కార్మికుల వైపు మళ్లిస్తాయా అనే సందేహం మిగిలింది. ఈ సంస్కరణల పూర్తి ప్రయోజనాలు కార్మికులకు అందాలంటే, పైన పేర్కొన్న అస్పష్టత, నిర్వహణ సవాళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పరిష్కరించుకోవాలి.

# యాంత్రిక జీవితాలు


సుంకవల్లి సత్తిరాజు
9704903463

'గిరికి తరువు భారమా...' అంటూ సాగే పాత సినిమా పాటలో ఎంతో అర్థం మిళితమై ఉన్నది. ఈ పాట సంగతి ఎలా ఉన్నా ఈ సమస్త సృష్టిలో అత్యంత మేథస్సు గల మనిషి మాత్రం సాటి మనిషిని భారంగా భావిస్తున్నాడు. ఆత్మీయతలు అంతరించిపోతున్నాయి. మనిషిని మనిషి భారంగా భావించే సంబంధాలు మానవ సంబంధాలు కావు. అవి స్వార్ధంతో ముడివేసుకున్న కృత్రిమ బంధాలు. కడుపులో కత్తులు దాచుకుని, నోటితో మాట్లాడుతూ, నొసటితో వెక్కిరించే సంబంధాలు అత్యంత ప్రమాదకరం. ఈ భూప్రపంచంలో అత్యంత తెలివి తేటలు గల జీవరాశుల్లో మానవులది అగ్రస్థానం.

జీవరాశులన్నీ తమ బ్రతుకు దెరువుకోసం నిరంతరం పోరాటం చేస్తున్నాయి. కాని మనిషి మాత్రం పొట్టనిండినా, అజీర్తితో బాధపడుతూ తరతరాలకు తరగని సంపద కోసం తపించి పోతున్నాడు. ఈ క్రమంలోనే అన్ని విలువలను విసర్జించి, విశాలమైన భవంతుల్లో ఇరుకైన మనసు గదు ల్లో, గిరిగీసుకుని బతికేస్తున్నాడు. మనిషి సృష్టించిన కరెన్సీకి మనిషే బానిసై మస్తిష్కాన్ని దురాలోచనలతో నింపుకుని, మనసులో కల్మషం పెట్టుకుని, మనశ్శాంతి లేకుండా జీవించేస్తున్నాడు.

మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అన్న నానుడి నిత్య సత్యంలా మారింది. డబ్బులేకపోతే డుబ్బుకైనా కొరగాడన్న మన పెద్దల మాటలు అక్షరసత్యాలై నేటి సమాజాన్ని వెక్కిరిస్తున్నాయి. మానవ సంబంధాలు అడుగంటాయిఅప్యాయతలు కరువయ్యాయి. చుట్టరికాలు వివాహాది శుభకార్యాలకో, చావు కబుర్లకో పరిమితమయ్యాయి. మిత్రుల మధ్య పలకరింపులు చరవాణికే అంకితమయ్యాయి. యాంత్రిక జీవనం మనుషుల మధ్య దూరాన్ని పెంచేస్తే, కరెన్సీ సంపాదనలో పడిన జనం సంబంధ బాంధవ్యాలకే తిలోదకాలిచ్చేస్తున్నారు. నిజజీవితం లో నిజంగా హృదయాన్ని స్పృశించే ప్రవర్తన అగుపించడం లేదు. నయనానందకరంగా సాగవలసిన జీవితాల్లో సహజత్వం తగ్గిపోయి నటన పాలు ఎక్కువైంది. తమ పిల్లలు గొప్పవారు కావాలని స్వాప్నిక లోకంలో విహరించే తల్లిదండ్రులు బాల్యదశలోనే వారిని చదువుల పేరుతో బంధాలకు దూరం చేసి దూరతీరాలకు తరలించేస్తున్నారు. తాము కష్టపడుతూ తమ బిడ్డలు ప్రయోజకులవ్వాలనే ఏకసూత్ర ప్రణాళికతో వారిని కార్పోరేట్ విద్యాలయాలకు పంపించి, బాల్యంలోని మధుర క్షణాలను వారికి కాకుండా చేస్తున్నారు. బాల్యం బట్టీ చదువులతో, యవ్వనం పోటీ పరీక్షల ప్రహసనంతో , ఉద్యోగాల వేటతో పరిసమాప్త మౌతున్నది.

ఉద్యోగాలొచ్చాక పెళ్ళిళ్ళు ... పిల్లలు... సంసార బాధ్యతలు నేటి తరాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తినీతినకుండా వేళాపాళా లేని ఉద్యోగాల ఒత్తిడిలో పడి యంత్రాల్లా తయారౌతున్నారు నేటి యువతీ యువకులు. మానసిక వికాసమే మిథ్యగా జీవితమే బరువుగా గడిసిపోతున్నది. ఇక మానవ సంబంధాలపై దృష్టి కేంద్రీకరించే వెసులుబాటు ఎక్కడ దొరుకుతుంది? బంధాలు, బంధుత్వాలు చరవాణిలో పలకరింపులకే పరిమితమైనాయి. బంధుత్వాల సంగతి సరేసరి. కాసుల కక్కుర్తితో విదేశాల కేగే తమ బిడ్డలను చూసి నలుగురిలో గొప్పలు చెప్పుకునే తల్లిదండ్రులు తామిక్కడ నలిగిపోతూ వార్ధక్యంలో కృంగిపోతూ ఆలనా పాలనా చూసే దిక్కే కరువై, బ్రతుకే బరువై వృద్ధాశ్రమాల్లో చేరి, అందరూ ఉన్న అనాథల్లా కాలం గడపడం బ్రతుకు చిత్రంలో కానవస్తున్న బాధాతప్త హృదయాల చేదు అనుభవాల ముఖచిత్రం. వెన్నెల్లో పరుండి చందమామను చూపిస్తూ, గోరుముద్దలను తినిపిస్తూ బామ్మ, తాతయ్యలు చెప్పే కథలన్నీ నేటి యాంత్రిక జీవన మాయాజాలంలో మటుమాయమయ్యాయి. విలువలు నేర్పే విద్యలు విద్యారంగపు బేహారుల కబంధహస్తాల్లో నలిగి చిక్కిశల్యమయ్యాయి. ఆధునిక నాగరికత వెర్రితలలు వేసి, వేయినాగుల విషసర్పంలా నేటి యువత జీవనాన్ని కాటేస్తున్నది. మందు విందు లాంటి అనాగరికపు విహారాల్లో ఊగుతూ, మాదకద్రవ్యాల మత్తులో పడి నిజమైన నాగరికతను విధ్వం సం చేస్తూ పాశ్చాత్య నాగరికత మోజులో పడి సమాజాన్ని అధోగతి వైపు పయనింపచేస్తున్న వర్తమాన పోకడలు జుగుప్సాకరంగా ఉన్నాయి. నేటి యువత 'తాను మునిగిందే గంగతనొలచిందే రంభ' అనే మూర్ఖ భావజాలంలో పడి యుక్తాయుక్త విచక్షణ మరచి అధోగతి వైపు పయనిస్తున్నది.

మానవ సంబంధాలు సక్రమంగా సాగాలంటే విలువలతో కూడిన పాతకాలపు విద్యను నేటి ఆధునిక విద్యావ్యవస్థకు జోడించాలి. బాల్యదశలోనే పిల్లలను చదువుల పేరుతో దూరప్రాంతాలకు తరలించి పిల్లలను కుటుంబ వ్యవస్థకు దూరం చేసే ధోరణి మానవ సంబంధాలకు పెనువిఘాతం కలిగిస్తున్నది. ఈ ధోరణి విడనాడాలి. వినయాన్ని, వివేకాన్ని విజ్ఞానంతో రంగరించిన విద్యలు రూపుదిద్దుకోవాలి. మానవీయవిలువలను నేర్పించాలి. గర్వాంధకారులుగా, సంస్కారహీనులుగా, అసూయాపరులుగా తయారవుతూ మానవ సంబంధాలతో నిమిత్తం లేకుండా తమదైన స్వాప్నిక జగత్తులో విహరిస్తున్న యువతలో మార్పు తీసుకురావాలి.

పెద్దలను గౌరవించడంతల్లిదండ్రులను దైవంతో సమానంగా చూసే వ్యవస్థకు అంకురార్పణ జరగాలి.ఆనాడే సమాజంలోని వేళ్ళూనుకుపోయిన సకల దుర్నీతి నశిస్తుంది.మానవతా పరిమళం వెల్లివిరుస్తుంది. మానవ సంబంధాలు మెరుగు పడతాయి. మానవ హృదిలో మానవీయ కోణం ఆవిష్కరించబడే ఆ సుందర స్వప్నం సాకారమయ్యే సుమధుర క్షణాలకై ఎదురు చూద్దాం. భావి భారతం మానసిక వికాసంతో ఎదగాలి. యువభారతం విద్యాగంధంతో వికసించాలి.

## పౌరునికి సమాజంలో గౌరవాన్ని పెంచింది రాజ్యాంగమే



**ప్రజాపక్షం/వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించిందని జనవరి 26,1950లో అమల్లోకి వచ్చిందని 2015సంవత్సరంలో విజిట్ నోటిఫికేషన్ ద్వారా కేంద్రప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని అప్పుడే ప్రతి పౌరునికి రాజ్యాంగంపై పూర్తి అవగాహన పెరిగి దేశ శేయస్సు, సమసమాజ నిర్మాణంకోసం కృషి చేస్తారని వారన్నారు.

## నిరంతరం కాలనీల అభివృద్ధి కార్యక్రమాలు



**ప్రజాపక్షం/దమ్మాయిగూడ:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మి నగర్ కాలనీలో గత 15 రోజులుగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను సిబ్బంది సమర్ధవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీలోని ప్రతి వీధిని చెత్తచెదారం లేకుండా శుభ్రం చేశారు. రెండు ట్రాన్స్‌ఫార్మర్లకు అవసరమైన ఫినిషింగ్ పనులతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని అన్నారు. లక్ష్మి నగర్‌లో నిర్మించిన ప్రవేశ ద్వారం ను కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలసి కమిషనర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత : ఎర్ర యాకన్న

**ప్రజాపక్షం/కూకట్‌పల్లి :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న అధ్యక్షత వహించారు. రాజ్యాంగ నిర్మాత, భారత మహారత్నుడు, భారత ప్రజాస్వామ్యానికి శిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనందరికి సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, న్యాయం అనే ప్రాథమిక హక్కులను ప్రసాదించిన గొప్ప పత్రం. భారత గణతంత్రాన్ని ప్రపంచంలో అత్యుత్తమ ప్రజాస్వామ్యంగా నిలబెట్టడానికి రాజ్యాంగం బలమైన పునాది అని తెలిపారు. ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే యువత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని, సమాజంలో ఉన్న వివక్ష, అసమానతలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులవ్వాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, నిజాయితీతో ప్రజలకు వాస్తవాలు తెలియజేయడం పత్రిక ధర్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కోశాధికారి నగేష్, సాంస్కృతిక శాఖ కార్యదర్శి రంజిత్ ముదిరాజ్, జాయింట్ సెక్రటరీ అంజిబాబు, సుజాత, సభ్యులు బబ్బికాంత్, అనిల్ కిషోర్, శివ కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే మర్రి

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఆధునిక సౌకర్యాలతో కూడిన దుండిగల్‌లోని అరుంధతి ఆస్పత్రిలో పేద ప్రజానీకానికి అందిస్తున్న ఉచిత వైద్య సేవలను మరింతగా వినియోగించుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి కోరారు. బుధవారం ఆస్పత్రిలో అందిస్తున్న ఉచిత వైద్య సేవల తీరును కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, సబితా అనిల్ కిషోర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్‌తో కల్సి పరిశీలించిన ఆయన వైద్యులు, సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ శ్రేణులు బద్దం పరశురాం రెడ్డి, జెఎసి వెంకన్న, రావుల అంజయ్య, జికె హన్మంతరావు, తోట నరేందర్ రెడ్డి, రాముయాదవ్, తదితరులు ఆస్పత్రిని సందర్శించిన వారిలో ఉన్నారు.



## రౌడీ షీటర్లతో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన

**ప్రజాపక్షం/చర్లపల్లి:** రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని కుషాయిగూడ ఎసిపి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం కుషాయిగూడ పోలీస్ ఆధ్వర్యంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 సత్ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్లు పోలీసులు నిర్దేశించిన షీ షర్టులు, క్యాపులు ధరించి ట్రాఫిక్ నియంత్రణకు సహకరించారు. ఈ కార్యక్రమంలో సిఐ భాస్కర్‌రెడ్డి, ట్రాఫిక్ సిఐ రుధ్వీర్‌కుమార్, ఎస్‌ఐలు సుధాకర్‌రెడ్డి, మధు, సతీష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

### నవజ్యోతి హైస్కూల్ రీ యూనియన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఐడిపిఎల్, వైఎంఎస్ కాలనీలోని నవజ్యోతి హైస్కూల్ 40సంవత్సరాల రీ యూనియన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఎంతోమంది ఉత్తములను తయారు చేసిందని కొనియాడారు. భావితరాల భవిష్యత్తు నాలుగు గోడల మధ్య భద్రపరిచి ఉందని, విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఓ రమేష్, ఎంఇఓ జెమిని, సిఐ గడ్డం మల్లేశ్, డైరెక్టర్ ఇందిరా, కార్పొరేటర్ మొహమ్మద్ రఫీ, అరువ శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

### వార్డు పర్యటనలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు పట్టణంలో పారిశుద్ధ్యంపై తాండూరు మున్సిపల్ కమీషనర్ యాదగిరి స్పెషల్ ఫోకస్ పెట్టామన్నారు. వార్డు పర్యటనలో భాగంగా బుధవారం పాత తాండూరులో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బసవన్న కట్ట వద్ద కూరగాయల వ్యాపారులు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తుండంతో కమీషనర్ చెత్తను ఒక చెత్త బుట్టలో వేయాలని సూచించారు. ఆయన వెంట ఎఇ ఉదయ్‌కుమార్, శానిటరి ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఉమేష్‌కుమార్, టౌన్‌ప్లానింగ్ అధికారి,ఎన్విరాల్ మెంట్ ఇంజనీర్ ప్రవీణ్‌గౌడ్, జవాన్లు, తదితరులు ఉన్నారు.

### ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా

# కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ :** కేంద్ర కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా వామపక్ష కార్మిక సంఘాల ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9గంటలకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భావపక్ష కార్మిక సంఘాల నాయకులు ఉమా మహేష్, కీలుకాని లక్ష్మణ్, అనురాధ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను, హక్కులను భరించేందుకు దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఎన్నో పోరాట ఫలితంగా సంభవించిన చట్టాలను లేకుండా చేస్తున్నారని విమర్శించారు.

అందులో భాగంగానే 29కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌గా కేంద్రం తీసుకొచ్చిందని తెలిపారు. క్యాజువల్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, నియామకాలపై నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 65లక్షల పోస్టులను భర్తీ చేయాలని పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని రిజర్వేషన్లను కాపాడుటానికి ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎఐటి యుసి జిల్లా అధ్యక్షులు స్వామి, జిల్లా కార్యదర్శి వి.శ్రీనివాస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, ఐఎఫ్‌టియు జిల్లా నాయకురాలు పద్మ, అంజయ్య, కనకయ్య, నరసింహారెడ్డి, మల్లయ్య, కరుణాకర్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం అందించిన విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలి



### రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు




**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** భారత రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో రాజ్యాంగంలోని ప్రవేశికను చదివి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆమోదించిన సందర్భంగా ప్రతి ఏటా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి నరసింహారెడ్డి, డిసిపి అడ్మిన్ ఇందిర, అదనపు డిసిపి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు. **జిల్లా కలెక్టరేట్‌లో...** వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభాతృత్వాన్ని పెంపొందిస్తూ రూపొందిన భారత రాజ్యాంగ విలువలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంద ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్డీఓ హరిప్రియలు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో ప్రతి జ్ఞ చేయించారు. నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన మరో కార్యక్రమంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని నేరేడ్‌మెట్ ఇనస్పెక్టర్ సందీప్‌కుమార్ అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో రాజ్యాంగ ప్రస్తావిక పఠనం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం విలువలు, సూత్రాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని తెలిపారు. మల్లికార్జుననగర్‌లో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిర్వహించిన మరో కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, బైరు అనిల్, నర్సింగరావు, సిద్దిరాములు, నరహరిరావు, తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి చింతలబస్తిలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో మల్కాజిగిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన రామ ఉపేందర్, సంధి గారి నర్సింగరావు, మనోహర్, సుంకరి శ్రీనివాస్, రామకృష్ణ, గోపి, శేఖర్, రాజు గౌడ్, రమేష్, ఇస్మాయిల్, శివకుమార్, రామరాజు, నరేష్, తదితరులు పాల్గొని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేరేడ్‌మెట్‌లోని బిఆర్ అంబేద్కర్ భవన్‌లో జరిగిన మరో కార్యక్రమంలో ఎస్‌సి ఆర్‌పి సొసైటీ ఆధ్వర్యంలో పిఎస్ శ్రీనివాస్, గణేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు... చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు



**ప్రజాపక్షం/దుండిగల్ :** దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గాగిల్లాపూర్‌లో రోడ్డుపై అక్రమ కమర్షియల్ షెటర్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. షటర్ల నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేకుండా దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపల్ కార్యాలయం టౌన్ ప్లానింగ్ విభాగం నుండి అనుమతులు తీసుకొని నిర్మించాల్సి ఉండగా మున్సిపల్‌లో పని చేసే సిబ్బంది అండదండతో అనుమతులు లేకుండానే పనులు సాగిస్తున్నారు. మున్సిపల్ ప్రాంతంలో సామాన్య ప్రజలు నిర్మాణాలు చేపడితే కూల్చివేత లు చేపట్టే అధికారులు వివాదంలో ఉన్న ఈ నిర్మాణాలు కనబడడం లేదా అని స్థానిక గ్రామస్తులు వాపోతున్నారు. మున్సిపల్ ఆదాయానికి గండిపడుతున్న అవేమీ పట్టనట్టు టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని గాగిలాపూర్‌లో సర్వే నంబర్ 235 లోని ఓ స్థలం కోర్టు పరిధిలో ఉండడం, ఇరువర్గాలు ఈ స్థలం మాదంటే మాదంటూ గొడవలు పడి ఆత్మహత్యాయత్నాలు, కొట్టుకోవటాలు జరిగాయి. అదే స్థలంపై పలు కేసులు కూడా నమోదయ్యాయి. ఈ స్థలంపై కోర్టులో 89/2023, 69/2024, 74/ 2024, ఓఎస్ 324/2024, డబ్ల్యూ పి నెంబర్ 28044/ 2024, 14557/ 2024, 28044/2024 ఇలా మొత్తం దాదాపు 11కేసులు నడుస్తున్నాయి. ఇరు వర్గాలు తీర్పు వచ్చే వరకు వేచి చూడా ల్సి ఉండగా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అదే స్థలంలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి అని బాధితులు వాపోయారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## దివ్యాంగుల సంక్షేమానికి పలు పథకాలు

### అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఆర్‌కె పురం ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన అంగ వైకల్యం కల్గిన దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగవైకల్యం అనేది శారీరక లోపమే కానీ మానవ లోపం కాదని, ఆత్మస్థైర్యం, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. మహిళా శిశు,



దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ అధికారిణి శారద మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామన్నారు. జిల్లా సిడిపిఒలు, జిల్లా దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులు, జిల్లా ఎన్‌జిఒ సభ్యులు, హెలెన్ కెల్లర్ ప్రెసిడెంట్ ఉమర్దాన్, శారద ఎంఆర్ స్కూల్ ప్రెసిడెంట్ మధుసూధన్‌రెడ్డి, లక్ష్యసాధన స్కూల్ ప్రసిడెంట్ శ్యాంసుందర్, చైల్డ్ గైడెన్స్ ఎంఆర్ స్కూల్ ప్రెసిడెంట్ రజని, స్వయంకృషి ఎంఆర్ స్కూల్ ప్రెసిడెంట్ మంజుల కళ్యాణి, 20 ఎన్‌జిఒలు, డిడబ్ల్యు కార్యాలయ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిరుపతిరెడ్డిని కలిసిన ధారాసింగ్



**ప్రజాపక్షం/తాండూరు:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు, కొడంగల్ ఇంచార్జీ తిరుపతి రెడ్డిని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారాసింగ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన ధారాసింగ్ జాదవ్ బుధవారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో కలసి సిఎం సోదరుడు తిరుపతి రెడ్డిని కలుసుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డికి ధారాసింగ్ నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. తనను డిసిసి అధ్యక్షులుగా నియమించడం పట్ల తిరుపతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.




## సమన్వయంతో ఎన్నికలు నిర్వహించాలి

### కలెక్టర్ ప్రతీక్‌జైన్

**ప్రజాపక్షం/వికారాబాద్ :** జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పంచాయతీ ఎన్నికలను సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన అదేశించారు. జిల్లాలో మొదటి విడుతలో తాండూర్,బ షీరాబాద్, యాలాల్, పెద్దేముల్, కొడంగల్ దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, దుద్యాల్ మండాలలోని, 262 సర్పంచు ,2198 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 2వ విడుతలో వికారాబాద్ .ధారూర్ మర్పల్లి, కోట్‌పల్లి, బంట్వారం, నవాబ్‌పేట్ మండలాలోని 175సర్పంచు ,1520 వార్డు సభ్యుల స్థానాకు 3వ విడుతలో పరిగి , పూడుర్ , కుల్కచర్ల , చౌడపూర్ , దోమ , మండలలోని 157 సర్పంచు ,1340 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట ఎన్నికల సంఘం అదేశాల ప్రకారం ఫ్లయింగ్ ,స్టాటిస్టిక్ వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎంసిఎంసి, మీడియా సెల్ కంట్రోల్ రేమ్ ఏర్పాటుచేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సుధీర్, హర్స్ చౌదరి, ఎస్‌పి స్నేహమెహ్రా, అదనపు ఎస్‌పి రాముల్‌నాయక్, ఆర్‌డిఓ వాసుచంద్ర, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాలబాలికల సబ్ జూనియర్ కబడ్డీ క్రీడాకారుల జట్లు ఎంపిక




**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాల బాలికల సబ్ జూనియర్ కబడ్డీ ఎంపిక పోటీలు జరిగాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమిలో జరిగిన ఈ పోటీల్లో మొత్తం 28మంది క్రీడాకారుల్లో 14 మంది బాలురు, 14 మంది బాలికలు స్థానాన్ని దక్కించుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన బాలబాలికల జట్లు నవంబర్ 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు హర్యానాలో జరిగే సబ్ జూనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అధ్యక్షుడు కాసాని వీరేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎంపికైన జట్లకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో భారత కబడ్డీ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, సెలక్షన్ కమిటీ సభ్యులు కురుమూర్తి, ప్రశాంత్, సుధాకర్ రావు, తిరుపతి రెడ్డి, కోచ్‌లు ఘట్టయ్య, నిరీక్షణ్ రెడ్డి, మేనేజర్‌లు పాల్గొని కబడ్డీ క్రీడాకారులను అభినందించారు.

**ఎంపికైన రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారులు :** వరుణ్ సూర్యాపేట, రాఘవేంద్ర హైదరాబాద్, కిరణ్, హైదరాబాద్, గౌతమ్ మహబూబ్ నగర్, దివాకర్ హైదరాబాద్, రాకేష్ మేడ్చల్, సునీల్ మేడ్చల్, సేషు ములుగు, శ్రీకాంత్ నారాయణ పేట్, మహ్మద్ అఫ్రోజ్ హన్మకొండ, రమేశ్ వికారాబాద్, విష్ణువర్ధన్ కరీంనగర్, పవిత్ సంగారెడ్డి, కార్తిక్ జనగాం, ఎంపికైన బాలికలు: నందిని నాగర్ కర్నూల్, అఫ్షా నల్గొండ, హరిప్రియా అదిలాబాద్, సింధు జనగాం, సాయి అభిగ్న నల్గొండ, బండాల హనీ ఖమ్మం, మేఘనా రంగారెడ్డి, స్నేహప్రియా భద్రాద్రి కొత్తగూడెం, సాన్విరెడ్డి రంగారెడ్డి, అంజు శ్రీ ఖమ్మం, సంజన శ్రీ వరంగల్, గౌతమి నిజామాబాద్, కీర్తన కరీంనగర్, తదితరులు ఎంపికయ్యారు.

## స్థానిక పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

### మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్

**ప్రజాపక్షం/మర్పల్లి:** స్థానిక పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని కాంగ్రెస్‌పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సురేష్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రావులపల్లి గ్రామ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కుదుగుంట ప్రభాకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. ఈనెల 14వ తేదీన జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక మెజారీటితో గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పాలనలో నియోజకవర్గం ప్రజలంత సంతోషంగా ఉన్నారని స్థానిక సంస్థలో గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో శేఖర్, యాదవ్,వెంకటేశం, దివాకర్, సురేష్, పాండునాయక్, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో మొదటి విడత పంచాయతీ సమరానికి సై

### నేటి నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం

**ప్రజాపక్షం/తాండూరు:** ఎట్టకేలకు ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్‌ను విడదల చేయడంతో గ్రామాలలో నాయకులు పంచాయతీ సమరానికి సై అంటున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించడానికి ఎన్నికల కమీషన్ షెడ్యూల్ ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా మొదటి విడతలో తాండూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలులో పంచాయతీ ఎన్నిక లు జరుగనున్నాయి. ఇందుకుగాను ఎన్నికల అధికారులు ఎన్ని ఏర్పాట్లును చేశారు. ఈ నెల 27 నుంచి 29వరకు మొదటి విడత జరగనున్న పంచాయతీలకు నామినేషన్ల స్వీకరణకు సిద్ధమయ్యారు. పంచాయతీల పాలకవర్గాల గడువు ముగిసి రెండు సంవత్సరాల కాలం తరువాత తిరిగి ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావడంతో గ్రామ పంచాయతీలలో రాజకీయ సందడి నెలకొంది. ఈసారి ముఖ్యంగా యువకులు పంచాయతి పోరులో తమ భవిష్యత్తును తేల్చుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఈ పాటికే గ్రామ పంచాయతీల, వార్డు మెంబర్ల రిజర్వేషన్లను ప్రకటించిన విషయం తెలిసిందే. తాండూరు నియోజవర్గంలోని తాండూరు, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ మండలలో 149 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు, 1228 వార్డు మెంబర్లకుగాను మొదటి వితలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు అధికారులు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేశారు. ఈ నెల 27నుండి 19వరకు నామినేషన్ల స్వీకరణ, 30న నామినేషన్ల పరిశీలన వచ్చేనెల 3న నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు అభ్యర్థుల తుది జాబితా ప్రకటన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 11న మొదటి విడత పోలింగ్ ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగుతుందని పేర్కొన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2గంటల తరువాత ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటిస్తారు. దీంతో గ్రామాలలో రాజకీయ వేడి ప్రారంభమైంది.

## ఎన్‌టిఆర్‌నగర్‌లో వైభవంగా అయ్యప్ప పడిపూజ

**ప్రజాపక్షం/ సరూర్‌నగర్ :** ప్రతి ఒక్కరూ అధ్యాత్మికతను అలవర్చుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆర్‌కెపురం డివిజన్ ఎన్‌టిఆర్‌నగర్‌లో శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయ డైరెక్టర్ రాజునాయక్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములు ఉపేందర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చందు, ప్రేమ్‌నాయక్, భాస్కర్‌నాయక్, సిరిసి, వెంకటేష్‌గౌడ్, రవినాయక్, నాన్‌నాయక్, పాండు, సంతోష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు విస్తీర్ణం చేయాలనీ వినతి

**ప్రజాపక్షం/తుర్కయంజాల్:** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ 12 వ వార్డ్ పరిధిలోని హత్తిగూడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నుండి ఆర్ఎన్ ఆర్ కాలనీ, రెడీయల్ రోడ్డు వరకు బిటి రోడ్డు విస్తరణకు గల నిధులు కేటాయించాలని, అంజనాద్రి, ఆర్ఎన్ఆర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి టెండర్లను పిలవాలని స్థానిక శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డిని కోరుతూ సిపిఐ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారీ, ముత్యాల యాదిరెడ్డి,మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, అజ్మీర్ హరిసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యత ప్రమాణాలతో సిసి రోడ్డు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** నాణ్యతా ప్రమాణాలతో సిసిరోడ్డు నిర్మాణం పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పటేల్ రోడ్డులో నూతనంగా వేస్తున్న సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అధికారులు విధిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజాధనం వృథా పొనివ్వకుండా ప్రణాళిక బద్ధంగా పనులు చేట్టడం జరుగుతుందని, ఇందుకు ప్రజలందరు సహాకరించాలని సూచించారు. ఇప్పటికే మున్సిపల్ పరిధిలోని అనేక వార్డుల్లో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సునీత, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, గిరిజన అదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్, నేతలు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, నీరటి వాసు, ఫసీద్దిన్, రాజమౌని, జగదీష్, మన్నె రవి ముదిరాజ్, ప్రవీణ్, నరేష్, కాంట్రాక్టర్ అఫ్జల్‌లు పాల్గొన్నారు.

## కాలనీ సంక్షేమ సంఘాలతోనే కాలనీలు అభివృద్ధికి నాంది : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఎల్‌బినగర్ :** కాలనీ సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధికి నాంది పలుకుతుందని ఎల్‌బి నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కాలనీ సంక్షేమ వాసులు ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీ సంక్షేమ సంఘాల సహాకారంతో కాలనీలు మరింతా అభివృద్ధి జరగుతాయని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఏన్నికైన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, సభ్యులు వేణు గోపాల్, విద్యా సాగర్, నూరుద్దీన్, వెంకట్‌రెడ్డి, కోటేశ్వరయ్య, చక్రధర్, వెంకటేష్ గౌడ్, మూర్తి, శ్రీనివాసులు, శేషారెడ్డి తదితరులు ఉన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం



**ప్రజాపక్షం/ సరూర్‌నగర్ :** ప్రజలకు ఆపద కాలంలో ఆపద్బాంధవుడిగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో సహాయపడుతుందని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మాజీ అధ్యక్షులు లోకసాని కొండల్‌రెడ్డి అన్నారు. సరూర్‌నగర్ డివిజన్‌లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి కొండల్‌రెడ్డి సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రులతో బాదపడుతూ చికిత్స పొందిన పలువురుకి మాజీ విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితాంద్రారెడ్డి మంజూరు చేయించి ఇచ్చిన చెక్కులను లబ్ధిదారులైన దొమ్మ రాజుకు రూ.60వేలు, ఎల్.బానుమతికి రూ.15వేలు, బుదిరెడ్డి అనూషకు రూ.18 వేలు, ఎడ్ల సుమంత్‌రెడ్డికి రూ.10వేలు, ముక్రం పటేల్ కు రూ.24వేలు, మొయినుద్దీన్‌కు రూ.18వేలు, శాంతమ్మకు రూ35వేలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌని శ్రీనివాస్‌గౌడ్, ప్రత్యూష్, రాగం సునీల్‌యాదవ్, ఆకుల అరుణ్‌కుమార్, ఫయాజ్‌అలీ, కిరణ్‌కుమార్, గుఫ్రాన్, సంప్రీత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కాంప్లెక్స్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** షాద్‌నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్‌లో 16వ అదనపు జిల్లా జడ్జి స్వాతిరెడ్డి కోర్టు సిబ్బందితో రాజ్యాంగ పీఠికను చదివించి వినిపించారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అదేశాల మేరకు కోర్టు ప్రాంగణంలో రెండు గంటల సమయంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 16వ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ ఎస్.స్వాతిరెడ్డి నేతృత్వంలో భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగం నిర్మించుకోవడానికి పౌరులందరికి సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావప్రకటన, విశ్వాసము, ధర్మము,ఆరాధనలలో స్వేచ్చను అంతస్తులోను, అవకాశములోను సమానత్వము చేకూర్చుటకు సత్య నిష్ఠాపూర్వకముగా తీర్మానించుకొని 26నవంబర్ 1949 మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనం రూపొందించుకొని ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము అని చదువుతూ కోర్టు సిబ్బందితో చదివించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవితోపాటు కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై దృష్టి పెట్టండి

### శంకర్ పల్లి ఎంపిడిఒ వెంకయ్య గౌడ్

**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** మండలంలోని 24 గ్రామపంచాయతీలలో డిసెంబర్ నెల 14న గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున ఆయా గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శంకర్ పల్లి ఎంపిడిఒ వెంకయ్య గౌడ్ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో మంచినీటి సదుపాయం, విద్యుత్,మరుగుదొడ్లు, తలుపులు కిటికీల మరమ్మత్తు పనులు చేయించాలని చెప్పారు.ఓటర్ లిస్ట్ పై చర్చించారు.ఎంసిసి తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఒ గిరిరాజు, ఎపిఒ నాగభూషణం,సూపరిండెంట్ గోపాలకృష్ణ ఇతర శాఖల అధికారులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి ఆర్‌డిఒ లు, ఎంపిడిఒలు,ఎంపిఒ లతో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు.నియమ,నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు,సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు,పోస్టర్లను,ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు,ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్,ఫర్నీచర్,విద్యుత్,లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు.

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ,ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై,నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జెడ్పీ సిఈఓ కృష్ణారెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి వి.సురేశ్ మోహన్,నోడల్ అధికారులు,ఆర్డీఓలు,ఎంపిడిఓలు,తదితరులు పాల్గొన్నారు.

## బిసిలను రాజకీయ సమాధి చేయాలనే కుట్ర

### యుద్ధభేరి సభ పోస్టర్ ఆవిష్కరణలో జాజుల శ్రీనివాస్‌గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను నిట్టానిలువున తగ్గించి బిసిలను రాజకీయ సమాధి చేయాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుట్రలు చేస్తున్నాయని బిసి జెఎసి చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. ఈ కుట్రల ఫలితంగానే 60శాతం ఉన్న బిసిలకు 17 శాతం రిజర్వేషన్లు ఇచ్చి, తీవ్రంగా అవమానించారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బిజెపి బిసిలకు తీరని అన్యాయం చేస్తూ, ద్రోహులుగా మారారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బిసిల పట్ల ఈ రెండు పార్టీల వ్యవహరిస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల 30న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద బిసిల రాజకీయ యుద్ధభేరి సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి జెఎసి వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, కో–చైర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్‌తో కలిసి యుద్ధభేరికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను జాజుల ఆవిష్కరించారు. అనంతరం జాజుల మీడియాతో మాట్లాడుతూ 2019 సర్పంచ్ ఎన్నికల్లో బిసిలకు ఇచ్చిన సీట్ల కంటే ఇప్పుడు జరిగే సర్పంచ్ ఎన్నికల్లో చాలా వరకు తగ్గించి, బిసిలను తడి గుడ్డతో గొంతుకోశారని దుయ్యబట్టారు. 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే 5,300 సర్పంచ్ స్థానాలు బిసిలకు దక్కేవని, 17శాతం బిసి రిజర్వేషన్ల అమలుతో కేవలం 2176 స్థానాలు మాత్రమే బిసిలకు దక్కుతుండటం తీవ్ర అన్యాయమన్నారు. బిసిల రిజర్వేషన్లను కొల్లగొట్టి రెడ్ల రాజ్యాన్ని గ్రామస్థాయి నుంచి తీసుకురావాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బిసి శ్రేణులు అన్యాయాన్ని జీర్ణించుకోలేక గాంధీభవన్‌ను ముట్టడించాయని, తర్వాత బిజెపి ఆఫీస్‌ను కూడా ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల షెడ్యూల్‌తో సంబంధం లేకుండా బిసి జెఎసి ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ వరకు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ సందర్భంగా బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్‌గా పెరిక సురేశ్‌ను నియమించారు. సమావేశంలో బిసి నేతలు విక్రమ్ గౌడ్, శ్యాంకుర్మ, శేఖర్ సగర, జాజుల లింగంగౌడ్, వేముల రామకృష్ణ, ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, తారకేశ్వరి, సమత తదితరులు పాల్గొన్నారు.

## పిస్తా హౌజ్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు



**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** శంకర్‌పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌజ్‌ను వివిధ నియోజకవర్గాలకు సంబంధించిన పలువురు ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా పాల్గొని బుధవారం ఘనంగా ప్రారంభించారు.బుధవారం శంకర్ పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్‌ను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిస్తా హౌస్ ఫౌండర్ ఎండి అబ్దుల్ మజీద్‌తో కలిసి ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతు రోజు రోజుకు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న శంకరపల్లి పట్టణంలో అంతర్జాతీయంగా పేరున్న సంస్థలు ముందుకు రావడం అభిందయమని అన్నారు. ఈ సందర్భంగా పిస్తా హౌస్ శంకర్ పల్లి బ్రాంచ్ ఏర్పాటు చేసిన క్రిష్ణ రెడ్డి, అభినవ్ రెడ్డి, నితీష్ రెడ్డి, రాకేష్ లకు అభినందనలు తెలిపారు. భారత దేశంతో పాటు ఇతర దేశాల్లో శాఖలు ఉన్న పిస్తాహౌస్ తమ నూతన బ్రాంచ్ శంకర్ పల్లిలో ఏర్పాటు చేయటం గొప్ప విషయం అన్నారు. పిస్తాహౌస్ హలీంకు ప్రపంచ స్థాయి గుర్తింపు ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, సోసైటీచైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యుజె, అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అస్థిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తున్న కాంగ్రెస్

### మాజీ మంత్రి సబితారెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** జిల్లాలోని విలువైన భూములు, జిల్లా ఆదాయం మీద కన్నేసిన కాంగ్రెస్ సర్కార్ జిల్లా అస్థిత్వాన్ని దెబ్బ తీయడానికి నడుం బిగించిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మండిపడ్డారు. బుధవారం రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్ష జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్షాదివస్ సన్నాహక సమావేశంలో సబితాఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని శివారు మున్సిపాలిటీలు,కార్పొరేషన్లను,మేడ్చల్ జిల్లా మొత్తాన్ని ఏకపక్షంగా జిహెచ్‌ఎంసిలో విలీనం చేయాలని క్యాబినెట్ నిర్ణయించడం ప్రజావ్యతిరేకత చర్య అని ఆమె తీవ్రంగా ధ్వజమెత్తారు.ఆర్థికంగా పరిపుష్టమైన రంగారెడ్డి జిల్లా ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న శివారు ప్రాంతాలకు ప్రభుత్వ నిర్ణయం ఆశనిపాతంలా మారిందన్నారు.ఈ నిర్ణయం వల్ల పేద,మధ్యతరగతి ప్రజలపై ఆర్థికంగా పెనుభారం పడుతుందన్నారు. ఇంటి పన్నులు, నల్లాబిల్లులు, ఇతర చార్జీలు అడ్డగోలుగా పెరుగుతాయని తెలిపారు. ఇంటి నిర్మాణం, నల్లా కనెక్షన్, వీధి దీపాలు, డ్రైనేజీలు ,రోడ్ల ప్రతి పనికి హైదరాబాద్ వైపు చూడవలసి వస్తుందని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా జిల్లా ప్రజలందరం ఏకమై జిల్లాను కాపాడుకుందామని సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 29న ఉదయం 10.గంటలకు శంషాబాద్‌లోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించే దీక్షాదివస్ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు, కెసిఆర్ అభిమానులు , ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్, భువనగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జి క్యామ మల్లేష్, రాష్ట్ర యువ నాయకులు పట్లోల్ల కార్తీక్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు ఇచ్చిన భూములు తీసుకోవడం ఏమిటి?

### రెవెన్యూ అధికారులకు గ్రామస్తులు వినతిపత్రం

**ప్రజాపక్షం/షాబాద్:** స్వర్గీయ ఇందిరగాంధీ హాయంలో పట్టాలు ఇచ్చిన భూములను నేడు రెవిన్యూ అధికారులు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని రేగడి దోసాడ, మక్తగూడ, వెంకమ్మగూడ, తాళ్లగూడ గ్రామాల రైతులు తహశీల్దార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. 1954–55లో అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల నుండి పన్నులు కట్టించుకొని భూములు ఇచ్చారని తెలిపారు. సుమారు 500నుండి 600రైతులకు సర్వే నంబర్ 102లో ప్రభుత్వం భూములు ఇచ్చారని గుర్తు చేశారు. బుధవారం షాబాద్ తహశీల్దార్ తోపాటు రెవిన్యూ అధికారులు గ్రామాలకు వచ్చి గతంలో ఇచ్చిన భూములను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి తాము భూములను సాగుచేసుకొని జీవనోపాధి పొందుతున్న తమకు జీవనాధారం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు



**ప్రజాపక్షం/కేశంపేట :** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని, ప్రణాళికాబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేశంపేట ఎంపిడిఒ రవిచంద్ర కుమార్‌రెడ్డి వివరించారు. బుధవారం ఎంపిడిఒ సమావేశ మందిరంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. బూత్‌ల వారిగా ఓటర్ల జాబితాను ప్రచురించేందుకు సిద్దం చేయాలని, నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎన్నికల నిర్వాహణపై సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేందర్‌రెడ్డి, సిఐ నరహరి, ఎస్ఐ రాజ్‌కుమార్, ఎంఇఒ చంద్రశేఖర్, ఎంపిఓ కిష్టయ్యతోపాటు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సంవిధాన్ దివస్ వేడుకలు



**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** దేశ నిర్మాణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని శంకర్‌పల్లి ఎస్.ఐ.సురేష్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని లిటిల్ స్టార్ పాఠశాల విద్యార్థులు బుధవారం సంవిధాన్ దివస్(రాజ్యాంగ దినోత్సవం) సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ,పట్టణంలోని ఆ యన విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ముఖ్య అతిథులు ముందుగా డాక్టర్ బాబా సా హెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అ ర్పించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. భారత రాజ్యాంగం గొప్పదనం, విలువలు,ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించి, అందులోని ఆశయాలను తమ జీవితంలో పాటించాలని ఉద్బోధించారు. సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్ర తి ఒక్కరు గౌరవించాలన్నారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. జిల్లా టియూడబ్ల్యూజే (జర్నలిస్ట్ యూనియన్) అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన లిటిల్ స్టార్ స్కూల్ యాజమాన్యాన్ని,ఉపాధ్యాయులను అభినందించారు.రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే నేడు స్వే చ్ఛగా తిర గగలుగుతున్నామని మాట్లాడగలుగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,ఆనంద్ కుమార్, కార్తీక్, ఇందిరా, అర్చన,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ సమరంలో గెలుపు గుర్రాల కోసం నేతల అన్వేషణ

- అభ్యర్థుల ఎంపికలో ప్రధాన పార్టీల నేతలు బిజిబిజి
- రహస్య మంతనాలతో నేతలను బుజ్జగించేందుకు యత్నాలు
- కత్తిమీద సాములా మారిన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** గ్రామ పంచాయతీ సమరంలో గెలుపు గుర్రాల కోసం నేతలు అన్వేషణ మొదలు పెట్టారు. అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ప్రధాన పార్టీల నేతలు పల్లెల్లో బిజిబిజిగా ఉండిపోయారు. పోటీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నేతలను రహస్యంగా బుజ్జగించేందుకు నేతలు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి స్థానాలను మినహా జనరల్ స్థానాల్లో సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు నేతల నుండి పోటీతత్వం ఎక్కువగా పెరిగిపోయింది. ఎక్కువగా పోటీ ఉన్న స్థాయిల్లో అభ్యర్థులను ఎంపిక చేసేందుకు నేతలకు కత్తిమీద సాములా తయారైందని చెప్పవచ్చు. పంచాయతీలకు సర్పంచ్ పదవీకాలం ముగిసి రెండేళ్లు దాటడంతో నేడు నిర్వహించే పంచాయతీ సమరంలో నేతల నుండి పోటీ పెరిగిపోయింది. రెండేళ్లుగా ఎదురు చూస్తున్న ఆశావాహులను బుజ్జగించేందుకు నేతలు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. చుట్టు పక్కల ఉన్న ఫామ్ హౌజ్‌లు, తోటలు, వ్యవసాయ క్షేత్రాల్లో నేతల మంతనాలు జోరందుకున్నాయి. అక్కడే భోజనాలను ఏర్పాటు చేయడంతోపాటు దినం మొత్తం పంచాయతీ అభ్యర్థులపై చర్చలు చేపట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మొదటి విడతలోనే షాద్‌నగర్ డివిజన్ లోని కొత్తూరు, నందిగామ, ఫరూఖ్‌నగర్, కేశంపేట, కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండలాల్లో నేతలు పంచాయతీ పోరుకు సిద్ధమయ్యారు. ఈనెల 27వ తేది నుండి నామినేషన్లు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అధికారులు ఆ దివగా చకచకగా మొదలు పెట్టారు. సర్పంచ్ పదవి కోసం తాను పోటీ చేస్తానంటే లేదులేదు తాను సైతం పోటీ చేస్తానంటూ చెప్పడంతో అభ్యర్థుల ఎంపిక కష్టతరంగా మారిందని చెప్పవచ్చు. జనరల్ స్థానాల్లో పోటీ చేసేందుకు వ్యక్తుల సంఖ్య క్రమంగా పెరగడంతో ఎవరి బుజ్జగించాలో తెలియక పార్టీల అధిష్టానానికి కత్తిమీది సాములా తయారైందని చెప్పవచ్చు.

## ప్రజాస్వామ్య దేశాన్ని ముందుకు నడిపిస్తున్న పవిత్ర గ్రంథం రాజ్యాంగం



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని ముం దుకు నడిపిస్తున్న పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు అనిల్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు సింగపాగ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ని ర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాజ్యాంగ ముసాయి దా చేపట్టిన చారిత్రాత్మక దినం, జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళ్ళు అర్పించినట్లు తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం ప్ర పంచ ప్రజాస్వామ్య దేశానికే దిక్సూచి అనడంలో సందేహం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిసెల్ తాలుకా అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, నేతలు బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, ఫరూఖ్‌నగర్ మండల ఎస్‌సిసెల్ అధ్యక్షుడు నాగి సాయిలు, లింగారం కృష్ణయ్య, నందిగామ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు ఉమ్మెంత్యాల అంతయ్యలు హాజరయ్యారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ




**ప్రజాపక్షం/కేశంపేట:** వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బుధవారం మండల పరిధిలోని అల్వాల గ్రామంలో సమీర్ పటేల్ తన తండ్రి గులాం తయార్ జ్ఞాపకార్థంగా వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలిగాలుల తీవ్ర ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, దాంతో వృద్దులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడ

# అహ్మదాబాద్‌లో 2030 కామన్వెల్త్ గేమ్స్..

## ధ్రువీకరించిన కామన్వెల్త్ స్పోర్ట్

2030 కామన్వెల్త్ క్రీడల నిర్వహణ హక్కులు భారత్‌కు దక్కాయి. నెల కిందే దాదాపు ఖాయమైనప్పటికీ.. బుధవారం గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ స్పోర్ట్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ధ్రువీకరించారు. 2010 క్రీడలకు భారత్ ఢిల్లీలో ఆతిథ్యమిచ్చింది. ఈసారి అహ్మదాబాద్ వేదికగా నిలవనుంది. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వాలని భారత్ కోరుకుంటున్న తరుణంలో.. కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్య హక్కులు దక్కడం కీలక పరిణామం. ఈ క్రీడలకు 2030లో వందేళ్లు పూర్తి కానుండడం విశేషం. వీటి నిర్వహణ కోసం నైజీరియా నగరం అబుజా నుంచి పోటీ ఎదురైంది. కానీ ఎగ్జిక్యూటివ్ బోర్డు అహ్మదాబాద్ వైపే మొగ్గుచూపింది.




'అహ్మదాబాద్‌లో 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న సందర్భంగా ప్రతి పౌరుడికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. మన భారత్‌ను ప్రపంచ క్రీడా కేంద్రంగా మార్చాలనే ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు ఇది నిదర్శనం. దశాబ్దానికి పైగా సాగిన కృషితో ప్రపంచ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను మోదీ అభివృద్ధి చేశారు. సమర్థమైన పాలన ద్వారా మన దేశ సామర్థ్యాన్ని మెరుగుపరిచారు' అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 'భారతదేశం విస్తృతిని, యువశక్తిని, ఆశయాలను, సుసంపన్నమైన సంస్కృతిని, అపారమైన క్రీడాభిమానాన్ని, ప్రాముఖ్యతను తీసుకువస్తుంది. కామన్వెల్త్ క్రీడలకు సంబంధించిన మన తదుపరి శతాబ్దాన్ని గొప్పగా ప్రారంభించబోతున్నాం' అని కామన్వెల్త్ స్పోర్ట్ అధ్యక్షుడు డాక్టర్ డొనాల్డ్ రుకరే అన్నారు.

### 15-17 క్రీడాంశాల్లో పోటీలు

2030 గేమ్స్‌లో మొత్తం 15 నుంచి 17 క్రీడాంశాల్లో పోటీలు ఉంటాయని కామన్వెల్త్ స్పోర్ట్ ధ్రువీకరించింది. వీటిలో అథ్లెటిక్స్, స్విమ్మింగ్, టెన్నిస్, వెయిట్‌లిఫ్టింగ్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్, నెట్‌బాల్, బాక్సింగ్ సహా మరికొన్ని ఇప్పటికే ఖరారయ్యాయి. ఇంకొన్నింటిని ఎంపిక చేసే ప్రక్రియ వచ్చే నెల నుంచి ప్రారంభం కానుంది. ఆర్చరీ, బ్యాడ్మింటన్, హాకీ, జూడో, షూటింగ్, స్క్వాష్, వీల్‌ఛైర్ బాస్కెట్‌బాల్, బీచ్ వాలీబాల్, టీ20 క్రికెట్, సైక్లింగ్, డైవింగ్, రగ్బీ సెవెన్స్ వంటివి పరిశీలనలో ఉన్నాయి.

## చరిత్ర సృష్టించిన దక్షిణాఫ్రికా..




స్వదేశంలో భారత జట్టు మరోసారి ఘోర పరాజయం పాలైంది. దక్షిణాఫ్రికా రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో భారత్ 20 తేడాతో ఓడించింది. కోల్‌కతా టెస్టును 30 పరుగుల తేడాతో.. తాజాగా గౌహతి టెస్ట్‌ను 408 పరుగుల తేడాతో గెలిచింది. ఇదే టెస్టుల్లో భారత్‌కు అతిపెద్ద ఓటమి. ఒకప్పుడు స్వదేశంలో టెస్టుల్లో విజృంభించిన భారత జట్టు ప్రస్తుతం.. పసికూనల స్థాయికి చేరింది. ఈ క్రమంలో ప్రపంచ టెస్ట్ చాంపియన్ దక్షిణాఫ్రికా సరికొత్త చరిత్ర సృష్టించింది. 25 సంవత్సరాల తర్వాత భారత్‌లో టెస్టు సిరీస్‌ను గెలిచింది. దక్షిణాఫ్రికా చివరిసారిగా 2000 సంవత్సరంలో భారతదేశంలో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఆ సమయంలో దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో భారత్‌ను క్లీన్ స్లీప్ చేసింది.

### 2000లో దక్షిణాఫ్రికా చేతిలో వైట్‌వాష్..

2000 సంవత్సరంలో దక్షిణాఫ్రికా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారత్‌ను వైట్‌వాష్ చేసింది. స్వదేశంలో భారత్‌పై దక్షిణాఫ్రికా రెండు టెస్ట్ సిరీస్‌లను గెలిచింది. రెండు టెస్టుల్లోనూ భారత్‌ను వైట్ వాష్ చేసింది. ప్రోటీస్ జట్టు తన స్వదేశంలో రెండుసార్లు టెస్ట్ సిరీస్‌లో భారత్‌ను క్లీన్ స్వీప్ చేసిన తొలి జట్టునుగా నిలిచింది. భారత్ స్వదేశంలో మూడుసార్లు క్లీన్ స్వీప్‌కు గురైంది. దక్షిణాఫ్రికా కంటే ముందు న్యూజిలాండ్ సైతం వైట్‌వాష్ చేసిన విషయం తెలిసిందే.


### ఇక రెండుదేశాల మధ్య 17 ద్వైపాక్షిక టెస్ట్ సిరీస్‌లు..

భారత్‌దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ క్రికెట్ 1992 93లో ప్రారంభమైంది. అప్పటి నుంచి రెండు జట్ల మధ్య మొత్తం 17 ద్వైపాక్షిక టెస్ట్ సిరీస్‌లు జరిగాయి. ఈ సిరీస్‌లలో భారత్ కేవలం నాలుగు మాత్రమే గెలిచింది. దక్షిణాఫ్రికా తొమ్మిది సార్లు గెలిచింది. మిగిలిన నాలుగు సిరీస్‌లు డ్రాగా ముగిశాయి. టెస్ట్ క్రికెట్‌లో భారత్‌పై దక్షిణాఫ్రికా ఆధిపత్యం ప్రదర్శించింది. దక్షిణాఫ్రికా గడ్డపై భారత్ ఇబ్బందులు పడింది. కానీ ఈ సిరీస్‌కు ముందు టీమిండియా ఇండియా స్వదేశంలో ప్రోటీస్‌పై అద్భుతంగా ప్రదర్శన ఇచ్చింది. దక్షిణాఫ్రికాతో సొంత మైదానంలో జరిగిన నాలుగు సిరీస్‌లను భారత్ గెలిచింది.

### ముగిసిన భారత ఆధిపత్యం..

తాజాగా స్వదేశంలో సైతం భారతదేశ ఆధిపత్యం ముగిసేలా కనిపిస్తోంది. భారత జట్టు తమ సొంత గడ్డపై దక్షిణాఫ్రికాతో మొత్తం ఎనిమిది టెస్ట్ సిరీస్‌లు ఆడింది. ఇందులో నాలుగు గెలిచింది. ఈ సిరీస్‌లతో సహా దక్షిణాఫ్రికా రెండు సిరీస్‌లను గెలుచుకుంది. రెండు సిరీస్‌లు డ్రాగా ముగిశాయి. కాగా, దక్షిణాఫ్రికా గడ్డపై భారత్ తొమ్మిది టెస్ట్ సిరీస్‌లు ఆడింది. దక్షిణాఫ్రికా జట్టు ఏడు సిరీస్‌లను గెలుచుకోగా, రెండు సిరీస్‌లు డ్రా అయ్యాయి. 1996, 2004, 2015, 2019లో దక్షిణాఫ్రికాపై భారత్ టెస్ట్ సిరీస్‌ను గెలిచింది. చివరిసారిగా దక్షిణాఫ్రికాను టెస్ట్ సిరీస్‌లో ఓడించింది. ఆరు సంవత్సరాల కిందట ఓడించింది. మరోవైపు, భారత్‌లో దక్షిణాఫ్రికా రెండుసార్లు మాత్రమే విజయం సాధించింది. 2000, 2025 సంవత్సరాల్లో భారత్‌ను వైట్‌వాష్ చేసి.. సిరీస్‌లను నెగ్గింది.

# ఫోకస్






# ప్రాథమిక దశలోనే మన నాగరికత!

మనది అత్యాధునిక నాగరికతగా పేర్కొంటాం. గర్విస్తాం. కానీ, నాటి సోవియట్ యూనియన్ (యుఎస్ఎస్ఆర్) ఖగోళ శాస్త్రవేత్త నికొలై కార్డషెవ్ సిద్ధాంతం ప్రకారం మనం ఇంకా టైప్ I స్థాయిని కూడా చేరుకోలేకపోతున్నాం. అమెరికా, యుఎస్ఎస్ఆర్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్న సమయంలో, 'ఒక నాగరికత ప్రగతిని ఎలా కొలవాలి?' అంటూ కార్డషెవ్ వేసిన ప్రశ్న ప్రపంచాన్ని నివ్వెరపరచింది. ఇది సాధారణమైన ప్రశ్న కాదని అందరి అర్థమైంది. దీనికి ఆయన చెప్పిన సమాధానంలో ఆర్థిక వ్యవస్థ లేదు, యుద్ధాల సంఖ్య లేదు, అంతర్జాతీయ ఖ్యాతి కూడా లేదు. ఆయన దృష్టి అంతకన్నా మూలమైన అంశమైన 'శక్తి' (ఎనర్జీ)పై కేంద్రకృతమైంది.

ఆతను 1964లో ప్రతిపాదించిన ఈ ఆలోచన 'కార్డషెవ్ స్కేల్'గా ప్రసిద్ధి చెందింది. నాగరికత ఎంత శక్తిని వినియోగించగలదో, నియంత్రించగలదో అదే దాని అభివృద్ధికి అసలు ప్రమాణమని ఆయన చెప్పాడు. సాంస్కృతిక అభివృద్ధి లేదా సాంకేతిక విన్యాసాల కన్నా, మూలంగా నాగరికతకు ఉన్న సామర్థ్యం దాని శక్తి నియంత్రణలోనే కనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డాడు. అతని అభిప్రాయం ప్రకారం నాగరికతలకు మూడు స్థాయిలు ఉన్నాయి. మొదటిది టైప్ I నాగరికత. ఇది, ఒక గ్రహం మొత్తంలో లభ్యమయ్యే శక్తిని పూర్తిగా వినియోగించగలిగే స్థాయి. భూగర్భ తాపం, గాలి, అలలు, సూర్య కాంతి, వర్షపు శక్తి వంటి ప్రతి వనరుని నియంత్రించి, సమర్థంగా ఉపయోగించగలిగే నాగరికత. టైప్ II నాగరికతలో మనిషి భూగోళ పరిమితిని దాటి, మన సౌర కుటుంబానికి కేంద్రమైన నక్షత్రం సూర్యుడి శక్తిని పూర్తిగా వినియోగించగలిగే స్థాయి. కార్డషెవ్ ఊహించినట్లుగా డైసన్ స్ఫియర్ లాంటి విశాలమైన నిర్మాణాలు ఏర్పరిచి, నక్షత్రం వెలువరించే సమస్త శక్తిని వినియోగించగల సమాజం అది. కాగా, టైప్ III నాగరికత అనేది గెలాక్సీ మొత్తం శక్తిని నియంత్రించగలిగే దశ. బిలియన్ల నక్షత్రాలను తమ అవసరాలకు తగ్గట్టు మార్చి, గెలాక్సీలనే ఒక బొమ్మల లాంటి స్థాయిలో పునఃవ్యవస్థీకరించే శక్తి. కార్డషెవ్ దృష్టిలో ఇది సైన్స్ ఫిక్షన్ కాదు. విశ్వంలో ఉన్న ఇతర నాగరికతలను గుర్తించడానికి, వాటిని అంచనా వేయడానికి ఇది ఒక తార్కిక ప్రమాణం. ఏదిఏమైనా అతని సిద్ధాంతం ప్రకారం మనిషి ఇంకా నాగరికత ఇంకా టైప్ I కి కూడా చేరుకోలేదు. మనం సుమారు 0.7 స్థాయిలో ఉన్నాం. ప్రస్తుతం మన శక్తి వినియోగం దాదాపు $10^{13}$ వాట్లు. టైప్ I కి చేరాలంటే $10^{16}$ వాట్లు అవసరం. అంటే మన నాగరికత మరో మూడు రెట్లు అభివృద్ధి చెందాలి. ఇక మనం వినియోగిస్తున్న శక్తిలో ఎక్కువ భాగం బొగ్గు, చమురు, వాయువు వంటి వనరుల ద్వారా లభిస్తోంది. ఇవి పరిమితమైనవి మాత్రమే కాకుండా, భూమి వాతావరణాన్ని అస్థిరం చేస్తాయి. అంటే కార్డషెవ్ ప్రతిపాదన మన అపరిపక్వతను బహిర్గతం చేస్తోంది. మనకు లభించిన శక్తి కొద్దిపాటి భాగాన్నే కూడా మేము సరిగ్గా వాడలేక, నాశనం చేస్తూ ముందుకు సాగుతున్నాం. కార్డషెవ్ స్కేల్ ఒక కఠినమైన వాస్తవాన్ని చూపిస్తుంది. స్మార్ట్‌ఫోన్లు, స్పేస్ టూరిజం, లేదా ఆధునిక సాంకేతికతలు ఉన్నాయనే కారణం వల్ల మనం నిజమైన అభివృద్ధి చెందిన నాగరికతమని చెప్పలేం. ఒక గ్రహం శక్తిని పూర్తిగా నియంత్రించలేకపోతే, మనం ఇంకా పిల్లల దశలోనే ఉన్నట్టే. ఇది బాహ్య నాగరికతల శోధన (ఎస్ఇటిఐ)కి కూడా కొత్త దారి చూపించింది. కార్డషెవ్ అభిప్రాయం ప్రకారం, ఇతర నాగరికతలను గుర్తించాలంటే వాళ్ల రేడియో ప్రసారాలను వినడం కంటే, వాళ్లు ఉత్పత్తి చేసే అపారమైన శక్తి ఆనవాళ్లను వెతకడం మంచిది. ఒక గెలాక్సీని మార్పులు చేసిన నాగరికత అన్యమైన ఇన్ఫ్రారెడ్ సంకేతాలు, నక్షత్రాలను చుట్టిన విపరీతమైన నిర్మాణాలు వదిలివుంచవచ్చు. నిషి నాగరికత ఒకవేళ శక్తి వినియోగంలో సమతుల్యాన్ని సాధిస్తే, కొన్ని శతాబ్దాల్లో టైప్ I కి చేరే అవకాశముంది. కానీ టైప్ II, టైప్ III మాత్రం చాలా దూరమైన, ఊహాజనితమైన దశలు. అయినప్పటికీ, ఇవి నాగరికత అభివృద్ధి దిశగా ఉండే సిద్ధాంత పరమైన మెట్లు. అయితే, ఈ సిద్ధాంతంలో ఒక మెలిక కూడా ఉంది. నాగరికతలు తప్పనిసరిగా పైకి ఎక్కాలా అన్న ప్రశ్నకు కార్డషెవ్ స్కేలు సమాధానం ఇవ్వదు. ఇది కేవలం ఎంత శక్తిని నియంత్రించగలరు అన్నదే కొలుస్తుంది. ఎలా వినియోగిస్తారు అన్నది మాత్రం వేరే ప్రశ్న. ఒక టైప్ I నాగరికత స్థిరంగా ఉండవచ్చు, కానీ టైప్ III నాగరికత దారుణమైన గెలాక్సీ సామ్రాజ్యంగా మారే ప్రమాదముంది. ఏదిఏమైనా, కార్డషెవ్ సిద్ధాంతం మనల్ని అద్దంలో చూపిస్తుంది. మనం ఎంత వెనుకబడి ఉన్నామో ఇందులో స్పష్టంగా కనిపిస్తుంది. నిజమైన టైప్ I నాగరికత కావాలంటే శక్తి నియంత్రణలో నైపుణ్యం సంపాదించడం తప్పనిసరి. అయితే అదే సమయంలో బాధ్యత కూడా అవసరం. లేకపోతే మనం ఎప్పటికీ టైప్ '0'లోనే మిగిలిపోతాం, మనకు శక్తినిచ్చిన ఇంధనాల ద్వారానే మన నాశనాన్ని తెచ్చుకుంటాం.





# రీల్

## 'తేనెల వానలా' పాట ఆవిష్కరణ



యూట్యూబ్‌లో ప్రస్తుతం ప్రైవేట్ సాంగ్స్ హవా నడుస్తోంది. ఈ క్రమంలో ఓ మెలోడీ గీతాన్ని వదిలి అందరి దృష్టిని ఆకర్షించారు. 'తేనెల వానలా' అంటూ సాగే తెలుగు రొమాంటిక్ మెలోడీ గీతాన్ని ఆవిష్కరించారు. కార్వార్, గోవాలోని అద్భుతమైన ప్రకృతి అందాల నడుమ, జలపాతాలు, పచ్చని తీరప్రాంతాల్లోని విజువల్స్‌ను చూపరులను కట్టి పడేశారు. ఈ పాటలో ప్రాచి తెహ్లాన్ ఎంతో అందంగా కనిపించారు. మామూలుగానే ఆమెను క్వీన్ ఆఫ్ ది కోర్ట్ అని పిలుస్తారు. ఆమె అందం, నటన, స్క్రీన్ ప్రజెన్స్ ఇలా అన్నింటిని కలగలపి ఆమె ఒక అద్భుతమైన, అందమైన నటిగా అందరి హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్నారు. భారత నెట్‌బాల్ మాజీ కెప్టెన్ నుంచి ఈ స్థాయి వరకు ఎదిగిన ప్రాచి ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం. ఇక ఈ సాంగ్‌లో ఆమెతో పాటు బిగ్ బాస్ తెలుగు 8 విజేత నిఖిల్ కూడా పకనువిందు చేశారు.

## చతా పచా రింగ్ ఆఫ్ రౌడీస్ రిలీజ్



మలయాళ సినిమాలో మొట్టమొదటి పూర్తి నిడివి గల యాక్షన్‌కామెడీ చిత్రం చతా పచా రింగ్ ఆఫ్ రౌడీస్‌ను ప్రముఖ తెలుగు నిర్మాణపంపిణీ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా రిలీజ్ చేయనుంది. జనవరి 2026లో విడుదల కానున్న ఈ చిత్రం కేరళలో దుల్కర్ సల్మాన్ నేతృత్వంలోని వేఫేరర్ ఫిలిమ్స్ రిలీజ్ చేయనుంది. ఈ చిత్రానికి నూతన దర్శకుడు అద్వైత్ నాయర్ దర్శకత్వం వహించగా, రీల్ వరల్డ్ ఎంటర్టైన్మెంట్ నిర్మించింది. ఈ నిర్మాణ సంస్థను ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లెన్స్‌మన్ గ్రూప్ కలిసి ఏర్పాటు చేశాయి. రమేష్, రితేష్ రామకృష్ణన్, షిహాన్ షౌక్కత్, ఎస్.జార్జ్, సునీల్ సింగ్లు ఈ వెంచర్లో కీలక భాగస్వాములు. అర్జున్ అశోకన్, రోషన్ మాథ్యూ, ఇషాన్ షౌక్కత్ (మార్కో ఫేమ్), విశాఖ్ నాయర్, పూజా మోహన్‌దాస్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

## బాలకృష్ణ 111వ చిత్రం షూటింగ్ షురూ



వరుస బ్లాక్‌బస్టర్‌తో దూసుకెళ్తున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, వీరసింహా రెడ్డి సంచలన విజయం తర్వాత బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేనితో మరోసారి చేతులు కలిపారు. ఈ ఇద్దరి కొలాబరేషన్‌లో హిస్టారికల్ ఎపిక్ ఎన్‌బికె 111 చిత్రాన్ని ప్రతిష్టాత్మక వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీష్ కిలారు గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. బాలకృష్ణ సరసన నయనతార కథానాయికగా నటిస్తున్నారు. సింహా, జై సింహా, శ్రీ రామరాజ్యం తర్వాత బాలకృష్ణ, నయనతార కలిసి నటిస్తున్న నాల్గవ చిత్రం ఇది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌లో ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ స్క్రిప్ట్‌ను నిర్మాతలకు అందజేశారు. బాలకృష్ణతో అనేక బ్లాక్‌బాస్టర్‌ను అందించిన దర్శకుడు బి గోపాల్ క్లాప్ కొట్టారు. బాలయ్య కుమార్తె తేజస్విని కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మొదటి షాట్‌కు బోయపాటి శ్రీను, బాబీ, బుచ్చిబాబు సమిష్టిగా దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమానికి స్టార్ దర్శకులు, నిర్మాతలు అనేక మంది ప్రముఖ అతిథులు హాజరయ్యారు. గోపిచంద్ మలినేని తొలిసారిగా హిస్టారికల్ డ్రామాలోకి అడుగుపెడుతున్నారు. కమర్షియల్ బ్లాక్‌బస్టర్స్ రూపొందించే తన ప్రత్యేక మాస్ టచ్‌ను ఒక భారీ చారిత్రక కథలో మిళితం చేస్తూ, నందమూరి బాలకృష్ణను ఇప్పటివరకు చూడని ఓ కొత్త అవతార్ చూపించబోతున్నారు. స్పెషల్ పోస్టర్‌లో బాలకృష్ణ.. ఒక చేతిలో ఖడ్గం, మరో చేతిలో యాంకర్ పట్టుకుని అఖండమైన రాజసంతో కనిపించారు. గడ్డం, పొడవాటి జుట్టు, శక్తివంతమైన తీరుతో సమర శూరుడిలా అదరగొట్టారు. హిస్టారికల్ ఎపిక్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం భావోద్వేగాలు, అద్భుతమైన యాక్షన్, విజువల్ వండర్‌గా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచబోతోంది.

## థియేటర్‌కు వెళ్లడమే మానేశా..

### చిట్ చాట్‌లో కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర



రామ్ పోతినేని హీరోగా నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలోకి వస్తుంది. ఈ సందర్భంగా కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు ఈ కథని ఒక ప్రేక్షకుడిగా విన్నాను. స్టోరీ చెప్పగానే ఫ్యాన్స్‌కి కనెక్ట్ అయిపోయాను. ఇందులో చాలా అద్భుతమైన ఎమోషన్ ఉంది. అందరి జీవితంలో ఇలాంటి ఎమోషన్ వుంటుంది. అది నాకు ఎమోషనల్‌గా చాలా కనెక్ట్ అయ్యింది. అసలు అభిమానుల ప్రేమకు లాజిక్ వుండదు. ఎందుకు ఇంతగా ప్రేమిస్తారు? దానికి మనం అర్హులమేనా? అనిపిస్తుంటుంది. నా బర్త్ డే (సెప్టెంబర్ 18)ని ఫ్యాన్స్ డేగా అనౌన్స్ చేశాను. ఆ రోజంతా వాళ్లదే. ఎంతో మంది ఫ్యాన్స్ వచ్చి లక్షల్లో ఖర్చు పెట్టి పెద్ద వేడుకలా చేస్తారు. పెద్ద కటౌట్లుపెడతారు. సింహాసనం మీద కూర్చో పెడతారు. పూలతో అభిషేకం చేస్తారు. నేను ఎంత వద్దని చెబుతున్నా.. ఈరోజు మాదే అంటారు. వాళ్ళ అభిమానానికి అవధులు లేవు. ఒక స్టార్ జీవితం ఎలా ఉంటుందో అలానే ఉంటుంది. ఫ్యాన్స్ క్రేజ్, అప్ అండ్ డౌన్స్ అన్నీ ఉంటాయి. హ్యూమన్ ఎమోషన్స్, ప్రేమ, రిచ్ పూర్‌కి మధ్య ఉండే ఒక సంఘర్షణ ఎలివేషన్స్ అన్ని కమర్షియల్ యాంగిల్‌లో చేసిన సినిమా ఇది. అవన్నీ సినిమాకి అద్భుతంగా కలిసి వచ్చాయి. ఒక స్టార్‌కి అభిమానికి మధ్య ఉండే ఎమోషన్‌ని చాలా అద్భుతంగా చెప్పారు. అది చాలా కొత్తగా అనిపిస్తుంది. ఇలాంటి మంచి సినిమా చేసినందుకు మైత్రి మూవీ మేకర్స్ కి థాంక్యూ చెప్పాలి. నేను చేసిన 'ఏ' సినిమా డే ఫస్ట్ థియేటర్‌కి వెళ్ళా, అయితే ఆడియన్స్ అందరూ సినిమా చూడకుండా నా కోసం బయటికి వచ్చేశారు. అసలు అది డిఫరెంట్ స్క్రీన్ ప్లే వున్న సినిమా. ఆడియన్స్ సినిమా మిస్ అవుతారనే ఫీలింగ్ కలిగింది. అప్పటినుంచి థియేటర్‌కి వెళ్ళడం ఆపేశాను. చిన్నప్పుడు సినిమా చూడటం పెద్ద విషయం. అదొక గ్రేట్ ఎక్స్ పీరియన్స్. ఏడాదికి ఒకసారి వెళ్ళడమే గొప్ప. నేను సినిమాల్లోకి వచ్చిన తర్వాత రజనీకాంత్, చిరంజీవి సినిమాలను ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేవాడిని. నాగార్జున శివ సినిమా కూడా ఫస్ట్ డే ఫస్ట్ షో చూశాను. రామ్ ఎనర్జిటిక్ పెర్ఫార్మర్. ఇంటర్వెల్ సీక్వెన్స్‌లో ఆయన యాక్షన్ చూస్తే గూస్ బంప్స్ వస్తాయి. రామ్, భాగ్యశ్రీ మధ్య కెమిస్ట్రీ చాలా అద్భుతంగా వర్క్ అవుట్ అయింది. ఒక రెట్రో ఫీలింగ్ ని కలిగించే ఆ లవ్ స్టోరీ హార్ట్ టచ్చింగ్‌గా ఉంటుంది. నా డైరెక్షన్లో చిరంజీవితో సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్న. పెద్ద డ్రీమ్. అన్ని కుదిరితే డెఫినెట్‌గా చేస్తాను.కూలీలో రజినీకాంత్‌తో కలిసి నటించడం నా జీవితంలో మరిచిపోలేని అనుభూతి. రజినీకాంత్‌కి నేనొక భక్తుడిని. నేను ఆయన్ని ఒక డిక్షనరీ లాగా ఫాలో అవుతాను. ఆయన అంటే నాకు అంత కనెక్షన్. డైరెక్టర్‌గా నేను ఏదో కొత్తగా చేయాలి, మంచి కథ చెప్పాలి అనే తపన ఎప్పుడూ ఉంటుంది.

## 'వినరా మాదేవ' పాట విడుదల




'లూసియా' ఫేమ్ సతీష్ నినాసం హీరోగా, నిర్మాతగా భారీ ఎత్తున రూపొందిస్తున్న చిత్రం 'ది రైజ్ ఆఫ్ అశోక'. ఈ మూవీని వృద్ధి క్రియేషన్, సతీష్ పిక్చర్ హౌస్ బ్యానర్ల మీద వర్ధన్ హరి, జైష్ణవి, సతీష్ నినాసం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాకు వినోద్ వి ధోండలే దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో సతీష్ నినాసంకి జోడిగా 'కాంతార', 'తమ్ముడు' ఫేమ్ సప్తమి గౌడ నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ సింగిల్ను రిలీజ్ చేశారు. 'ది రైజ్ ఆఫ్ అశోక' నుంచి 'వినరా మాదేవ' అంటూ సాగే జాతర పాటను రిలీజ్ చేశారు.

## సంపత్ నందికి పితృ వియోగం



టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి నంది కిష్టయ్య అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన వయసు 73 సంవత్సరాలు. రామ్ చరణ్‌తో సంపత్ నంది రచ్చ సినిమా తీశారు.

## '16 రోజుల పండగ' షూటింగ్ ప్రారంభం



వినాయకుడు, విలేజ్‌లో వినాయకుడు, కేరింత వంటి విజయవంతమైన చిత్రాలని అందించిన డైరెక్టర్ సాయికిరణ్ అడివి దర్శకత్వంలో రూపొందనున్న కొత్త చిత్రం '16 రోజుల పండగ'. సాయి కృష్ణ దమ్మాలపాటి హీరోగా పరిచయం అవుతున్నారు. గోపిక ఉదయన్ హీరోయిన్. ఈ చిత్రంలో రేణు దేశాయ్, అనసూయ భరద్వాజ్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రదా పిక్చర్స్, సాయి సినీ చిత్ర బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా సురేష్ కుమార్ దేవత, హరిత దుద్దుకూరు, ప్రతిభ అడివి నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి కోన వెంకట్, కేకే రాధా మోహన్ నిర్మాతలకి స్క్రిప్ట్ అందించారు. డైరెక్టర్ శేఖర్ కమ్ముల క్లాప్ కొట్టారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కెమెరా స్విచాన్ చేశారు. ఫస్ట్ షాట్‌కు డి.సురేష్ బాబు దర్శకత్వం వహించారు.

## ట్రెండింగ్‌లో రెబల్ సాబ్ పాట




ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో నిర్మిస్తున్న రాజా సాబ్ సినిమా విడుదలకు ముస్తాబవుతోంది. ఇటీవల ఈ సినిమాలోని రెబల్ సాబ్ అనే పాటను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ పాట మ్యూజిక్ చార్ట్ బస్టర్‌లో ట్రెండింగ్‌లో నడుస్తోంది. ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, రిధి కుమార్ నటిస్తున్నారు. పీపుల్స్ మీడియా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని టిజి విశ్వ ప్రసాద్, క్రితి ప్రసాద్ నిర్మిస్తున్నారు. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని జనవరి 9న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు

## వనజీవి రామయ్యగా బ్రహ్మాజీ



ప్రముఖ నటుడు బ్రహ్మాజీ హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. సమాజంలో చెట్లను పెంచాలనే ఉద్దేశంతో జీవిత కాలం పని చేసిన వనజీవి రామయ్య జీవిత చరిత్రను తెరకెక్కిస్తున్నారు. వనజీవి రామయ్య పాత్రను నటుడు బ్రహ్మాజీ నటిస్తున్నారు. ఖమ్మం బల్లేపల్లిలో జరిగిన షూటింగ్ ప్రారంభోత్సవంలో ఐఎఫ్ఎస్ అధికారి విక్రమ్ సింగ్ క్లాప్ కొట్టారు. మేయర్ నీరజ కెమెరా స్విచాన్ చేశారు. డివిజన్ కార్పొరేటర్లు హుస్సేన్, మలీదు వేంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు సరిపూడి సతీష్, మట్టా సతీష్, వనజీవి రామయ్య ఫ్యామిలీ మెంబెర్స్ అతిథులుగా హాజరయ్యారు. బ్రహ్మాజీ సరసన నటి రాణి హీరోయిన్‌గా నటిస్తున్నారు. సమాజానికి ఒక మంచి సందేశం ఇచ్చేలా ఈ సినిమాను రూపొందిస్తున్నామని దర్శకుడు వేముగంటి తెలిపారు.



# స్థానికం REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## దేవాలయ ద్వారం నిర్మాణానికి విరాళం



**ప్రజాపక్షం/నారాయణపేట :** నారాయణపేట పట్టణం బారంబావి దగ్గర వెలసిన శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవాలయానికి పెరపళ్ల వాస్తవ్యులైన భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ సభ్యులు రూ.1,11,116 మాత్రమే అందజేశారు. భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ అధ్యక్షులు పిల్లికుండ్ల రామకృష్ణ టీచర్ ఇట్టి మొత్తాన్ని తన తల్లిదండ్రులైన పిల్లికుండ్ల జయశ్రీ, వెంకట్రాములు, చేతుల మీదుగా డా.మదన్‌మోహన్‌రెడ్డి ఆర్‌ఎస్‌ఎస్ సంఘచాలకులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలైన బందగీ బాలరాజు, దత్తప్ప, ఆచార్యులు వెంకటేశ్‌కు అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి





**ప్రజాపక్షం/పెబ్బేరు :** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఎద్దుల రమేష్ (50) కూతురు భర్త కొల్లాపూర్‌కు చెందిన ప్రవీణ్ (32) వీరిద్దరూ కలిసి రంగాపురం నుంచి పెబ్బేరుకు బైక్‌పై వస్తుండగా బైపాస్ దగ్గర హైదరాబాదు నుంచి కర్నూలు వెళ్తున్న కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. మృతుడు ఎద్దుల రమేష్‌కు భార్య ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరు కూతుళ్లకు వివాహం అయింది. ఇంకో మృతుడు మొదటి కుమార్తె భర్త ప్రవీణ్ కు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## నాలుగు నెలలుగా పింఛన్ రాక దుర్భర పరిస్థితి

### వృద్ధ కళాకారుడు మంగలి నారాయణ ఆవేదన

**ప్రజాపక్షం/వీపనగండ్ల :** వీపనగండ్ల గ్రామానికి చెందిన వృద్ధ కళాకారుడు మంగలి నారాయణ గత నాలుగు నెలలుగా ప్రతినెల లభించాల్సిన వృద్ధ కళాకారుల పింఛన్ అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వయసు పైబడిన నారాయణ ప్రస్తుతం జీవనాధారంగా ప్రభుత్వం అందించే పింఛన్‌పై ఆధారపడుతున్నప్పటికి గత కొద్ది నెలలుగా పింఛన్ నిలిచిపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. పింఛన్ డబ్బులు ఖాతాలో జమ అయ్యాయా అనే ఆశతో ప్రతి రోజూ బ్యాంకు చుట్టూ తిరుగుతున్నానని, అయితే ఖాతాలో రూపాయి కూడా జమ కాలేదని నారాయణ వాపోయారు. పింఛన్ విషయంలో పలు మార్లు అధికారులను సంప్రదించినప్పటికి, వారు సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో ఉన్న కళాకారులు ఎలాంటి వేరే ఆదాయ మార్గాలు లేక ప్రభుత్వ పింఛన్ పైనే ఆధారపడాల్సి వస్తుందన్న విషయం అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు గుర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వృద్ధ కళాకారుల పింఛన్‌ను నెల నెలా సమయానికి విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని మంగలి నారాయణ కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలుశిక్ష

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలుశిక్షపడినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన కోరాకుల వెంకటేష్, కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన దోర్నాల సంతోష్‌రెడ్డి, నల్లగొండ జిల్లా డిండి గ్రామానికిచెందిన సుంకోజు ఆకాశ్‌చారిలు డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసులో పట్టుబడ్డారు. వెంకటేష్‌కు మూడురోజులు జైలుశిక్ష రూ.500 జరిమానా, సంతోష్‌రెడ్డికి రెండురోజులు జైలుశిక్ష రూ.500 జరిమానా, సుంకోజు ఆకాశ్‌చారికి రెండురోజులు జైలుశిక్ష రూ.500 జరిమానా విధిస్తూ బుధవారం జూనియర్ సివిల్ జడ్జి కావ్య తీర్పువెల్లడించినట్లు ఎస్ఐ మాధవరెడ్డి పేర్కొన్నారు. మద్యంసేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.

## ప్రియుడి మోజులో భర్తను కడతేర్చిన భార్య

**ప్రజాపక్షం/అచ్చంపేట :** ప్రియుడిమోజులో భర్తను కడతేర్చి ఏడుపు లంఖిస్తుందని భర్త కుటుంబసభ్యులు ఆరోపించారు. కుటుంబసభ్యుల వివరాల ప్రకారం ... నల్గొండ జిల్లా బొల్లారం గ్రామానికి చెందిన నేనావత్ లక్ష్మణ్ భార్య పద్మను 9సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ భార్యను చదివించాడు. అప్పటికే ఆమె వివాహేతర సంబంధాలు ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పద్మ ఉపాధ్యాయురాలిగా ఎంపికై ఉప్పునుంతల మండలం తాడూరులో విధులు నిర్వహిస్తుంది. అదే పాఠశాలలో పనిచేస్తున్న మరో ఉపాధ్యాయుడితో వివాహేతర సంబంధానికి బీజం వేసి ప్రియుడితో కలిసి భర్తను మంగళవారం రాత్రి చంపేసినట్లు మృతుడి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయురాలి కుటుంబసభ్యులు రాజకీయంగా ఉండటంతో తమకు న్యాయం జరగడంలేదని అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## నామినేషన్ సెంటర్ల వివరాలు

**ప్రజాపక్షం/ మద్దూర్ :** మండల పరిధి ఉన్న గ్రామ పంచాయతిలకు వచ్చే నెల డిశంబర్ 11వ తెదిన జరిగే మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థులు నామినేషన్ వేయుటకు కొత్తపల్లి మండలంలో 16 పంచయతీలకు 5 క్లస్టర్లను ఏర్పాటు చేశారు. భూనీడ్ క్లస్టర్‌లో భూనీడ్,గొర్లొని బాయి, వాల్యానాయక్ తాండ, కిషన్ నగర్. మన్నాపూర్ క్లస్టర్‌లో అల్లీపూర్,మన్నాపూర్. గోకుల్ నగర్ క్లస్టర్‌లో దుప్పటిగట్టు, గోకుల్ నగర్, నందిగామ. నిడ్జింత క్లస్టర్‌లో కొత్తపల్లి, కొత్తపల్లి తాండ,నిడ్జింత. లింగాల్ చేడ్ క్లస్టర్‌లో లింగాల్ చేడ్, ఎక్కామేడ్, తిమ్మారెడ్డిపల్లి,పెద్దాపూర్ లకు సంబంధించిన వార్డు మెంబర్లు, సర్పంచ్ అభ్యర్థులు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన క్లస్టర్‌లలోని పంచాయతి భవనాలలో నామినేషన్‌లు స్వీకరించబడునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మరాఠీ మోక్షిత



**ప్రజాపక్షం/ నారాయణపేట్ :** నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి విద్యార్థుల వరకు నిర్వహించారు. ఒకటవ తరగతి వరకు నిర్వహించిన పోటీలో అశోక్ నాగర్ శిశుమందిర్ పాఠశాలకు చెందిన (మోక్షిత మరాఠీ) జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు మరాఠీ వెంకట రాములు, స్వప్న, రాణి మాట్లాడుతూ పిల్లలకు సవస్కృతి సంప్రదాయ పద్ధతులను నేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రుల పై ఉందన్నారు. తమ బిడ్డకు చిన్నప్పటి నుంచే హనుమాన్ చాలీసా, భగవద్గీత శ్లోకాలను నేర్పిస్తున్నామన్నారు. ఇలాంటివి నేర్పించడం వల్ల విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ల పంపిణీ

**ప్రజాపక్షం/కొత్తకోట :** కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదనాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ జిల్లా నాయకులు బోయస్, టౌన్ ప్రెసిడెంట్ మేస్త్రీ శీను, మెషిక్ జెసిబి రాములు, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అజాలీ నజూయ్ నరేందర్ సాగర్ ,టౌన్ ప్రెసిడెంట్ శ్యామ్ సుగుణం ,ఐవైసి టోన్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/మక్తల్ :** ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామ శివారులో జూరాల ప్రాజెక్టు సంగంబండ రిజర్వాయర్‌లో ముంపు గ్రామాల భూనిర్వాసితులతో రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాతో ఎంతో అనుబంధం ఉందన్నారు. గతంలో సంగంబండ ప్రాజెక్టులో బండ తొలగింపు కోసం వచ్చానని గుర్తు చేశారు. హెలికాప్టర్‌తో సంగంబండ, భూత్పురు, నేరేడుగం, అనుగొండ, అంకెన్ పల్లి, దాదన్ పల్లి, ముంపు గ్రామాలను ఏరియల్ సర్వే చేయడం జరిగిందన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముంపు గ్రామాలలో ఉన్న దేవాలయాల పునర్నిర్మాణం చేపడతామన్నారు. జంగం రెడ్డి పల్లిలో 57 కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ కోసం కృషి చేస్తానన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి ప్రతినిత్యం ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో పరితపిస్తారని అన్నారు. మంత్రి శ్రీహరి ఒత్తిడి వల్లే పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నప్పటికీ ఇక్కడికి రావాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల అనంతరం ఈ ప్రాంత సమస్యలను పరిశీలిస్తామని ఉత్తమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, మాజీ జడ్పీటిసి జి.లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, మాజీ సర్పంచి గడ్డం రమేష్ పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



కలెక్టర్ బదావత్ సంతోష్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** నాగర్‌కర్నూల్ జిల్లాలో సర్పంచ్, వార్డుమెంబర్లు ఎన్నికలకు సంబంధించిన రాష్ట్ర ఎన్నికలసంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల కంట్రోలర్ ఏర్పాటు 08540230230 చేశామన్నారు. 20 మండలాల్లోని 460 గ్రామపంచాయతీలు, గ్రామాల్లోని 4102 వార్డులకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ జారీచేసిందని, ఈమేరకు గ్రామ పంచాయతి ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈమేరకు బుధవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లుపైన అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, ఊర్కొండ, వెల్దండ, వంగూరు, తాడూరు, తెలకపల్లి ఆరు మండలాల్లో 151 గ్రామపంచాయతీల్లో సర్పంచ్, 1326 వార్డుమెంబర్లకు డిసెంబర్ 11న తొలివిడత ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు పోలింగ్ జరగనుందని, అదేరోజు మధ్యాహ్నం 2గంటలనుంచి కౌంటింగ్, ఆతర్వాత ఫలితాల ప్రకటన ఉంటుంది. ఒకదశకు మరో దశకు మధ్య రెండురోజుల తేడా ఉంటుందని, మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఈనెల 27వతేదిన గురువారం నుంచి మొదటిదశ ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభంకానున్నాయని అందుకు కావాల్సిన అన్నిరకాల ఏర్పాట్లను జిల్లాయంత్రాంగం పూర్తిచేసిందని వెల్లడించారు. 30వతేదిన రెండోదశ డిసెంబర్ 3న మూడోదశ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించబోతున్నామని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 6,47,342మంది గ్రామీణ ఓటర్లు ఉన్నారని, అందులో 324315 మహిళా ఓటర్లు, 323016 మంది ఓటర్లు, ఇతరులు 11మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఓటర్లంతా రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**ప్రజాపక్షం/జడ్చర్ల :** బిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగం రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటతానికి పూలమాల వేసి, భారత రాజ్యాంగ ప్రవేశికను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య, అధ్యాపకులు చదివారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత విస్తృతమైన, సమగ్రమైన, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచిన రాజ్యాంగాలలో ఒకటన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.సుకన్య, అకడమిక్ కో ఆర్డినేటర్ రాఘవేంద్ర రెడ్డి, యన్ ఎస్ఎస్ అధికారి మాధురి, అధ్యాపకులు శ్రీనివాసులు, పుష్పలత, నర్సింలు, నరసింహ రావు, నంద కిషోర్, నాగలక్ష్మి ,లత, రజినీ, పాల్గొన్నారు.



**కృష్ణ ముదుమాల ప్రాథమిక పాఠశాలలో.. :** నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని కృష్ణ మండల పరిధిలోని ముదుమాల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భారత రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు వివరించి, రాజ్యాంగ ప్రవేశికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ చిన్న పిల్లల నుండి పెద్దల వరకు తమ హక్కులతో పాటు విధులను కూడా భాధ్యతగా మెలుగుతు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అసం నిషత్, జ్యోతి, వాలంటీర్ శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.



**వనపర్తి జిల్లా కార్యాలయంలో.. :** భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్థవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునితరెడ్డి సూచించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం రోజు జిల్లా కార్యాలయంలో పోలీసులు, అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ సునితరెడ్డి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ నాయక్, పోలీసు కార్యాలయం ఏఓ, సునంద, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాసులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మాగనూర్ :** రాఘవ కన్స్ట్రక్షన్ కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓ శుభకార్యం నిమిత్తమై మాగనూరు మండలం తాళంకేరి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా మాగనూరు పెద్దవాగులో ఇసుకను టిప్పర్లతో లోడ్ చేసుకొని వెళ్తున్న ఒక టిప్పర్ కనిపించినట్టు టిప్పర్ను ఆపి అనుమతి పత్రాలు అడగగా డ్రైవర్ సరైన సమాధానం చెప్పలేకపోవడంతో వెంటనే స్థానిక అధికారులకు, పోలీసులకు ఫోన్ చేయగా వారి నుండి కూడా సరైన సమాధానం రాకపోవడంతో కలెక్టర్ కార్యాలయానికి ఫోన్ చేశారు. వారు మాట్లాడుతూ పెద్దవాగు నుండి ఎటువంటి ఇసుక అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే అధికార పార్టీ అండదండలతో నాయకులు పట్టపగలే అక్రమ ఇసుక రవాణా జరుపుతున్న ఎమ్మార్వోకుగాని ఆర్ఐకి గాని పోలీసులకు గాని తెలియకపోవడం ఆశ్చర్యమని పైగా వారే దగ్గరుండి టిప్పర్లను రవాణా చేయించడం మరింత ఆశ్చర్యానికి గురిచేసిందనరి విమర్శించారు. రానున్న రోజుల్లో పెద్దవాగు వట్టిపోయి సమీప పొలాలన్నీ ఎండిపోయి రైతుల ఆత్మహత్యలకు దారి తీసినా చూస్తే ఊరుకోవాలని, అధికారమత్తులో నాయకులు ఇంకెన్నో ప్రకృతి విధ్వంసాలకు పాల్పడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి ఇసుకను తరలిస్తున్న టిప్పర్ను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించాలని గ్రామస్తులు ఏఎస్ఐతో వాగ్వాదానికి దిగడంతో తహసీల్దార్ సురేష్ ఆదేశాల మేరకు ఇసుక టిప్పర్ను పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.

## కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్‌పి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా నూతన ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన సంగ్రామ్‌సింగ్‌గణపతి రావు పాటిల్ బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మూడువిడతల్లో నిర్వహించాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలు, శాంతిభద్రతలు, నేరాలనియంత్రణ ప్రజలరక్షణ కార్యక్రమాల అమలు, ప్రజాసేవల వంటి అంశాలపై ఎస్‌పి కలెక్టర్ చర్చించారు.

# మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ తనిఖీ



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** భూత్పూర్ మండలంలో అమిస్తాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 5వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు రోజు ఎలా చదువుతున్నారు? రోజు స్కూల్ కి వస్తున్నారా? ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. పాఠశాలకు హాజరు కానీ విద్యార్థులు ఉన్నారా అని కలెక్టర్ అడిగారు. ప్రతి రోజు పాఠశాలకు విద్యార్థులు హాజరై ఉపాధ్యాయులకు చెప్పిన బోధన పాఠ్యాంశాలు విని పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని వారికి తెలిపారు. అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. అక్కడున్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థుల సంఖ్య ఎంత అని అడిగి పాఠశాల విద్యార్థుల సంఖ్య 144 ఉంది అని చెప్పారు. బోధన ప్రమాణాలు మరింత మెరుగుపరిచేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించింది. అక్కడున్న ఉపాధ్యాయులను స్కూల్ సమస్యలను గురించి అడిగి తెలుసుకుంది. నిర్మాణంలో టాయిలెట్స్ పనులు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు.

**మూసాపేట్, భూత్పూర్ మండలంలో కొనుగోలు కేంద్రాల తనిఖీ**

నిర్ణీత నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మూసాపేట్, భూత్పూర్ మండలంలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. మూసాపేట మండలంలో పోల్కంపల్లి గ్రామంలో భూత్పూర్ మండలం అన్న సాగర్ గ్రామంలో ఏర్పాటు పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. మూసాపేట మండలంలో పొల్కంపల్లి గ్రామంలో పి.ఎ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడుతూ కొనుగోలులో తలెత్తిన సమస్యలు తెలుసుకున్నారు. నిర్ణీత తేమ శాతం, తాలు, మట్టి లేకుండా నాణ్యతా ప్రమాణాలు ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కలెక్టర్ రైతులకు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు.

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులు, సిబ్బంది చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి.పి.ఓ నిఖిల, సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత న్యాయశాస్త్రమే మాకు మార్గదర్శి

### సుప్రీంకోర్టు రాజ్యాంగ దినోత్సవ వేడుకలో నాలుగు దేశాల ప్రధాన న్యాయమూర్తులు వెల్లడి

**న్యూఢిల్లీ:** భారతదేశ న్యాయశాస్త్రం, చట్టానికి చెప్పే భాష్యాలనే తాము మార్గదర్శకంగా తీసుకుని ముందుకు వెళుతున్నామని నాలుగు దేశాల ప్రధాన న్యాయమూర్తులు చెప్పారు. సుప్రీంకోర్టులో బుధవారం జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు నాలుగు దేశాల ప్రధాన న్యాయమూర్తులు హాజరయ్యారు. వారి సమక్షంలో రాజ్యాం గ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న విదేశీ న్యాయమూర్తులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్వాగతం పలికారు. ఆయనతోపాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీతో కలిసి పక్కనే కూర్చున్న విదేశీ న్యాయమూర్తులు మనదేశంలో న్యాయ విచారణ ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో తిలకించారు. ఈ విదేశీ న్యాయమూర్తులలో భూటాన్ దేశ ప్రధాన న్యాయమూర్తి లియోన్పో నోర్బు త్సెరింగ్, కెన్యా దేశ ప్రధాన న్యాయమూర్తి మార్థా కె.కూమ్, మారిషస్ దేశ ప్రధాన న్యాయమూర్తి రెహన బిబి ముంగ్లీ–గుల్బుల్, శ్రీలంక దేశ ప్రధాన న్యాయమూర్తి ప్రీతీ పద్మన్ సూరసేన మనదేశంలో కేసుల విచారణ ప్రక్రియను ఈ సందర్భంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా విదేశీ న్యాయమూర్తులకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంగ్ స్వాగతం పలుకుతూ.. "వీరంతా మన రాజ్యాంగ దినోత్సవంరోజున సుప్రీంకోర్టు వేడుకల్లో పాల్గొని వేదికను అలంకరించారు, దేశ రాష్ట్రపతి ఒక అతిథిగా ఉండేందుకు అంగీకరించారు, ఈనెల 24వ తేదీన ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టడం కూడా కాకతాళీయంగా నాకు కలిసి వచ్చింది, ప్రపంచంలో మహిళా న్యాయమూర్తులు, పురుషులైన న్యాయమూర్తులు ఇక్కడ హాజరయ్యారు, వారందరికీ నా స్వాగతం, " అని చెప్పారు. సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ, "ఈ నాటి న్యాయస్థాన సభలో పాల్గొన్న గౌరవనీయులైన ప్రముఖులందరికీ న్యాయవాదుల సంఘం తరపున నేను స్వాగతం పలుకుతున్నాను" అని పేర్కొన్నారు. మారిషస్ దేశానికి తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రెహనా బిబి ముంగ్లీ–గుల్బుల్ మాట్లాడుతూ.. భారత దేశ న్యాయధర్మ శాస్త్రాన్నే తమ దేశం కూడా మార్గదర్శకంగా తీసుకుని ముందుకు వెళుతోందని చెప్పారు. కెన్యా దేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మార్థా కె.కూమ్ మాట్లాడుతూ.. తమ దేశం కూడా భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం పనితీరును గమనిస్తూ, భారత న్యాయ ధర్మశాస్త్రంవైపు చూస్తోందన్నారు. భూటాన్ దేశ ప్రధాన న్యాయమూర్తి లియోన్పో నోర్బు త్సెరింగ్ మాట్లాడుతూ, భారతదేశం ఎంతో అత్యున్నతమైన నైపుణ్యంగల దేశమని అన్నారు. నోర్బు త్సెరింగ్ గతంలో ఢిల్లీ యూనివర్సిటీ క్యాంపస్ లా సెంటర్‌లో విద్యాభ్యాసం చేశారు. శ్రీలంక దేశ ప్రధాన న్యాయమూర్తి ప్రీతీ పద్మన్ సూరసేన మాట్లాడుతూ, భారత్–శ్రీలంక దేశాలమధ్య ఒకే విధమైన సంప్రదాయాలు, ఒకేవిధమైన న్యాయ వ్యవస్థలు ఉన్నాయన్నారు. సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ విదేశీ ప్రధాన న్యాయమూర్తులకు స్వాగతం పలుకుతూ, ఈనాడు ఈ ధర్మాసనంపై వివిధ దేశాల న్యాయమూర్తులు కూర్చుని ఉండటమే కాదు, మన దేశాలమధ్యా, న్యాయస్థానాల మధ్యా కూడా పురాతనమైన సంబంధాలు ఉన్నాయి, మన దేశాల్లో జరిగిన స్వాతంత్ర్యపోరాటాల్లో కూడా అనుసంధానాలున్నాయిఇ, వాస్తవానికి బ్రిటిష్ వలసవాదం వల్ల మనం అందరం ఒకేవిధమైన సమస్యలు అనుభవించాం" అన్నారు. భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవాన్ని జాతీయ న్యాయ దినోత్సవం అని కూడా పిలుస్తారు. ప్రతి సంవత్సరం నవంబరు 26వ తేదీన ఈ దినోత్సవాన్ని పాటిస్తారు.

### గుజరాత్, మహారాష్ట్ర రైల్ ప్రాజెక్టులకు

# కేంద్ర మంత్రివర్గం ఆమోదం

### ద్వారక ఆలయానికి ఇక సులభ యాత్ర

**న్యూఢిల్లీ:** గుజరాత్, మహారాష్ట్రలలో రూ.2,782 కోట్లతో ప్రతిపాదించిన రెండు రైలు ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలియజేసింది. గుజరాత్ లోని ద్వారక–కనలస్ రైల్వే లైను డబ్లింగ్ పనులకు, బద్లాపూర్ నుండి ముంబయి మెట్రోపాలిటన్ రీజియన్ కర్జాత్ వరకూ మూడు–నాలుగు లైన్లను నిర్మించేందుకు కేంద్రం ఆమోదం లభించింది. రోజు రోజుకూ పెరుగుతున్న రద్దీ కారణంగా రైల్వే రాకపోకల కార్యకలాపాలను, సంబంధిత సామర్థ్యాన్ని, రైల్వే నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచే ఉద్దేశంతో ఆర్థిక వ్యవహారాలపై ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి వర్గ కమిటీ (సిసిఇఎ) ఈ ప్రాజెక్టులకు ఆమోదం తెలియజేసినట్లు కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది. సిసిఇఎ సమావేశం ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగింది. ఈ రెండున ప్రాజెక్టులవల్ల రెండు రాష్ట్రాలలో నాలుగు జిల్లాలలో 585 గ్రామాలలో ఉన్న 32 లక్షలమంది ప్రజలకు రైల్వే సేవలు అందుబాటులోకి వస్తాయి. కొత్తగా 224 కి.మీలకు రైల్వే లైన్లు విస్తరిస్తాయి. దేవ్‌భూమి ద్వారక(ఓఖా)–కనలస్ మధ్య రైల్వేలైనును మెరుగుపరచడం ద్వారా ద్వారకేశ్ ఆలయానికి రాకపోకలు గణనీయంగా మెరుగుపడతాయి. దీనివల్ల ప్రతి ఏడాదీ 18 మిలియన్ టన్నుల మేరకు అదనంగా సరుకు రవాణా కార్యకలాపాలను నిర్వహించడానికి వీలు కలుగుతుంది. బద్వాపూర్–కర్జాత్ సెక్షన్‌ను ముంబ యి సబర్బన్ కారిడార్‌లో భాగంగా ఏర్పడుతుంది. మూడు, నాలుగు రైల్వే లైన్లు ఈ ప్రాంతంలో అనుసంధానాన్ని మెరుగుపరచడానికి దోహదపడతాయి.

**చైనాపై ఆధారపడకుండా**
**రూ.7,280 కోట్లతో ఎర్త్ మేగ్నెట్ ప్రాజెక్టు**

చైనాపై ఆధారపడకుండా దేశీయంగా అరుదైన ఖనిజాలతో ఉత్పత్తి చేసే అయస్కాంత క్షేత్రాలను శాశ్వత ప్రాతిపదికపై తయారు చేసేందుకు రూ.7,280 కోట్లతో ప్రతిపాదించిన ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేసింది. ఆధునిక సాంకేతిక వ్యవస్థ రోజు రోజుకూ విస్తరిస్తున్న తరుణంలో దేశీయంగా మన అవసరాలను మనమే తీర్చుకోవడానికి వీలుగా ఈ తయారీ ప్రాజెక్టుకు ఆమోదం తెలియజేశారు. ఈ పథకం వల్ల ఏటా 6,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని కొత్తగా మనం సృష్టించుకోగలుగుతాం. దేశీయంగా సమీకృత తయారీ వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవడానికి ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుంది. మన దేశానికి ప్రతి సంవత్సరం 4,000–5,000 మెట్రిక్ టన్నుల ఎర్త్ మేగ్నెట్ అవసరం అవుతుంది.



# స్థానికం
REGIONAL NEWS
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## సర్పంచ్, వార్డు సభ్యుల పదవులను వేలం వేస్తే కఠిన చర్యలు : కలెక్టర్

**ప్రజాపక్షం/యాదాద్రి :** సర్పంచ్ , వార్డు సభ్యుల పదవులను వేలం ద్వారా దక్కించు కోవాలని చూసినా, వేలం వేసే ప్రయత్నం చేసినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జరుగుతున్న ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని సూచించారు. అలా కాకుండా వేలం పద్ధతిలో దక్కించుకోవడం నేరమని అన్నారు. ఎక్కడైనా వేలం పాటలు జరిగినా, ప్రయత్నాలు చేసినా టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. 8978928637.

**గురువారం ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాని రద్దు**

గ్రామ పంచాయతీ ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని, అలాగే ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి కూడా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.




## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : రామస్వామి

**ప్రజాపక్షం/దేవరకొండ:** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నూనె రామస్వామి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 29 కార్మిక చట్టాలకు కుదించి 4 కోడ్లుగా విభజించి కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికుల హక్కులు హరించే విధంగా వ్యవహరిస్తున్న తీరు సమంజసం కాదని అన్నారు. 12 గంటల పని విధానం రద్దు చేయాలని, కాంట్రాక్ట్, ఔవుట్ సోర్సింగ్ కార్మికులు ఉద్యోగ భద్రత, పని భద్రత లేకుండ కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. రైతు నల్ల చట్టాలను రద్దుచేయాలని పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎంఎస్పి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యనిర్వాహణ కార్యదర్శి వెంకట్రాములు, డివిజన్ నాయకులు మైనోద్దిన్, మండల కార్యదర్శి మల్లయ్య, కార్మికులు వెంకటయ్య, దస్రు, తారమ్మ, కృష్ణయ్య, బుజ్జి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టంగా ఎన్నికల నియమావళి

సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె నరసింహ

**ప్రజాపక్షం/సూర్యాపేట :** సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని జిల్లా ఎస్‌పి కె నరసింహ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, నియమ నిబంధనల మేరకు సూర్యాపేట జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని (ఎన్నికల కోడ్) పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జిల్లా ప్రజలు, పౌరులు రాజకీయ పార్టీల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీస్ నిఘా ఉంటుందని హెచ్చరించారు. మద్యం అమ్మకాలపై నిఘా ఉంచామని, రహదారుల వెంట హోటల్స్, దాబాల్లో మద్యం అమ్మవద్దని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగలాగా జరగాలని అందరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలన్నారు. డయల్ 100కు, పోలీస్ కంట్రోల్ రూం 8712686057, సోషల్ బ్రాంచ్ కంట్రోల్ రూం 8712686026కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పేకాటకు బానిసై దొంగతనాలు మూడు తులాల బంగారం రికవరి

మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు వెల్లడి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేకాటకు బానిసై మహిళల మెడలో బంగారు గొలుసులను లాక్కెళ్లుతున్న చైన్ స్నాచర్ దొంగను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అందుకు సంబందించిన వివరాలను వెల్లడించారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మందడి వినోద్ తాగుతూ పేకాట ఆడుతూ జల్సాలకు అలవాటుపడి అప్పులు చేశాడు. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి పెరగడంతో అప్పులు తీర్చేందుకు దొంగతనాలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నాడు. ఈనెల 14న మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను బైక్‌పై అనుసరించి ఆమె మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కొని వెళ్లాడు. దొంగలించిన బంగారాన్ని హుజూర్‌నగర్‌కు చెందిన తన స్నేహితురాలు షేక్ నజ్మాకి ఇవ్వగా ఆమె శ్రీరాం ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి రూ.2.30లక్షల లోన్ తీసుకొచ్చింది. ఆ సొమ్ములో రూ.80వేలు అప్పులు తీర్చి మిగతాది పేకాటలో నష్టపోయాడు. అయితే మళ్లీ దొంగతనం చేసేందుకు బుధవారం మిర్యాలగూడకు వచ్చిన వినోద్ వాహనాన్ని పోలీసులు రౌండ్ దగ్గర నిలిపి విచారించగా పారిపోయేందుకు యత్నించగా అదుపులోకి తీసుకోని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. వినోద్ వద్ద నుంచి 3తులాల రెండు గ్రాముల బంగారం, సెల్‌ఫోన్, బైక్ స్వాదీనం చేసుకున్న పోలీసులు అతని స్నేహితురాలు నజ్మాను అదుపులోకి తీసుకోని కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కేసు ఛేదనలో ప్రతిభ చాటిన సీఐ సోమనర్సయ్య, ఎస్ఐ రాంబాబు, ఏఎస్ఐ చంద్రయ్య, స్వర్ణ, అక్బర్, లక్ష్మయ్య, రామకృష్ణలను డీఎస్పీ అభినందించారు.

## ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరస్వామి డిమాండ్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మున్సిపాలిటీ పరిధిలో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ కట్టించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి డిమాండ్ చేశారు. పట్టణ పరిధిలోని ఆర్జల బావి సమిపంలో గల సర్వే నెంబర్ 33, అదేవిధంగా సాగర్ రోడ్ లోని సర్వే నెంబర్ 848లో వున్నా మాతృక భూమిలో గత కొన్ని సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న 13 మంది నిరుపేదలకు ప్రభుత్వం త్వరితగతిన ఇంటి స్థలాలు,ఇందిరమ్మ ఇవ్వాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ ఆర్‌డిఓకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో వందలాది మంది కుటుంబాలు ఆటో డ్రైవర్లు, తాపి పనివాలు, వివిధ షాపులలో పని చేస్తున్న వర్కర్లు,వీధి విక్రయదార్లు రూమ్ కిరాయి కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి,ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్,బాధితులు పుట్టల సుజాత,మొండికత్తి కౌసల్య,జొర్రీగల విజయ,చిటిమళ్ళ సైదమ్మ,తాళ్ళ సైదమ్మ,పేర్ల సౌజన్య, మాధవి,చిత్రం రజిత తదితరులు ఉన్నారు.

## ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు రూ.30 లక్షలు

గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

బిఆర్ఎస్ మూడుముక్కలయ్యింది

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ :** గ్రామపంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవ గ్రామపంచాయతీలుకు రూ.30 లక్షలు చేస్తాం అని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని నాగార్జునసాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేశిపురం ఎల్లమ్మ దేవాలయం వరకు మహబూబ్‌నగర్ నల్లగొండ రహదారిని నాలుగు లైన్ల రహదారి నిర్మాణం,సెంట్రల్ మీడియన్,సెంట్రల్ లైటింగ్ తో సహా నిర్మించేందుకు ఉద్దేశించి 50 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60 వేల కోట్ల రూపాయలతో ఆర్అండ్ బి రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.వారం రోజుల్లో సాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేషిపురం వరకు నిర్మించే నాలుగు లైన్ల రహదారి పనులను ప్రారంభిస్తామని తెలిపారు.ధర్వేశిపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని దర్వేషిపురం వద్ద ఇదివరకే 12 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డుతో పాటు , సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ మీడియన్ కట్టించామని తెలిపారు. అలాగే కొత్తపల్లి ముషంపల్లి రహదారుల తోపాటు,జిల్లాలో అన్ని రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అన్ని గ్రామాలకు రోడ్లతో పాటు, మురుగు కాలువలను నిర్మిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలే బస్సులను నిర్వహించుకునేలా బస్సులు ఏర్పాటు చేసామని పేర్కొన్నారు.ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో నిర్మించిన బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను డిసెంబర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. నీటిపారుదల అభివృద్ధిలో భాగంగా సొంత నిధులు వెచ్చించి ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్, కంపచెట్లను తొలగించడం, బ్రాహ్మణవెల్లెముల ద్వారా చెరువులను నింపడం వంటివి చేసామని ఆయన వెల్లడించారు. గత పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పేదల అభివృద్ధికి చేసింది ఏమీ లేదని మంత్రి విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇక బిఆర్ఎస్ పార్టీకి చోటు లేదని, ఇప్పటికే ఆ పార్టీ మూడు ముక్కలైందని ఎద్దేవా చేశారు.కెసిఆర్ కుటుంబమంతా దోచుకోవడం, దాచుకోవడమేనని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అవినీతి అక్రమాలను కెసిఆర్ కూతురు కవితే బయటపెడుతుందని స్పష్టం చేశారు. పదేళ్ల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉంటుందని స్పష్టం చేశారు.బిజెపికి ఇక్కడ ఛాన్స్ లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఆలకుంట నాగరత్నం రాజు,ధర్వేశిపురం దేవాలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి,కనగల్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి పాల్గొన్నారు.



## వరిపంట కొయ్యలను కాల్చవద్దని వినతి

**ప్రజాపక్షం/చివ్వెంల :** వరి పంట కొయ్యలను కాల్చడం వల్ల నేలకి, పంటకి, మన ఆరోగ్యానికి ఎంతో భారీ నష్టం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని రోళ్ళబండ తండ గ్రామంలో వరి పంట కొయ్యలను కాల్చడం వల్ల వచ్చే అనర్థాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతన్నలు పంట కోసిన తర్వాత పొలాల్లో మిగిలిన వరి గడ్డిని త్వరగా తొలగించుకోవడానికి తగలబెట్టడం సాధారణంగా కనిపించే వ్యవహారమన్నారు. శాస్త్రీయంగా చూస్తే గడ్డి దహనం ద్వారా ప్రయోజనాల కంటే చాలా ఎక్కువ నష్టాలే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జ్ఞానేశ్వరి దేవి, మండల వ్యవసాయ అధికారులు వెంకటేశ్వర్లు, కృష్ణ సందీప్, అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకట్‌రెడ్డి, శైలజ, స్వాతి, రైతులు బానోతు మహేందర్, లక్ష్మణ్, బాలాజీ పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌కు మణిహారంగా రింగ్ రోడ్డు

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్ పట్టణానికి ఔటర్‌రింగ్ రోడ్డు మణిహారంలా ఉంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన హుజూర్‌నగర్ మున్సిపాలిటిలో రూ.6 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఔటర్ రింగ్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2013లో రూ.22కోట్లతో పట్టణానికి ఒకవైపు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించామని, తిరిగి ఇప్పుడు రూ.6కోట్లతో రెండు కిలోమీటర్లను పూర్తి చేసి హుజూర్‌నగర్ పట్టణానికి చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో పట్టణంలోకి వాహనాలు రాకుండా బయట నుండే వెళ్లడంతో పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుందని, ఔటర్ రింగ్ రోడ్డుపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రూ.7.5కోట్లతో నిర్మాణం జరుగుతున్న జూనియర్ కాలేజీ, రూ.4.5కోట్లతో నిర్మాణం జరుగుతున్న డిగ్రీ కాలేజీ, రూ.8కోట్లతో నిర్మిస్తున్న డివిజనల్ కార్యాలయం, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణం పనులను మంత్రి పర్యవేక్షించి పనుల నాణ్యత పాటిస్తూ మే నెల చివరి నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేశారు. రాష్ట్రములోనే మొదటి సారిగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించి పబ్లిక్ లీజ్ పద్ధతి ద్వారా అద్దెకు ఇవ్వాలని తద్వారా లభించే అద్దె ఆదాయాన్ని కార్యాలయ భవనంలో మెరుగైన సౌకర్యాలతో మౌళిక వసతుల అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఇరిగేషన్ డివిజన్ కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, డిఈ రమేష్, ఇరిగేషన్ ఈఈ రామ కిషోర్, డిఈ సత్యనారాయణ, అధికారులు హాజరైనారు.



## కాంగ్రెస్ పొత్తు ధర్మాన్ని పాటించాలి

పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** సర్పంచ్ ఎన్నికలలో నిత్యం ప్రజల కోసం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించే సిపిఐ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం భువనగిరిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం బోడ సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నుండి కాంగ్రెస్‌తో ఈ రాష్ట్రంలో అవగాహనతో ఉన్న నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలలో కూడా కలిసి పనిచేయడానికి సిపిఐ సిద్ధంగా ఉందన్నారు. సిపిఐ పార్టీకి బలం ఉన్నచోట సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా పోటీ చేసే స్థానాలకు సీట్ల సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాంగ్రెస్‌తో పాటు సిపిఎం ఇతర వామపక్ష పార్టీలతో కలిసి సర్పంచ్ ఎన్నికల్లో కలిసి పోటీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చర్చలకు ఆహ్వానించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్, బచ్చనగోని గాలయ్య, ఉప్పల ముత్యాలు, చిగుర్ల లింగం, పల్లె శేఖర్ రెడ్డి, పెరబోయిన మహేందర్, ఏశాల అశోక్, కల్లేపల్లి మహేందర్, గాదేగాని మాణిక్యం, మారుపాక వెంకటేష్, సలిగంజి వీరస్వామి, అన్నేమైన వెంకటేష్, గోదల్ల భూషణ్, సిలివేరు దుర్గయ్య, దాసరి లక్ష్మయ్య, ఉప్పల శాంతి కుమార్, బబ్బూరి శ్రీధర్, గుర్రం రాజమణి, భరతమ్మ, జక్క దయాకర్ రెడ్డి, జెల్డి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధం

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** గ్రామ పంచాయితీ ఎన్నికలు డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో ఎన్నికలు నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం సర్వసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయితీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మొదటి విడత ఎన్నికలకు ఈనెల 27వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది అన్నారు. ఇదిలా ఉండగా షెడ్యూల్ ప్రకటనతో మంగళవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం ఓటర్లు 6,94,815 ఉండగా అందులో 3,40,743 పురుషులు, 3,54,050 మంది మహిళలు, 22 ఇతరులు ఉన్నారు. మూడు విడుతలలో ఎన్నికలు జరగనున్నాయని చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలింగ్ నిర్వహించి అనంతరం ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలు వెల్లడించనున్నారని వివరించారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఏర్పాట్లు ఇప్పటికే చేశామని జిల్లాలో మున్సిపాలిటి పరిధిలో కాకుండా గ్రామ, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలీస్ శాఖ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంబంధించి వార్తల విషయంలో ప్రత్యేకంగా పర్యవేక్షణ ఉంటుందని అభ్యర్థుల పబ్లిసిటికి సంబంధించి యాడ్స్ ప్రకటనపై ఎలక్షన్ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. పోటీచేసే అభ్యర్థి ఖర్చు మైక్ వస్తువులు పాంప్లెంట్లు, క్యాంపెయిన్ ఇతర ఖర్చులకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన ఖర్చు ప్రకారమే ఉండాలని, సర్పంచ్ అభ్యర్థులు జనరల్ స్థానాల్లో 2000, రిజర్వేషన్ స్థానాల్లో 1000, వార్డు మెంబర్స్ జనరల్ స్థానాల్లో 500, రిజర్వేషన్ స్థానాల్లో 250 రూపాయలు నామినేషన్ డిపాజిట్ చెల్లించాలని, గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్‌షాపులు కూడా మూసి వేయించడం జరుగుతుందని, అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి నగదు రవాణాపై నిఘా ఉంచామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, డిపిఓ యాదగిరి, డిఆర్‌డిఏ పిడి అప్పారావు, డివిజనల్ పిఓ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**ప్రజాపక్షం/యాదాద్రి :** రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడటానికి, పకడ్బందీగా చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం విసి సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. డీసీపీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్‌ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల, వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను, బ్రింకర్స్, స్పీడ్ లిమిట్ బోర్డ్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏసీపి లక్ష్మీ నారాయణ, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ఆర్‌డిఓ కృష్ణా రెడ్డి, జిల్లా రోడ్లు భవనాల అధికారి సరిత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌గా పోటీ చేసేందుకు ఆశావాహుల హడావుడి

మంత్రి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆశావాహుల పడికాపులు

పోటాపోటీగా ప్రయత్నాలు... ఉత్కంఠ రేపుతున్న మంతనాలు



**ప్రజాపక్షం/నల్లగొండ:** రాష్ట్ర ఎన్నికల సంఘం సర్పంచి ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసింది. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు ప్రకటన చేశారు. మొదటి విడత పోలింగ్ వచ్చేనెల 11న, రెండో విడత 14న,మూడో విడత 17న జరుగనుంది. ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లాలో పలు గ్రామాలలో సర్పంచ్ గా పోటీ చేసేందుకు ఆశావాహులు ఆసక్తి చూపుతున్నారు.ముఖ్యంగా అధికార పార్టీ అయిన కాంగ్రెస్ నుండి పోటీ చేసేందుకు అధిక సంఖ్యలో పోటీపడుతున్నారు. ఈ సందర్భంగా ఆశావాహులు నలగొండలోని మంత్రి క్యాంపు తోపాటు ఎంఎల్‌ఏ కార్యాలయం కి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. తమ గ్రామంలో సర్పంచ్‌గా పోటీ చేసేందుకు తనకే అవకాశం కల్పించాలని మంత్రి క్యాంప్ కార్యాలయానికి చేరుకొని మంత్రి రాక కోసం పడిగాపులు కాస్తున్నారు. పెద్ద ఎత్తున ఆశావాహులు క్యాంపు కార్యాలయం లోకి తరలి రావడంతో ఎన్నికల సందడి నెలకొన్నది.కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో గ్రామాల్లో రాజకీయ వేడి మొదలైంది.సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావాహులు టికెట్ ఎలా సాధించుకోవాలి,ప్రజల్లోకి ఏ విధంగా వెళ్లాలి, ఎలా విజయం సాధించాలన్న కోణంలో బిజీ బిజీగా ఉన్నారు. మంత్రి, ఎంఎల్‌ఏ ఎవరికి టికెట్లు కేటాయిస్తారో ఎవరికి అవకాశాలు దక్కుతాయో అన్న కోణంలో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సందర్భంగా పోటీ చేసే అభ్యర్థుల్లో గుబులు ఏర్పడింది. మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు పూర్తికానున్న సందర్భంగా ఎవరికి వారే గెలుపు వ్యూహాలను అంచనా వేసుకుంటున్నారు. సర్పంచ్ గడువు కాలం ముగిసి రెండు సంవత్సరాలు కావలసినప్పటికీ ఈసారి ఎవరు గెలుస్తారు అన్న అంచనాలను వేయలేకపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎన్నికల గడువు తక్కువ టైం ఉండడంతో ఆశావాహుల మదిలో హడావిడి పెరిగిపోయింది. మొదటిగా తాము టికెట్ సాధించుకోవాలన్న ఆలోచనలో గ్రామాల నుండి ఆశావాహులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద పడికాపులు కాస్తున్నారు. నేటి నుండి నామినేషన్లు ప్రారంభం కానున్న సందర్భంగా గ్రామాలలో ఎన్నికల సందడి నెలకొన్నది.


జగిత్యాల జిల్లా కేంద్రంలో..


భూపాలపల్లి జిల్లా కేంద్రంలో..


జనగామ జిల్లా కేంద్రంలో..

# రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు ప్రతిఘటించాలి



ఖమ్మం జిల్లా కేంద్రంలో...

## రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు

**ప్రజాపక్షం/ఖమ్మం :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలు ప్రతిఘటించాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు తెలిపారు. ఢిల్లీలో రైతు ఉద్యమం ప్రారంభమై ఐదు సంవత్సరాలైన సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), కార్మిక సంఘాల సమన్వయ కమిటీ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట రామాంజనేయులు, కళ్యాణం వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు కొండపర్తి గోవిందరావు, బొంతు రాంబాబు, పొన్నం వెంకటేశ్వరరావు, కోల్లేటి నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రైతు ఉద్యమం 380 రోజుల పాటు సాగిందన్నారు. రైతులకు వ్రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దొడ్డి దారిన విద్యుత్ ప్రైవేటీకరణ, వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌ల రూపంలో కార్మికులను బానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రైతులు, కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు దొండపాటి రమేష్, వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు తాటి వెంకటేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు, బందెల వెంకయ్య, కార్మిక సంఘాల నాయకులు బిజి క్లెమెంట్, గాదె లక్ష్మి నారాయణ, శివరామకృష్ణ, తమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, విష్ణు, జి. రామయ్య, సివై పుల్లయ్య, ఉపేందర్, సీతామహాలక్ష్మి, రాజ్యం, వాసిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్రం ప్రజా కార్మిక కర్షక విధానాలను విడనాడాలి

**జగిత్యాల రూరల్ :** బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు నవంబర్ 21న మినిస్ట్రీ ఆఫ్ లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. లేబర్ కోడ్‌ల ఈనోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, అలాగే కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు సంఘాల జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జగిత్యాల జిల్లా కార్యదర్శి కోమటి చంద్రశేఖర్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి.ముఖ్రం, ఐఎన్‌టియుసి జిల్లా నాయకులు ఎండి.మేహిన్ ద్దిన్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి చింత భూమేశ్వర్, ఎఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి నామ లక్ష్మిలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక కర్షక విధానాలను విడనాడకపోతే విశాల ఉద్యమాలను నిర్మిస్తామని ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మి క సంఘాల నాయకులు గంగాదర్, రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**భూపాలపల్లి :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే నాలుగు నల్ల చట్టాలను తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని, నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల జెఎసి నేతలు డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను నిలిపివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, జిఎం కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, ఐఎన్‌టియుసి బ్రాంచ్ కార్యదర్శి షేకు హుస్సేన్, టిబిజికెఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడి తల సమ్మయ్యలు మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక హక్కులను కేంద్రం కాలరాస్తుందని వారు మండిపడ్డారు. అందులో భాగంగా సింగరేణి వ్యాప్తంగా భూపాలపల్లి జిల్లా కలెక్టర్, జిఎం కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అదనపు కలెక్టర్ విజయలక్ష్మికి, భూపాలపల్లి ఏరియా సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు ఆసిఫ్ పాషా జి శ్రీనివాస్, కరీముల్లా, జెఎసి సంఘాల నాయకులు జోగబుచ్చయ్య, పసునూటి రాజేందర్, దేవరకొండ మధు, బాషనపల్లి కుమార్, బి.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**జనగామ :** కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించడాన్ని వెంటనే రద్దు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ డిమాండ్ చేవారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం సిపిఐ కార్యాలయం నుండి బస్టాండ్ చౌరస్తా వరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వయించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆది సాయన్న, సొప్పరి సోమయ్య, ఎఐటియుసి నాయకులు చామకూర యాకూబ్, చెల్లొజు మల్లేష్, గోలకొండ నాగరాజు, గుండెలి రాజు, బానోతు బిచ్చ, కాసాని మల్లయ్య, దయా నాగేష్, చామకూర తిరుమలేష్, సానిక బిక్షపతి, బుడిగ వీరస్వామి, తిప్పరబోయిన సిద్దులు, మెరుగు అంజనేయులు పాల్గొన్నారు.

### సిఐటియు, ఎఐకెఎ, ఎఐఎడబ్ల్యూయు ఆధ్వర్యంలో ధర్నా

నాలుగు లేబర్ కోడ్‌ల గెజిట్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సిఐటియు, ఎఐకెఎ, ఎఐఎడబ్ల్యూయు ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వయించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎడబ్ల్యూయు జనగామ జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందునాయక్, సిఐటియు నాయకులు అన్నబోయిన రాజు, బూడిద ప్రశాంత్, జోగు ప్రకాష్, పి ఉపేందర్, సోమసత్యం, గోసంగి శంకరయ్య, మీట్యానాయక్, రవీందర్‌రెడ్డి, వెంకటేష్, ఎల్లయ్య, గంగరబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలి

**పెద్దపల్లి :** లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ధర్నాలో ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు మరియు టిబిజికెఎస్ సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్, ఎం.శ్రీనివాస్, టి.రాజిరెడ్డి, మాదాసు రాంమూర్తి, వడ్డెపల్లి శంకర్‌లు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రసంగించారు. ముఖ్యంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఐఎన్టీయుసి నాయకులు సదానందం, సిఐటియు నాయకులు మెండె శ్రీనివాస్, ఆరెపెల్లి రాజమొగిలి,టిబిజికెఎస్ నాయకులు చెలకలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలి

**సూర్యాపేట టౌన్ :** రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఎస్‌కెయం జిల్లా కన్వీనర్‌లు కంబాలపల్లి శ్రీనివాస్, మల్లు నాగార్జున రెడ్డి, వరికుప్పల వెంకన్న అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెయం) కేంద్ర కమిటి పిలుపులో భాగంగా మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ భాగ్యలక్ష్మి రైస్‌మిల్ నుండి ప్రధాన రహదారులలో మోటార్ సైకిల్ ర్యాలీ చేస్తూ వాణిజ్య భవన్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కనీస మద్ధతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలని కోరారు. విద్యుత్, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తామని ప్రకటించిన లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఎస్‌కె యం జిల్లా కన్వీనర్ బొడ్డు శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్లు మేకల శ్రీనివాసరావు, నల్లెడ మాదవరెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపెల్లి సైదులు, గుగులోతు రాజారాం, ఖమ్మంపాటి రాము, నాగరాజు, వెంకట్ యాదవ్, లక్ష్మయ్య, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం

**శ్రీరాంపూర్ :** కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు ఎఐటియుసి, ఐఎన్ టియుసి, సిఐటియు, టిబిజికెఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా, ఐఎన్ టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి గుల్ల బాలాజీ, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రం హరిస్తోందని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, బద్రి బుచ్చయ్య, అడ్డు శ్రీనివాస్, అఫ్రోజ్ ఖాన్, కలవేణ శ్యామ్, గరిగే స్వామి, తిరుపతి రాజు, రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, కస్తూరి చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### పరిశ్రమ అధిపతుల కోసమే చట్టాల మార్పు

**మంచిర్యాల :** దేశంలో పరిశ్రమ అధిపతుల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తోందని, తక్షణమే నాలుగు లేబర్ కోడ్ల అమలును విరమించుకోవాలని కార్మిక, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ బుధవారం ఐబి సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, ఎఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి బ్రహ్మానందం, పిఒడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి మంగ, ఖలిందర్ అలీ ఖాన్, మిట్టపల్లి పౌలు, సాంబయ్య, మల్లన్న, జ్యోతి, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, సురేందర్, రాజేశం, సాంబారి వెంకటస్వామి, చల్లూరి దేవదాస్, కాసిపేట రాజేశం, మౌలాలి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

### వినాశనకర విధానాలు వీడకపోతే ప్రతిఘటన తప్పదు

**వరంగల్ :** కేంద్ర ప్రభుత్వ వినాశనకర విధానాలతో రైతులు కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారుతున్నదని ఇలాంటి పద్ధతులను మానుకోకపోతే తీవ్రమైన ప్రతిఘటన తప్పదని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కెఎం పిలుపులో భాగంగా రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి, కలెక్టర్ గేటు ముందు ధర్నా చేపట్టి, పెద్ద ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు కాసు మాధవి, ముక్కెర రామస్వామి, ఎలకంటి రాజేందర్, గోనె కుమారస్వామి, నర్రా ప్రతాప్, ఆరూరి కుమార్, ఎండి బషీర్, బోడేపల్లి సాయిలు, రాజారాం, మైదం పాణి, ఓదెల రాజన్న, ముకిడే పీరయ్య, చిర్ర సూరి మోహన్ రావు, మహమ్మద్ ఇస్మాయిల్, మాలోత్ సాగర్, సుంచు జగదీశ్వర్, మంద రవి తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

**పెద్దపల్లి రూరల్ :** లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కార్మిక సంఘాలు ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు టిబిజికెఎస్ నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, టి.రాజిరెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, ఎం.శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఎల్.ప్రకాశ్, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, రంగు శ్రీను, జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి, విజయలక్ష్మి, సదానందం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కార్మికులను బానిసత్వంలో నెట్టే కోడ్‌లు రద్దు చేయాలి

**సిద్దిపేట :** కార్మిక వర్గాన్ని యజమాన్యాలు. యదేచ్ఛగా దోపిడి చేయటానికి అనుకూలంగా కార్మికులను బానిసత్వంలోకి నెట్టె కార్మిక కోడ్‌లను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిందని.. ఆకార్మిక కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి, ఎయిటియుసి జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్‌లు డిమాండ్ చేశారు.

జాతీయ కార్మిక రైతు వ్యవసా య కార్మిక సంఘాల పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలో అం బేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి, హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఇదారి మల్లేశం, బిఆర్‌టియు జిల్లా కార్యదర్శి నర్సింలు, రాళ్లబండి శ్రీధర్, బర్ల భాస్కర్. జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్, శీరిష,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


జనగామ కలెక్టరేట్ ముందు


సింగరేణి ఆర్జీ వన్ కార్యాలయం వద్ద


సూర్యాపేట జిల్లా కేంద్రంలో...


మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో..


మంచిర్యాల జిల్లా కేంద్రంలో...


వరంగల్ కలెక్టరేట్ వద్ద ..



సిద్దిపేట జిల్లా కేంద్రంలో...


ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద



గౌహతిలో...


భువనేశ్వర్‌లో...

# కార్మిక హక్కులు బుల్డోజ్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వీర్యం చేసేలా కార్మిక కోడ్‌లు ఉన్నాయని, వీటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పది కేంద్ర కార్మిక సంఘాలు (సీటీయూలు), సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) సంయుక్త అధ్వర్యంలో దేశవ్యాప్త నిరసనలను పెద్ద ఎత్తున నిర్వహించారు. దేశ రాజధాని ఢిల్లీ, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా, గోవా, పంజాబ్, ఏపీ, తెలంగాణ తదితర అనేక రాష్ట్రాల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి. కార్మికులు వేలాదిగా పాల్గొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బొగ్గు గనులు, రవాణా, ఆటోటెక్స్‌టైల్ హబ్‌ల కోసం గళం వినిపించా రు. ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల 4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 29 చట్టాలను బుట్టదాఖలు చేసి నాలుగు కోడ్‌లు అమలు చేసి కార్మిక శక్తికి తీరని ద్రోహం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ మోసాన్ని కార్మిక లోకం క్షమించబోదని హెచ్చరించారు. తక్షణమే కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన నిరసనలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్, అఖిలభారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు దినేశ్ వర్ష్నే తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కార్మిక హక్కులు, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం పోరాటాలను శ్రామిక వర్గం కొనసాగిస్తుందన్న నినాదం జంతర్‌మంతర్ వద్ద మార్మోగింది. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో, కేరళలోని కోజికోడ్‌లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో వర్కర్లు పెద్ద సంఖ్యలో కదం తొక్కారు. భారీ బ్యానర్లు ప్రదర్శించారు. నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేసేంత వరకు పోరాటాన్ని ఆపేది లేదని, సర్కారు దిగిరాకుంటే పోరు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు, రైతులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కేరళ, కర్నాటక వంటి ప్రతిపక్ష పార్టీలు పాలిత రాష్ట్రాలు ఇప్పటికే వివాదాస్పద కార్మిక కోడ్‌లను కార్మిక సంఘాలతో చర్చించకుండా అమలు చేయబోమని ప్రకటించాయి.

**రాష్ట్రపతికి వినతి :** కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సంయుక్తంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు వినతిపత్రాన్ని అందజేశాయి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు, సంపూర్ణ రుణమాఫీ, విద్యుత్ బిల్లు2025 ఉపసంహరణ, కార్మిక కోడ్‌ల రద్దు తదితర డిమాండ్లు చేశాయి. కార్మిక కోడ్‌ల కారణంగా దేశ వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతుందని రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాయి. రక్షణ రంగంతో పాటు రైల్వే, విద్యుత్ వంటి కీలక సేవా రంగాలను ప్రైవేటుకు అప్పగిస్తే దేశం సావలంబన దెబ్బతింటుందని, ప్రభుత్వానికి వచ్చే ఆదాయంపైనా ప్రభావం ఉంటుందని హెచ్చరించాయి. పరిశ్రమల పేరిట వ్యవసాయ భూములను బలవంతంగా సేకరిస్తున్నారని, అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం విద్యుత్ స్మార్ట్ మీటర్లు, మొబైల్ నెట్‌వర్కుల రిచార్జీ టారిఫ్ పెంచేయడం దారుణమన్నారు. టోల్ చార్జీలు, వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడాన్ని రాష్ట్రపతి దృష్టికి కార్మికరైతు సంఘాలు తీసుకెళ్లాయి. సీ2+50శాతం ఎంఎస్‌పీకి చట్టబద్ధత, కార్మిక కోడ్‌ల రద్దు, జాతీయ కనీస వేతనం అమలు, రూ.10వేల పింఛన్, రుణమాఫీ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పగించవద్దు, పాత పింఛన్ విధానం పునరద్ధరణ, ట్రంప్ సుంకాలను తిరస్కరించడంతో పాటు గోప్యంగా వాణిజ్య ఒప్పందాలు వద్దు, భారత్‌బ్రిటన్ సీఈటీపీ ఒప్పందం రద్దు తదితర 16 .డిమాండ్లతో వినతిపత్రాన్ని రాష్ట్రపతికి అందజేశాయి. పెండింగ్ డిమాండ్ల పరిష్కారాన్ని కోరాయి. తక్షణమే జోక్యం చేసుకొని ప్రభుత్వానికి తగు సూచనలు చేయడం ద్వారా కార్మికులకు, రైతులకు న్యాయం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా విజ్ఞప్తి చేశాయి


లూథియానాలో...


ఒడిశాలో...



వెస్ట్ బెంగాల్‌లో...

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com